Standard - 7 పాఠము - 1

# యాధార్థవర్తనుడైన యోబు [భాగము - 1]

[యోబు 1:1-22; 2:1-10]

**I. కంఠత వాక్యము :**

**I పేతురు 1:7 :-** నశించిపోవు సువర్ణము అగ్ని పరీక్షవలన శుద్ధపరచబడుచున్నదిగదా ? దానికంటె అమూల్యమైన మీ విశ్వాసము ఈ శోదనలచేత పరీక్షకు నిలిచినదై యేసుక్రీస్తు ప్రత్యక్షమైనప్పుడు మీకు మెప్పును మహిమయు ఘనతయు కలుగుటకు కారణమగును.

**II. జతపరచుము :**

| | | | |
|---|---|---|---|
| 1. | యోబు | - ఊజు దేశము | [యోబు1:1] |
| 2. | యోబు | - యధార్థవర్తనుడు | [యోబు 1:1] |
| 3. | యోబు | - న్యాయవంతుడు | [యోబు 1:1] |
| 4. | యోబు | - దేవునియందు భయభక్తులు కలిగినవాడు | [యోబు 1:1] |
| 5. | యోబు | - చెడుతనము విసర్జించినవాడు | [యోబు 1:1] |
| 6. | యోబు | - యెహోవా సేవకుడు | [యోబు 1:8] |
| 7. | యోబు | - బాధగల కురుపులు | [యోబు 2:7] |
| 8. | అగ్ని | - గొర్రెలు | [యోబు 1:16] |
| 9. | కల్దీయులు | - ఒంటెలు | [యోబు 1:17] |
| 10. | సుడిగాలి | - యౌవనులు [పిల్లలు] | [యోబు 1:19] |
| 11. | దూతలు [దైవకుమారులు] | - యెహోవా సన్నిధి | [యోబు 1:6] |
| 12. | యోబుయొక్క ఇంఢ్లు | - కంచె | [యోబు 1:10] |
| 13. | సాతాను | - నేరము మోపువాడు | [యోబు 1:10] |
| 14. | యోబుయొక్క భార్య | - దేవుని దూషించుట | [యోబు 2:9] |
| 15. | షెబాయీయులు | - ఎద్దులు, గాడిదలు | [యోబు 1:14] |

**III. ఖాళీలను పూర్తిచేయుము :**

1. ___________ దేశమందు యోబు అను ఒక మనుష్యుడు ఉండెను. [ఊజు]

2. ______ యథార్థవర్తనుడును, న్యాయవంతుడునై, దేవునియందు భయభక్తులు కలిగి __________________ విసర్జించినవాడు. [యోబు, చెడుతనము]

3. యోబుకు ________________ కుమారులును _______________ కుమార్తెలును కలిగిరి. [ఏడుగురు, ముగ్గురు]

4. తూర్పు దిక్కు జనులందరిలో ______________ గొప్పవాడుగా యుండెను. [యోబు]

5. యోబు తన పిల్లలను __________________ ఒక్కొకని నిముత్తమై దహనబలి నరించుచువచ్చెను. [పవిత్రపరచి]

6. ______________ యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చినప్పుడు అపవాది వారితో కలసి వచ్చెను. [దేవదూతలు]

7. యెహోవా యోబు చుట్టు _____________ వేసెను. [కంచె]

8. యెహోవా ఇచ్చెను యెహోవా తీసికొనిపోయెను, యెహోవా నామమునకు _________ కలుగునుగాక అని ________ చెప్పెను. [స్తుతి, యోబు]

9. ఏ విషయమందును యోబు ఏ _____________ చేయలేదు, దేవుడు _________________ చేసెనని చెప్పలేదు. [పాపము, అన్యాయము]

10. ______________ యథార్థతను వదలక నిలకడగా నున్నాడు. [యోబు]

11. యోబును గురించి _______________ సాక్ష్యమిచ్చెను. [యెహోవా]

12. సాతాను అరికాలు మొదలుకొని నడినెత్తివరకు ______________________________ యోబును మొత్తెను. [బాధగల కురుపులతో]

13. యోబు భార్య వచ్చి, నీవు ఇంకను ___________________ వదలకుందువా అనెను. [యథార్థతను]

14. _________________ యోబుతో దేవుని దూషించి మరణము కమ్మనెను. [యోబు భార్య]

15. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు ____________________ నైనను పాపము చేయలేదు. [నోటిమాటతో]

**IV. <u>ఒక్క మాటతో జవాబువ్రాయుము :</u>**

1. యోబు ఏ దేశస్థుడు ?

   ఊజు దేశస్థుడు [యోబు 1:1].

2. యోబు కుమారులు ఎంతమంది ?

ఏడుగురు [యోబు 1:2]

3. యోబు కుమార్తెలు ఎంతమంది ?

ముగ్గురు [యోబు 1:2] .

4. షెబాయీలు వచ్చి పట్టుకపోయిన మృగ జీవులు ఏవి ?

ఎద్దులు, గాడిదలు [యోబు 1:14].

5. అరణ్యములో దేవుని అగ్ని ఆకాశమునుండి పడి కాల్చివేసిన యోబుయొక్క మృగజీవులు ఏవి ?

గొర్రెలు [యోబు [1:16].

6. యోబుయొక్క మృగజీవులలో వేటిని కల్దీయులు పట్టుకొనిపోయిరి ?

ఒంటెలు [యోబు 1:17]

7. దేవిని దూషించి మరణము కమ్మని యోబుతో చెప్పినదెవరు ?

యోబు భార్య [యోబు 2:7].

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1 "తమ కుమారులు పాపము చేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో" [యోబు 1:5] **ఎవరు** : యోబు **ఎవరితో** : తనలో చెప్పుకొనెను

2. "నీవు ఎక్కడనుండి వచ్చితివి"

**ఎవరు** : యెహోవా **ఎవరితో** : సాతానుతో

3. "భూమిమీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచువచ్చితిని" [యోబు 1:7]

**ఎవరు** : సాతాను **ఎవరితో** : యెహోవాతో

4. [a] "నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా"?"

[b] "యథార్థవర్తడును,న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. భూమిమీద అతనివంటి వాడెవడును లేడు" [యోబు 1:8].

**ఎవరు** : యెహోవా **ఎవరితో** : సాతానుతో

5. [a] "యోబు ఊరకయే దేవునియందు భయభక్తిలు కలవాడాయెనా" [యోబు 1: 9]

[b] "నీవు అతనికిని అతని ఇంటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివిగదా ?" [యోబు 1:10]

[c] "నీ చేయిచాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తినయెడల, అతడు నీ ముఖము ఎదుటనే దూషించి విడిచిపోవును" [యోబు1:11].

**ఎవరు** : సాతాను **ఎవరితో** : యెహోవాతో

6. "ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీ వశమున ఉన్నది. అతనికి మాత్రము ఏ హానియు చేయకూడదు" [యోబు 1:12].

**ఎవరు** : యెహోవా **ఎవరితో** : సాతానుతో

7. [a] "నేను నా తల్లి గర్భములోనుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను"

[b] "యెహోవా ఇచ్చెను, యెహోవా తీసుకొనిపోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక" [యోబు 1:21]

**ఎవరు** : యోబు **ఎవరితో** : నేలమీద సాష్టాంగపడి నమస్కారము చేసి ఇట్లనెను.

8. "అతడు ఇంకను తన యధార్థతను విడువక నిలకడగా నున్నాడు" [యోబు 2:3].

**ఎవరు** : యెహోవా **ఎవరితో** : సాతానుతో

9. [a] "చర్మము కాపాడుటకై చర్మమును, తన ప్రాణమును కాపాడుటకై తనకు కలిగిన యావత్తును నరుడిచ్చును" [యోబు 2:4]

[b] "నీవు చేయిచాపి అతని యెముకను అతని దేహమును మొత్తినయెడల అతడు నీ ముఖము యెదుటనే నిన్ను దూషించి విడిచిపోవును" [యోబు 2:5]

**ఎవరు** : సాతాను **ఎవరితో** : యెహోవాతో

10. "అతడు నీ వశమున నున్నాడు, అతని ప్రాణము మాత్రము ముట్టవద్దు" [యోబు 2:9]

**ఎవరు** : యెహోవా **ఎవరితో** : సాతానుతో

11. [a] "నీవు ఇంకను యధార్థతను వదలకుందువా ? [యోబు 2:9]

[b] "దేవుని దూషించి మరణము కమ్ము" [యోబు 2:7]

**ఎవరు** : యోబు భార్య **ఎవరితో** : యోబుతో

12. "మూర్ఖురాలు మాటలాడునట్లు మాటలాడుచున్నావు" [యోబు 2:10]

**ఎవరు** : యోబు **ఎవరితో** : తన భార్యతో

**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>** :

1. యోబుయొక్క సద్గుణములు ఏవి ?

యోబు యథార్థవంతుడును, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. [యోబు 1:1]

2. యోబుకు ఎంతమంది కుమారులు కుమార్తెలు కలరు ?

యోబుకు ఏడుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉండిరి. [యోబు 1:2]

3. యోబుకు కలిగిన ఆస్తి ఎంత ?

యోబుకు ఏడువేల గొర్రెలు, మూడువేల ఒంటెలు, ఐదు వందల జతల యెడ్లు, ఐదు వందల ఆడు గాడిదలు, బహుమంది పనివారును అతనికి ఆస్తిగా యుండెను. [యోబు 1:3].

4. తూర్పు దిక్కు జనులందరిలో గొప్పవాడుగా నున్నవాడు ఎవరు ? అతడు ఏ దేశమునకు చెందెనవాడు ?

తూర్పు దిక్కు జనులందరిలో యోబు గొప్పవాడుగా ఉండెను. అతడు ఊజు దేశస్థుడు. [యోబు 1:1,3].

5. యెహోవా, యోబును గురించి సాతాను యుద్ద చెప్పిన సాక్ష్యమేమి ?

యెహోవా సాతానుతో, "నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా ? అతడు యథార్థవర్తనుడు, న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించినవాడు. భూమిమీద అతనివంటి వాడెవడును లేడు" అని యోబును గురించి సాక్ష్యమిచ్చెను [యోబు 1:8].

6. యోబుయొక్క మృగజీవులలో షేబాయీయులు వేటిని పట్టుకొనిపోయిరి ?

యోబుయొక్క ఎద్దులు, గాడిదలను షెబాయీయులు పట్టుకొనిపోయిరి. [యోబు 1:14].

7. యోబుయొక్క గొర్రేలు, పనివారు ఏ విధముగా కాల్చివేయబడిరి ?

దేవుని అగ్ని ఆకాశమునుండి పడి గొర్రెలను పనివారిని రగులబెట్టి కాల్చివేసెను [యోబు 1:16].

8. యోబుయొక్క ఒంటెలను ఎవరు తోలుకొనిపోయిరి ?

కల్దీయులు మూడు సమూహములుగా వచ్చి ఒంటెలమీద పడి వాటిని తోలుకొనిపోయిరి [యోబు1:17].

9. యోబుయొక్క కుమారులు కుమార్తెలు ఏ విధముగా చనిపోయిరి ?

యోబుయొక్క కుమారులు కుమార్తెలు తమ అన్న ఇంట బోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచుండగా, గొప్ప సుడిగాలి అరణ్యమార్గముగా వచ్చి ఆ ఇంటి నాలుగు మూలను కొట్టగా అది యౌవనులమీద పడినందున వారు చనిపోయిరి [యోబు1:19].

10. యోబును రెండవమారు శోధించుటకై యెహోవా అనుమతించినవెంటనే సాతాను యోబును ఏ విధముగా మొత్తెను ?

    సాతాను, యోబుయొక్క అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో మొత్తెను.

11. సాతాను బాదగల కురుపులతో మొత్తినప్పుడు యోబు ఏమి చేసెను ?

    యోబు ఒల్లు గోకుకొనుటకై చిల్లపెంకు తీసుకొని బూడిదలో కోర్చుండెను.[యోబు 2:12]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :**

1. యోబు తన కుమారులను ఎందుకు, ఏ విధముగా పవిత్రపరచెను ?

    యోబు కుమారులందరు వంతుల చొప్పున అనిదినము ఒకరికొకరు తమతమ ఇండ్లలో విందుచేయనై కూడినప్పుడు తమ ముగ్గురు అక్క చెల్లెండ్రు తమతో కలసి అన్నపానములు పుచ్చుకొనవలెనని వారిని పిలిపించుచువచ్చిరి. వారివారి విందు దినములు పూర్తికాగా యోబు, తన కుమారులు పాపముచేసి తమ హృదయములలో దేవుని దూషించిరేమో అని వారిని పిలువనంపించి వారిని పవిత్రపరచి, అరుణోదయమున లేచి వారిలో ఒక్కొక్కరి నిమిత్తమై దహనబలి నర్పించుచువచ్చెను. ఈ విధముగా యోబు తన పిల్లలను పవిత్రపరచెను [యోబు 1:4,5].

2. యెహోవా సేవకుడైన యోబును, ఏ విధముగా కాపాడి ఆశీర్వధించెనని సాతాను చెప్పెను ?

    యెహోవా యోబును కాపాడుటకై అతనికిని అతని ఇంటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును కంచె వేసితివిగదా ? నీవు అతని చేతిపనిని దీవించుటచేత అతని ఆస్తి దేశములో బహుగా విస్తరించెను. అని చెప్పెను [యోబు 1:10].

3. ఒకటి వెంబడి ఒకటిగా తనకు వచ్చిన కీడును వినిన యోబు ఏమిచేసెను ?

    యోబు లేచి తన పై వస్త్రమును చింపుకొని తల వెంట్రుకలు గొరించుకొని నేలమీద సాష్టాంగపడి నమస్కారము చేసి ఇట్లనెను. "నేను నా తల్లి గర్భములోనుండి దిగంబరినై వచ్చితిని, దిగంబరినై అక్కడికి తిరిగి వెళ్లెదను. యెహోవా ఇచ్చెను. యెహోవా తీసికొని

పోయెను. యెహోవా నామమునకు స్తుతి కలుగునుగాక" అని చెప్పెను [యోబు 1:20,21].

4. యోబు తన యధార్ధతను వదలక నిలకడగా ఉండుటను గుర్తించిన యెహోవా, సాతానుతో ఏమని చెప్పెను ?

   సాతాను యోబుకు కలిగిన సమస్తమును నాశనముచేసి, దేవదూతల మధ్య యెహోవా సన్నిధిన నిలిచెను. అప్పుడు యెహోవా "యధార్ధవంతుడును న్యాయవంతుడునైన దేవునియందలి భయభక్తులు కలిగి చెడుతనమును విసర్జించినవాడు. భూమిమీద అటువంటివాడెవడూను లేడు. నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు నీవు నన్ను ప్రేరేపించినను అతడు ఇంకను తన యధార్ధతను వదలక నిలకడగా ఉన్నాడు" అని చెప్పెను [యోబు 2:3].

5. యోబు తన యధార్ధతయందు నిలకడగా నిలిచెనని యెహోవా చెప్పినప్పుడు, సాతాను దానికి ప్రత్యుత్తరముగా వాదాడి చెప్పినది ఏమి ?

   యోబు తన యధార్ధతయందు నిలకడగా నిలిచెనని యెహోవా చెప్పినప్పుడు, సాతాను దానికి ప్రత్యుత్తరముగా చర్మము కాపాడుటకై చర్మమును, తన ప్రాణమును కాపాడుటకై తనకు కలిగిన యావత్తును నరుడిచ్చునుగదా, ఇంకొక సారి నీవు చేయిచాపి అతని యెముకను అతని దేహమును మొత్తినయెడల అతడు నీ ముఖము యెదుటనే నిన్ను దూషించి విడిచిపోవును అని చెప్పెను.[యోబు 2:4,5]

6. సాతాను యోబును బాధగల కురుపులతో మొత్తినప్పుడు అతని భార్య అతనితో ఏమని చెప్పెను ?

   యోబు భార్య అతనిని చూచి నీవు ఇంకను యధార్ధతను వదలకుందువా ? దేవుని దూషించి మరణము కమ్మనెను. అందుకు యోబు మూర్ఖురాలు మాటలాడునట్లుమాటలాడు చున్నావు. మనము దేవునివలన మేలు అనుభవించుదుమా, కీడును మనము అనుభవింపతగదా అనెను. [యోబు 2:9:10].

## VIII. <u>వివరించి జవాబులు వ్రాయుము</u> :

1. యోబును గురించి యెహోవాకును సాతానుకును మధ్య జరిగిన మొదటి సంభాషనను వివరించుము ?

దేవదూతలు యెహోవా సన్నిధిని నిలుచుటకై వచ్చిన దినమొకటి తటస్థించెను. ఆ దినమున సాతాను అనువాడు వారితో కలసి వచ్చెను. యెహోవా - నీవు ఎక్కడనుండి వచ్చితివని వానినడుగగా, సాతాను - భూమిమీద ఇటు అటుతిరుగులాడుచు అందులో సంచరించుచువచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు యెహోవా - "నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా ? అతడు యథార్థవర్తనుడును,న్యాయవంతుడునై దేవునియందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. భూమిమీద అతనివంటి వాడెవడును లేడు అని చెప్పగా, సాతాను - నీవు అతనికిని అతని ఇంటివారికిని అతనికి కలిగిన సమస్తమునకును చుట్టు కంచె వేసితివిగదా ? నీ చేయిచాపి అతనికి కలిగిన సమస్తమును మొత్తినయెడల, అతడు నీ ముఖము ఎదుటనే దూషించి విడిచిపోవును అని యెహోవాతో అనగా. యెహోవా - ఇదిగో అతనికి కలిగిన సమస్తమును నీ వశమున ఉన్నది. అతనికి మాత్రము ఏ హానియు చేయకూడదు అని సాతానుకు సెలవియ్యగా వాడు యెహోవా సన్నిధినుండి బయలువెళ్లెను.

2. యోబుకు ఒకటి వెంబడి ఒకటిగా వచ్చిన కీడులను వివరించుము ?

ఒక రోజు యోబుయొక్క పనివాడు అతని యొద్దకు వచ్చి"ఎద్దులు నాగలి దున్నుచు గాడిదలు వాటి సమీపమున మేయు చుండగా షెబాయీయులు వాటిమీద పడి పట్టుకొనిపోయి, ఖడ్గముతో పనివారిని హతముచేసిరి. జరిగినది నీకు తెలియజేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను.

అతడు ఇంక మాటలాడుచుండగా మరియొకడువచ్చి, దేవుని అగ్ని ఆకాశము నుండి పడి గొర్రెలను పనివారిని రగులబెట్టి కాల్చివేసెను. దానిని నీకు తెలియజే యుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను.

అతడు ఇంకను మాటలాడుచుండగా మరియొకడు వచ్చి, కల్దీయులు మూడు సమూహములుగా వచ్చి ఒంటెలమీద పడి వాటిని కొనిపోయి ఖడ్గమువేత పనివారిని చంపిరి. నీకు దానిని తెలియజేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను.

అతడు మాటలాడుచుండగా వేరొకడు వచ్చి నీ కుమారులును నీ కుమార్తెలును తమ అన్న ఇంట భోజనము చేయుచు ద్రాక్షారసము పానము చేయుచుండగా, గొప్ప సుడి గాలి అరణ్యమార్గముగా వచ్చి ఆ ఇంటి నాలుగు మూలలను కొట్టగా అది యౌవనుల మీద

పడినందున వారు చనిపోయిరి. దానిని నీకు తెలియజేయుటకు నేనొక్కడినే తప్పించుకొని వచ్చియున్నాననెను. ఈ విధముగా పలు కీడులు యోబుకు వచ్చెను.

3. యోబును గురించి యెహోవాకును సాతానుకును మధ్య జరిగిన  రెండవ సంభాషణను గురించి వ్రాయుము ?

సాతాను యోబుకు కలిగిన సమస్తమును నాశానము చేసి యెహోవా సన్నిధికి వచ్చి నిలిచెను. అప్పుడు యెహోవా సాతానును చూచి, నీవు ఎక్కడనుండి వచ్చితివని అడుగగా సాతాను - భూమిమీద ఇటు అటు తిరుగులాడుచు అందులో సంచరించుచు వచ్చితినని యెహోవాకు ప్రత్యుత్తరమిచ్చెను. అందుకు యెహోవా - నీవు నా సేవకుడైన యోబు సంగతి ఆలోచించితివా ? అతడు యథార్ధవర్థడును,న్యాయవంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనము విసర్జించినవాడు. భూమిమీద అతని వంటి వాడెవడును లేడు. నిష్కారణముగా అతనిని పాడుచేయుటకు  నీవు నన్ను ప్రేరేపించినను అతడు ఇంకను తన యథార్థతను వదలక నిలఖడగా ఉన్నాడనెను".

అందుకు సాతాను,  చర్మము కాపాడుటకై చర్మమును, తన ప్రాణమును

కాపాడుటకై

తనకు కలిగిన యావత్తును నరుడిచ్చునుగదా, ఇంకొక సారి నీవు చేయిచాపి అతని యెముకను అతని దేహమును మొత్తినయెడల  అతడు నీ ముఖము యెదుటనే నిన్ను దూషించి విడిచిపోవును అని చెప్పెను

అందుకు యెహోవా అతడు నీ వశమున నున్నాడు, అతని ప్రాణము మాత్రము ముట్టవద్దని సెలవిచ్చెను, [యోబు 2:3-6]

**IX. <u>నీతిబోధ</u> :-  యోబు దేవినిచేత సాక్ష్యము పొందిన మనుష్యుడైయుండెను. అయితే అతడు అపవాదిచేత శోధింపబడి తనకు కలిగిన దంతటిని, తన పిల్లలను కోల్పోయెను. అతడు తన అరికాలు మొదలుకొని నడినెత్తివరకు బాధగల కురుపులతో మొత్తబడెను. అయినను తన పెదవులతో పాపము చేయలేదు. మనము అగ్ని పరీక్షలను ఎదుర్కొనునప్పుడు యోబువలె ఓర్పుగా ఉండి, దేవునియందు నమ్మికయుంచి ఆయనను స్తుతించవలెను.**

- - - - -

# యాధార్ధవర్తనుడైన యోబు - [భాగము - II]

[యోబు 2:6-11; 12:4;  13:15;  19:13-19; 25-27;  23:10;27:56;  42:7-13]

**I.** **<u>కంఠత వాక్యము</u>** :

**<u>యాకోబు 5:11</u>** :- సహించినవారిని ధన్యులనుకొనుచున్నాముగదా ?  మీరు యోబు యొక్క సహనమును గూర్చి వింటిరి.  ఆయన ఎంతో జాలియు కనికరము గలవాడని మీరు తెలిసికొనియున్నారు.

**II.** **<u>జతపరచుము</u>** :

1. ఎలీఫజు - తేమానీయుడు [యోబు 42:9]
2. బిల్దదు - షూహీయుడు [యోబు 42:9]
3. జోఫరు - నయమాతీయుడు [యోబు 42:9]

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u>** :

1. ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు ___________________________.
   [కనిపెట్టుచున్నాను]
2. ఆయన నన్ను శోధించిన తరువాత నేను _______________ వలె కనబడుదును.[సువర్ణము]
3. మరణమగునంతవరకు నేనెంతమాత్రమును ______________________ విడువను.
   [యధార్థతను]
4. నా ____________ విడువక గట్టిగా పట్టుకొందును. నా ప్రవర్తన అంతటి విషయములో నా ________________ నన్ను నిందింపదు.     [నీతిని,  హృదయము]
5. నా సేవకుడైన _____________ పలికినట్లు మీరు నన్ను గూర్చి ____________________ పలుకలేదు.
   [యోబు,  యుక్తమైనది]
6. యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు యెహోవా అతని ____________________ మరల దయచేసెను.   [క్షేమస్థితిని]
7. యోబుకు పూర్వము కలిగిన దానికంటె ___________________ అధికముగా యెహోవా అతనికి దయచేసెను.   [రెండంతలు]

8. ______________ , యోబును మొదట ఆశీర్వదించినంతకంటే మరి ______________ ఆశీర్వధించెను. [యెహోవా, అధికముగా]

IV. **ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము** :

1. ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను అని చెప్పినదెవరు ?

   యోబు [యోబు 13:15]

2. నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదునని చెప్పిన సేవకుడు ఎవరు ?

   యోబు [యోబు 19:25]

3. యెహోవా, యోబును మొదటికంటె అధికముగా ఆశీర్వధించినప్పుడు అతనికి కలిగిన గొర్రెలు ఎన్ని ?

   పదునాలుగు వేల గొర్రెలు [యోబు 42:12]

4. యెహోవా, యోబును మొదటికంటె అధికముగా ఆశీర్వధించినప్పుడు అతనుకి కలిగిన యెద్లు ఎన్ని ?

   వెయ్యి [యోబు 19:12]

5. యెహోవా, యోబును మొదటికంటె అధికముగా ఆశీర్వధించినప్పుడు అతనికి కలిగిన ఒంటెలు ఎన్ని ?

   ఆరువేలు [యోబు 42:12]

6. యెహోవా, యోబును మొదటికంటె అధికముగా ఆశీర్వధించినప్పుడు అతనుకి కలిగిన ఆడు గాడిదలు ఎన్ని ?

   వెయ్యి [యోబు 42:12]

V. **ఎవరు ? ఎవరితో చెప్పిరి** ?

1. "నా స్నేహితునికి అపహస్యాస్పదముగా నుండవలసి వచ్చెను. నీతియు యధార్థతగలవాడు అపహాస్యాస్పదముగా నుండవలసి వచ్చెను." [యోబు 12:4]

   **ఎవరు** : యోబు **ఎవరితో** :నయమాతీయుడైన జోఫరుకు ప్రత్యుత్తరమిచ్చెను.

2. "నా ఇంటి దాస దాసీ జనులు నన్ను అన్యునిగా ఎంచెదరు" [యోబు 19:15]

**ఎవరు** : యోబు **ఎవరితో** : షూహీయుడైన బల్దదుకు ప్రత్యుత్తరమిచ్చెను

3. "ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను " [యోబు 13:15]

   **ఎవరు** :యోబు **ఎవరితో** :నయమాతీయుడైన జోఫరు, అతని ఇద్దరు స్నేహితులతో చెప్పినది.

4. [a] "ఈలాగు నాచర్మము చీకిపోయిన తరువాత శరీరముతో దేవుని చూచెదను" [యోబు 19:26]

   [b] "నామట్టుకు నేను చూచెదను. మరి ఎవరును కాదు నేనే నా కన్నులార ఆయనను చూచెదను" [యోబు 19:27]

   **ఎవరు** : యోబు **ఎవరితో** : షూహీయుడైన బల్దదు, అతని ఇద్దరు స్నేహితులను చూచి చెప్పినది

5. [a] "మరణమగువరకు నేనెంతమాత్రము యథార్థను విడువను" [యోబు 27:5]

   [b] "నా నీతిని విడువక గట్టిగా పట్టుకొందును" [యోబు 27:6]

   **ఎవరు** : యోబు **ఎవరితో** : షూహీయుడైన బల్దదు, అతని ఇద్దరు స్నేహితులను చూచి చెప్పినది

6. [a] :"నా కోపము నీమీదను నీ ఇద్దరు స్నేహితులమీదను మండుచున్నది"

   [b] "నా సేవకుడైన యోబు పలికినట్లు మీరు నన్ను గూర్చి యుక్తమైనది పలుకలేదు" [యోబు 42:7]

   **ఎవరు** : యెహోవా **ఎవరితో** : తేమానీయుడైన ఎలీఫజును చూచి చెప్పినది

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. యోబుకు సంభవించిన దానిని విని, అతనితో కలసి దు:ఖించుటకును ఓదార్చుటకు వచ్చిన స్నేహితులు ఎంతమంది ? వారెవరు ?

   యోబుకు ఓదార్పు చెప్పుటకు ముగ్గురు స్నేహితులు వచ్చిరి. వారు

   1. తేమానీయుడైన ఎలీఫజు, 2. షూహీయుడైన బల్దదు

   3. నయమాతీయుడైన జోఫరు. [యోబు 2:11]

2. ఓదార్పు చెప్పుటకు వచ్చిన తన స్నేహితులవలన యోబుకు ఏమి సంభవించెను ?

యోబు తన స్నేహితులవలన నిందింపబడి అపహాస్యాస్పదముగా నుండవలసి వచ్చెను. [యోబు 12:4]

3. యోబు అపహాస్యాస్పదము చేయబడినప్పుడు యెహోవా కోపము ఎవరిపై మండెను ?

తేమానీయుడైన ఎలీఫజుమీదను అతని ఇద్దరు స్నేహితుల మీదను మండుకొనెను. ఎందుకనగా, వారు యోబు పలికినట్లు యెహోవాను గూర్చి యుక్తమైనది పలుకలేదు [యోబు 42:7].

4. యోబుయొక్క స్నేహితిలు, యెహోవాయొక్క వాక్కునుబట్టి వేటిని దహనబలిగా చెల్లించిరి ?

యేడు యెడ్లను, యేడు పొట్టేళ్లను దఃహనబలిగా యోబు స్నేహితులు చెల్లించిరి [యోబు 42:8].

5. యోబుయొక్క క్షేమస్థితి యెహోవా ఎప్పుడు మరల దయచేసెను ?

యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థించినప్పుడు, యెహోవా అతని క్షేమస్థితిని మరల అతనికి దయచేసెను. [యోబు 42:10]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :.**

1. యోబు తన యధార్థయందు నిలకడగా నిలిచి పలికిన మాటలను వ్రాయుము ?

[i] మీరు చెప్పినది న్యాయమని నేనేమాత్రమును ఒప్పుకొనను.

[ii] మరణమగువరకు నేనెంతమాత్రము యధార్థను విడువను

[iii] నా నీతిని విడువక గట్టిగా పట్టుకొందును

[iv] నా ప్రవర్తన అంతటి విషయములో నా హ్రుదయము నన్ను నిందింపదు [యోబు 27:5,6].

**VIII. <u>వివరించి వ్రాయుము</u> :**

1. యోబు ఎవరిచేత ఏ విధముగా నిందింపబడి చేయి విడువబడెను ?

యోబును అతని భార్య, అతని సహోదరులు, స్నేహితులు, సెళవరులు, బంధువులు, ఇంటివారు, దాసులు, దాసీలు, చిన్నపిల్లలు అందరును నింధించి చేయి విడిచిరి. [యోబు 12:4].

1. నా సహోదర జనము నాకు దూరముగా పోయిరి.
2. నా సెళవరులు నాకు కేవలము అన్యులైరి.
3. నా బందువులు నాయొద్దకు రాకయున్నారు.
4. నా ప్రాణస్నేహితులు నన్ను మరచిపోయియున్నారు.

5. నా ఇంటి దాస దాసీ జనులు నన్ను అన్యునిగా ఎంచుచున్నారు. నేను వారి దృష్టికి పరదేశినైయున్నాను..

6. నేను నా పనివానిని పిలువగా వాడేమియు పలుకకయున్నాడు. నేను వానిని బతిమాలవలసి వచ్చెను.

7. నా ఊపిరి నా భార్యకు అసహ్యము.

8. చిన్న పిల్లలు సహా నన్ను తృణీకరించుచున్నారు. నేను లేచుట చూచినయెడల బాలురు నామీద దూషణలు పలుకుచున్నారు.

9 నా ప్రాణస్నేహితులందరికి నేను నసహ్యుడనైతిని.

10. నేను ప్రేమించినవారు నామీద తిరుగబడియున్నారు.

2, యోబు తన మిక్కుటమైన శ్రమల మధ్యలో పలికిన నిరీక్షణగల కొన్ని మాటలను వాక్యాధారముతో వ్రాయుము ?

<u>యోబు తన మిక్కుటమైన శ్రమల మధ్యలో పలికిన నిరీక్షణగల కొన్ని మాటలు</u>

1. ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను [యోబు 13:15]

2. నా విమోచకుడు సజీవుడనియు, తరువాత ఆయన భూమిమీద నిలుచుననియు నేనెరుగుదును [యోబు19:25].

3. "ఈలాగు నాచర్మము చీకిపోయిన తరువాత శరీరముతో దేవుని చూచెదను. నామట్టుకు నేను చూచెదను. మరి ఎవరును కాదు నేనే నా కన్నులార ఆయనను చూచెదను [యోబు 19:26,27].

4. నేను నడుచు మార్గము ఆయనకు తెలియును. ఆయన నన్ను శోధించిన తరువాత నేను సువర్ణమువలె కనబడుదును. [యోబు 23:10]

3. యోబుయొక్క స్నేహితులను యెహోవా ఎందుకు గద్దించెను ? వారియొక్క అవివేకమునుబట్టి వారిని శిక్షింపకుండునట్లు వారు ఏమి చేయవలెనని యెహోవా వారికి ఆలోచన ఇచ్చెను ?

యోబు పలికినట్లు అతనియొక్క స్నేహితులు యెహోవాను గూర్చి యుక్తమైనది పలుకలేదు. దీనినిబట్టి, యెహోవా కోపము వారిమీద మండెను. యెహోవా వారిని గద్దించెను.

తదుపరి యెహోవా వారిని చూచి, యేడు యెడ్లను యేడు పొట్టేళ్లను మీరు తీసుకొని, నా సేవకుడైన యోబునొద్దకు పోయి మీ నిమిత్తము దహనబలి అర్పింపవలెను. అప్పుడు నా సేవకుడైన యోబు మీ నిమిత్తము ప్రార్ధన చేయును. మీ అవివేకమునుబట్టి మిమ్మును శిక్షింపకయుండునట్లు నేను అతనిని మాత్రము అంగీకరించెదను. అని ఆలోచన ఇచ్చెను.

అప్పుడు. తేమానీయుడైన ఎలీఫజు, షూహీయుడైన బల్దదు, నయమాతీయుడైన జోఫరు పోయి యెహోవా తమకు ఆజ్ఞాపించినట్లు చేసిరి. [యోబు 42:7-9].

4. యోబు శోధింపబడుటకు ముందు అతనికున్న ఆశీర్వాదమును, అతడు శోధింపబడి సువర్ణమువలె కనబడునప్పుడు అతనికున్న ఆశీర్వాదములను వ్రాయుము ?

**శోధనకు ముందుండిన ఆశీర్వాదము** :

యోబు శోధించబడుటకు ముందు అతనికి యోబుకు ఏడుగురు కుమారులు ముగ్గురు కుమార్తెలు ఉండిరి. యోబుకు ఏడువేల గొర్రెలు, మూడువేల ఒంటెలు, ఐదు వందల జతల యెడ్లు, ఐదు వందల ఆడు గాడిదలు, బహుమంది పనివారును అతనికి ఆస్తిగా యుండెను. వీటన్నిటిని పోగొట్టుకొనెను [యోబు 1:2,3].

**శోధనకు తరువాత కలిగిన ఆశీర్వాదము** :

యోబు శోధించబడి సువర్ణముగా కనబడినప్పుడు యెహోవా అతని క్షేమస్థితిని మరల అతనికి దయచేసెను. పూర్వము కలిగిన దానికంటె రెండంతలు అధికముగా యెహోవా అతనికి దయచేసెను. యోబు సహోదరులందరును, అతని అక్క చెల్లెండ్రం దరును అంతకుముందు అతనికి పరిచయులైనవారును, వచ్చి అతనితో కూడ అతని ఇంట అన్నపానములు పుచ్చుకొని, యెహోవా అతనికి రప్పించిన సమస్త బాధను గూర్చి యెంతలేసి దు:ఖములు పొందితివని, అతనికొరకు దు:ఖించుచు అతనిని ఓదార్చిరి. ఇదియు గాక ఒక్కొక్కడు ఒక వరహాను, ఒక్కొక్కడు ఒక బంగారు ఉంగరమును అతనికి తెచ్చి ఇచ్చెను.

యోబుకు పదునాలుగు వేల గొర్రెలను [14000], ఆరువేల ఒంటెలు [6000]. వెయ్యి జతల యెడ్లు [1000], వెయ్యి ఆడు గాడిదలును [1000], రెండంతలుగా కలిగెను. యోబుయొక్క చనిపోయిన యేడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలకు బదులుగా

యేడుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కలిగిరి. ఆ దేశమందంతటను యోబు కుమార్తెలంత సౌందర్యవంతులు కనబడలేదు.

అటుతరువాత, యోబు నూట నలువది సంవత్సరములు బ్రతికి, తన కుమారులను, కుమారుల కుమారులను నాలుగు తరములవరకు చూచెను. [యోబు 42:10-16].

**IX.** **నీతిబోధ :- శోధన సమయములలో మనము ప్రేమించినవారు కూడ మనలను ఎడబాయవచ్చును. అటువంటి సమయములలో మనము నిరీక్షణగల మాటలను పలికి, ఇతరులకొరకు విజ్ఞాపన చేసినయెడల దేవుడు మనలను దీవించును.**

- - - - -

Standard - 7 పాఠము - 3

## అవిధేయుడైన దైవజనుడు [I రాజులు 13:1-32]

**I.** **కంఠత వాక్యము :**

**గలతీయులకు. 1:8,9 :-** మేము మీకు ప్రకటించిన సువార్తగాక మరియొక సువార్తను మేమైనను పరలోకమునుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించినయెడల అతడు శాపగ్రస్తుడవునుగాక.

మేమిదివరకు చెప్పిన ప్రకారమిప్పుడు మరల చెప్పుచున్నాము. మీరు అంగీకరించిన సువార్తగాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించినయెడల వాడు శాపగ్రస్తుడవును గాక.

**II.** **జతపరచుము** :

| | | | |
|---|---|---|---|
| 1. | యరోబాము | - ఇశ్రాయేలీయుల రాజు | [I రాజులు 12:20] |
| 2. | యరోబాము రాజు | - చెయ్యి యెండిపోయెను | [I రాజులు 13:4] |
| 3. | బేతేలు | - బలిపీఠము | [I రాజులు 13:4] |
| 4. | బేతేలు బలిపీఠము | - బుగ్గి ఒలికిపోయెను | [I రాజులు 13:5] |
| 5. | బేతేలు | - ముసలివాడైన ప్రవక్త | [I రాజులు 1311] |
| 6. | ముసలివాడైన ప్రవక్త | - అబద్ధము | [I రాజులు 1318] |
| 7. | అవిధేయుడైన దైవజనుడు | - మస్తకి వృక్షము | [I రాజులు 1314] |
| 8. | కళేబరము | - సింహము | [I రాజులు 1324] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము** :

1. ధూపముపేయుటకై ________________ ఆ బలిపీఠమునొద్ద నిలిచి యుండెను. [యెరోబాము]

2. దైవజనుడైన యొకడు యెహోవాచేత సెలవునొంది యూదా దేశమునుండి _____________ నకు వచ్చెను

3. దావీదు సంతతిలో ______________ అను ఒక శిశువు పుట్టును. [యెషీయా]

4. _____________రాజు బలిపీఠము మీదనుండి తన చెయ్యి చాపెను. [యరోబాము]

5. _________ ప్రకటించిన మాట రాజైన యరోబాము విని, బలిపీఠము మీదనుండి తన చెయ్యి చాపి, వానిని పట్టుకొనుమని చెప్పగా, అతడు చాపిన చెయ్యి _____________________ . [దైవజనుడు, యెండిపోయెను]

6. __________ లో ప్రవక్తయగు ఒక ముసలివాడు కాపురముండెను. [బేతేలు]

7. ముసలివాడైన ప్రవక్త దైవజనునితో _________________ చెప్పెను. [అబద్ధము]

8. దైవజనుడు అవిధేయత చూపినందున ________________ అతనిని చంపెను. [సింహము]

9. అవిధేయుడైన దైవజనుని శవమును ముసలివాడైన ప్రవక్త తన _______________ పెట్టెను [సమాధిలో]

10. దేవుడు మనకనుగ్రహించిన __________________ విరోధమైన ఏ ఆలోచనకైనను మనము ఒప్పక, కదల్చబడక ____________ నిలిచి యుండవలెను.. [ప్రకటనలకు, స్థిరముగా]

**IV. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>**

1. దూపము పేయుటకై బలిపీఠమునొద్ద నిలిచియున్న రాజు ఎవరు ?

   యెరోబాము [I రాజులు 13:1]

2. ముసలివాడైన ప్రవక్త ఎచ్చట నివసించుచుండెను ?

   బేతేలు [I రాజులు 13:11]

3. అవిధేయుడైన దైవజనుడు ఎచ్చట కూర్చొనియుండెను ?

   మస్తకి వృక్షము క్రింద [I రాజులు 13:14]

4. అవిధేయుడైన దైవజనుని చంపినదెవరు ?

   సింహము [I రాజులు 13:24]

V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. [a] "బలిపీఠమా బలిపీఠమా దావీదు సంతతిలో యెషీయా అనునొక శిశువు పుట్టును" [I రాజు 13:12]

   [b] " నీమీద ధూపము వేసిన ఉన్నత స్థలముయొక్క యాజకులను అతడు నీమీద అర్పించును" [I రాజులు 13:2]

   [c] "ఈ బలిపీఠము బద్దలైపోయి దానిమీదనున్న బుగ్గి ఒలికిపోవుటయే యెహోవా ఇచ్చు సూచన" [I రాజులు 13:3]

   **ఎవరు** - యూదా దేశమునుండి బేతేలుకు వచ్చిన దైవజనుడు

   **ఎవరితో** - బేతేలులోయున్న బలిపీఠమును చూచి

2. "వానిని పట్టుకొనుడి" [I రాజులు 13:4]

   **ఎవరు** - యెరోబాము రాజు **ఎవరితో** - తన ప్రక్కననున్న వారితో

3. "నా చెయ్యి మునుపటివలె బాగగునట్లు నీ దేవుడైన యెహోవా సముఖమునందు నాకొరకు వేడుకొనుము" [I రాజులు 13:6]

   **ఎవరు** యెరోబాము రాజు **ఎవరితో** - దైవజనునితో

4. "నీవు నా ఇంటికి వచ్చి అలసట తీర్చుకొనుము, నీకు బహుమతి ఇచ్చెదను" [I రాజులు 13:7]

   **ఎవరు** - యెరోబాము **ఎవరితో** - దైవజనునితో

5. "నీ ఇంటిలో సగము నాకిచ్చినను నీతోకూడ నేను లోపలికిరాను, ఈ స్థలమందు నేను అన్నపానములు పుచ్చుకొనను" [I రాజులు 13:7 ]

   **ఎవరు** - దైవజనుడు **ఎవరితో** - రాజైన యెరోబాముతో

6. "యూదా దేశమునుండి వచ్చిన దైవజనుడవు నీవేనా" [I రాజులు 13: 14]

   **ఎవరు** ముసలి ప్రవక్త **ఎవరితో** - దైవజనునితో

7. "నా యింటికి వచ్చి బోజనము చేయుము" [I రాజులు 13: 15]

   **ఎవరు** - ముసలి ప్రవక్త **ఎవరితో** - దైవజనునితో

8. "నేను నీతో కూడ మరలి రాజాలను, నీ యింట ప్రవేశింపను" [I రాజులు 13: 16]

   **ఎవరు** - దైవజనుడు **ఎవరితో** - ముసలి ప్రవక్తతో

9. "నేను నీవంటి ప్రవక్తనే, అన్నపానములు పుచ్చుకొనుటకై అతని నీ యింటికి తోడుకొని రమ్ము" [I రాజులు 13: 18]

**ఎవరు** - ముసలి ప్రవక్త **ఎవరితో** - దైవజనునితో

10. "నీ కళేబరము నీ పితరుల సమాధిలోనికి రాకపోవును" [I రాజులు 13: 22]

**ఎవరు** - ముసలి ప్రవక్త యెహోవా వాక్కుగా చెప్పుట **ఎవరితో** - దైవజనునితో

11.. [a] "యెహోవా మాటను ఆలకింపక తిరగబడిన దైవజనుడు ఇతడే"

[b] "యెహోవా సింహమునకు అతని అప్పగించియున్నాడు" [I రాజులు 13: 26]

**ఎవరు** - ముసలి ప్రవక్త **ఎవరితో** - దైవజనుని మరణము గురించి, మార్గములోనుండి వచ్చిన మనుష్యునితో

12. "నేను మరణమైనప్పుడు దైవజనుడైన ఇతడు పెట్టబడిన సమాధిలో నన్ను పాతిపెట్టుడి, నా శల్యములను అతని శల్యము దగ్గర ఉంచుడి" [I రాజులు 13 :31]

**ఎవరు** - ముసలి ప్రవక్త **ఎవరితో** - తన కుమారులను చూచి చెప్పుట.

**VI.** **ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము** :.

1. ధూపము వేయుటకై బలిపీఠమునొద్ద నిలిచియున్న రాజు ఎవరు ? బేతేలు బలిపీఠమునకు విరోధముగా యెహోవా వాక్కులు పలికిన దైవజనుడు ఏ దేశమునుండి వచ్చెను ?

[i] ఇశ్రాయేలీయుల రాజైన యెరోబాము ధూపము వేయుటకై బలిపీఠమునొద్ద నిలిచెను.

[ii] యూదా దేశమునుండి దైవజనుడు వచ్చెను, [I రాజులు 13 :1]

2. దైవజనుడు బేతేలులోని బలిపీఠమును గురించి ప్రవచనముగా చెప్పబడిన సూచన ఏమి ?

ఈ బలిపీఠము బ్రద్దలైపోయి దానిమీదనున్న బుగ్గి ఒలికిపోవుటయే యెహోవా ఇచ్చిన సూచన అని చెప్పెను. [I రాజులు13:3]

3. దైవజనుడు చెప్పిన యెహోవా వాక్కులను వినినప్పుడు, రాజైన యెరోబాము ఏమి చేసెను ? అప్పుడు అతనికి ఏమి సంభవించెను ?

[i] యెరోబాము బలిపీఠమునుండి తన చెయ్యి చాపి వానిని పట్టుకొనుడని చెప్పెను.

[ii] అప్పుడు దైవజనునికి విరోధముగా చాపిన చెయ్యి యెండిపోయెను. దానిని వెనుకకు తీసుకొనుటకు శక్తిలేక పోయెను. [I రాజులు 13 : 5]

4. దైవజనుడు బేతేలులోని బలిపీఠమును గురించి చెప్పబడిన సూచన ఏ విధముగా నెరవేరెను ?

యెహోవా సెలవు ప్రకారము దైవ జనుడిచ్చిన సూచన చొప్పున బలిపీఠము బద్దలుకాగా బుగ్గి దానిమీదనుండి ఒలికిపోయెను. [I రాజులు 13: 5]

5. తన చెయ్యి మునుపటివలె బాగుపడునట్లు రాజైన యెరోబాము దైవజనునితో ఏమని వేడుకొనెను ?

నీ దేవుడైన యెహోవా సముఖమందు నా కొరకు వేడుకొనుమని దైవజనుని బతిమాలుకొనెను. [I రాజులు 13:6]

6. రాజైన యెరోబాము తన కొరకు వేడుకొనుమని బతిమాలుకొనినప్పుడు దైవజనుడు ఏమి చేసెను ?

దైవజనుడు యెహోవా సముఖమందు బతిమాలుకొనెను గనుక రాజు చెయ్యి మరల బాగై మునుపటివలె ఆయెను.

7. దైవజనుడు దేనిపై ఎక్కిపోయెను ? దేనిచేత చంపబడెను ?

దైవజనుడు గాడిద మీద ఎక్కి వెళ్లెను. సింహముచేత చంపబడెను. [I రాజులు 13 : 23,24]

8. యెహోవా మాటకు అవిధేయత చూపిన దైవజనునకు సంభవించిన అంతమేమి ?

అవిధేయత చూపిన దైవజనుడు బయలుదేరి మార్గమున పోవుచుండగా ఒక సింహము అతనికి ఎదురుపడి అతనిని చంపెను. అతని కళేబరము మార్గమందు పడియుండగా గాడిద దాని దగ్గర నిలిచి యుండెను. సింహమును శవము దగ్గర నిలిచియుండెను. [I రాజులు 13 : 24]

## VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. బేతేలులోని బలిపీఠమునకు విరోధముగా దైవజనుడు చెప్పిన మాటలు ఏమి ?

దైవజనుడు బలిపీఠమును చూచి :-

[i] బలిపీఠమా బలిపీఠమా దావీదు సంతతిలో యెషీయా అనునొక శిశువు పుట్టును" [I రాజులు 13:2]

[ii] నీమీద ధూపము వేసిన ఉన్నత స్థలముయొక్క యాజకులను అతడు నీమీద అర్పించును [I రాజులు 13:2]

[iii] అతడు మనుష్య శల్యములను నీమీద దహనము చేయును [I రాజులు 13:2]

2. రాజైన యెరోబాము, తన ఇంటికి రమ్మని దైవజనుని ఆహ్వానించినప్పుడు అతడు నిరాకరించెను. కారణమేమి ?

రాజైన యెరోబాము, దైవజనుని ఆహ్వానించినప్పుడు అతడు రాజును చూచి :- నీ ఇంటిలో సగము నాకిచ్చినను నీతోకూడ నేను లోపలికిరాను, ఈ స్థలమందు నేను అన్నపానములు పుచ్చుకొనను. అన్నపానములు పుచ్చుకొనవద్దనియు, నీవు వచ్చిన మార్గమున తిరిగి పోవద్దనియు యెహోవా వాక్కుచేత నాకు సెలవాయెనని రాజుతో అనెను. [I రాజులు 13 : 8,9]

3. దైవజనుడు ముసలి ప్రవక్త ఇంటిలో భోజనము చేయుచుండగా, ముసలి ప్రవక్తకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు ఏమి ?

ముసలి ప్రవక్తకు యెహోవా వాక్కు ప్రత్యక్షమై, అతడు దైవజనుని చూచి - యెహోవా ఈలాగు ఆజ్ఞ ఇచ్చుచున్నాడు. నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించిన దానిని గైకొనక, ఆయన సెలవిచ్చిన నోటి మాటమీద తిరగబడి, నీవు వెనుకకు వచ్చి, నీవు అచ్చట అన్నపానములు పుచ్చుకొనవలదని ఆయన సెలవిచ్చిన స్థలమున భోజనము చేసియున్నావు గనుక, నీ కళేబరము నీ పితరుల సమాధిలోనికి రాకపోవునని ఎలుగెత్తి చెప్పెను [I రాజులు 13:21,22].

4. దైవజనుని పాతిపెట్టిన పిమ్మట, ముసలి ప్రవక్త తన కుమారులతో ఏమని చెప్పెను ? [లేక] ముసలి ప్రవక్త మరణించినప్పుడు ఏవిధముగా పాతిపెట్టవలెనో అని తన కుమారులతో చెప్పెను ?

[i] దైవజనుని పాతిపెట్టిన తరువాత ముసలి ప్రవక్త తన కుమారులతో, నేను మరణమైనప్పుడు, దైవజనుని పాతిపెట్టిన సమాధిలోనే నన్ను పాతిపెట్టుడి నా శల్యములను అతని శల్యముల దగ్గర ఉంచుడి.

[ii] యెహోవా మాటనుబట్టి బేతేలులోనున్న బలిపీఠమునకు విరోధముగాను, షోమ్రోను పట్టణములోనున్న ఉన్నత స్థలములలోని మంధిరములన్నిటికి విరోధముగాను ప్రకటించినది ఆవశ్యముగా సంభవించునని చెప్పెను.[I రాజులు 13:31,32].

**VIII.** **<u>వివరించి జవాబులు వ్రాయుము</u>** :.

1. బేతేలులోయున్న ముసలి ప్రవక్త, దైవజనుని ఏ విధముగా తంత్రముతో మోసగించెను ?

[i] ముసలి ప్రవక్తయొక్క కుమారుడు వచ్చి, బేతేలులో దైవ జనుడు ఆ దినము చేసిన క్రియలన్నిటిని, అతడు రాజుతో పలికిన మాటలన్నిటిని తన తండ్రికి తెలియజెప్పెను.

[ii] పిమ్మట తన గాడిదమీదు గంత కట్టించుకొని, దామీద ఎక్కి దైవజనుని కనుగొనవలెనని పోయి, మస్తకి వృక్షము క్రింద అతడు కూర్చుండగా చూచి, నా యింటికి వచ్చి భోజనుము చేయుమనెను.

[iii] అందుకతడు "నీవు అచ్చట అన్నపానములు పుచ్చుకొనవద్దనియు, నీవు వచ్చిన మార్గమున పోవుటకు తిరగ వద్దనియు. యెహోవా వాక్కుచేత నాకు సెలవాయెనని చెప్పెను.

[iv] అందుకతడు, నేను నీవంటి ప్రవక్తనే, మరియు దేవదూతయొకడు - యేహోవాచేత సెలవు పొంది అన్నపానములు పుచ్చుకొనుటకై అతని నీ యింటికి తోడుకొనిరమ్మని న్తో చెప్పెనని అతనితో అబద్ధమాడెను.

[v] అతడు తిరిగి అతనితోకూడ మరలిపోయి అతని యింట అన్నపానములు పుచ్చుకొనెను.

[vi] వెంటనే అటడు వెల్లి, అతని శవము మార్గమందు పడి యుండుటయు, గాడిదయు సింహమును శవము దగ్గర నిలిచియుండుటయు చూచి, దైవజనుని శవము ఎత్తి గాడిదమీద వేసికొని, అంగలార్చుటకును, సమాధిలో శవము పెట్టుటకును పట్టణ మునకు వచ్చెను. తన సమాధిలో శవమును పెట్టగా జనులు - కటకటా నా సహోదరుడా అని ఏడ్చిరి. [I రాజులు 13:25:30],

**IX.** **<u>నీతిబోధ</u> :- దేవుడు మనకనుగ్రహించిన ప్రకనలకు విరోధమైన ఏ ఆలోచనకైనను మనము ఒప్పక, కదల్చబడక స్థిరముగా నిలిచియుండవలెను.**

- - - - - .

Standard - 7 పాఠము - 4

## ఏలీయా పోషింపబడుట [I రాజులు, అ,17]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>మత్తయి. 6:26</u> :-** ఆకాశ పక్షులను చూడుడి, అవి విత్తవు కోయవు కొట్లలో కూర్చుకొనవు. అయినను మీ పరలోకపు తండ్రి వాటిని పోషించుచున్నాడు. మీరు వాటికంటె బహు శ్రేష్ఠులుకారా ?

**యెషయా 44:26 :-** నేనే నా సేవకుని మాట రూఢిపరచువాడను. నా దూతల ఆలోచన నెరవేర్చువాడను, యెరుషలేము నివాసస్థల మగుననియు, యూదా నఘరులను గూర్చి అది కట్టబడుననియు నేను ఆజ్ఞ ఇచ్చియున్నాను దాని పాడైన స్థలములను బాగుచేయువాడను నేనే.

**II. జరపరచుట** :

| | | | |
|---|---|---|---|
| 1. | అహాబు | - ఇశ్రాయేలీయుల రాజు | [I రాజులు 16:29] |
| 2. | అహాబు | - ఒమ్రి కుమారుడు | [I రాజులు 16:29] |
| 3. | ఏలీయా | - తిష్బీయుడు | [I రాజులు 17:1] |
| 4. | ఏలీయా | - గిలాదు కాపురస్థుడు | [I రాజులు 17:1] |
| 5. | ఏలీయా | - యెహోవా సన్నిధిని నిలువబడినవాడు | [I రాజులు 17:1] |
| 6. | ఏలీయా | - దైవజనుడు | [I రాజులు 17:24] |
| 7. | ఏలీయా | - యెహోవాయొక్క ప్రవక్త | [I రాజులు 18:22] |
| 8. | కెరీతు | - వాగు | [I రాజులు 17 : 3] |
| 9. | కాకోలములు | - ఏలీయా | [I రాజులు 17 :4] |
| 10. | కాకోలములు | - మాంసము, రొట్టె | [I రాజులు 17 :6] |
| 11. | సారెపతు | - విధవరాలు | [I రాజులు 17 :9] |
| 12. | సారెపతు | - సీదోను పట్టణ సంబంధమైన | [I రాజులు 17 :8] |
| 13. | విధవరాలు | - కట్టెలు | [I రాజులు 17:10] |

**III. ఖాళీలను పూర్తిచేయుము** :

1 యెహోవా ఏలీయాను సీదోను పట్టణ సంబంధమైన ______________ అను ఊరికి పోయి అచ్చట ఉండుమని చెప్పెను. [సారెపతు]

2. సారెపతు విధవరాలు, నీ దేవుడైన యెహోవా జీవముతోడు నాయొద్ద ____________ ఒకటైనను లేదు. [అప్పము]

3. యెహోవా వర్షము కురిపించువరకు ఆతొట్టిలోఉన్న ___________ తక్కువకాదు, బుడ్డిలో _________ అయిపోదు. [పిండి, నూనె]

4. ఏలీయా, సారెపతు విధవరాలుయొక్క మరణించిన పిల్లవానిమీద ___________ తాను పారచాచుకొని యెహోవాకు మొర్రపెట్టి ప్రార్ధించెను. [ముమ్మారు]

**IV.** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. నా మాట ప్రకారముగాక, ఈ సంవత్సరములో మంచైనను వర్షమైనను పడదని అహాబు యొద్ద చెప్పిన ప్రవక్త ఎవరు ?

   ఏలీయా [I రాజులు 17:1]

2. ఏలీయాను ఏ వాగు దగ్గర దాగియుండమని యెహోవా ఆజ్ఞాపించెను ?

   కెరీతు వాగు దగ్గర [I రాజులు 17 : 3]

3. ఏలీయాను ఉదయమందు అస్తమయమందు రొట్టెను మాంసమును ఇచ్చి పోషించినదెవరు ?

   కాకోలములు [I రాజులు 17 :8]

4. ఏలీయాను సారెపతు ఊరిలో యెహోవా ఆజ్ఞప్రకారము పోషించినదెవరు ?

   విధవరాలు [I రాజులు 17 :8]

**V.** **ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నా మాట ప్రకారము గాక, ఈ సంవత్సరములో మంచైనను వర్షమైనను పడదు" [I రాజులు 17:1] **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - అహాబు రాజుతో

2. [a] "యొర్ధానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర దాగి యుండుము"
   [b] "అచ్చట నీకు ఆహారము తెచ్చునట్లు నేను కాకోలములకు ఆజ్ఞాపించితిని" [I రాజు 17 : 3,4] **ఎవరు** - యెహోవా **ఎవరితో** - ఏలీయాతో

3. [a] "సారెపతు అను ఊరికిపోయి అచ్చట ఉండుము"
   [b] "నిన్ను పోషించుటకు అచ్చటనున్న ఒక విధవరాలికి నేను సెలవిచ్చితిని" [I రాజులు 17 :8,9] **ఎవరు** - యెహోవా **ఎవరితో** - ఏలీయాతొ

4. "త్రాగుటకు పాత్రలో కొంచెము నీళ్లు నాకు తీసికొని రమ్ము" [I రాజులు 17:10]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - సారెపతు ఊరిలోని విధవరాలుతో

5. "నాకొక రొట్టె ముక్కను నీ చేతిలో తీసుకొని రమ్ము" [I రాజులు 17:11]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - సారెపతు ఊరిలోని విధవరాలుతో

6. {a] "భయపడవద్దు, పోయి నీవు చెప్పినట్లు చేయుము, అయితే అందులో నాకొక చిన్న అప్పము మొదట చేసి నా యొద్దకు తీసుకొని రమ్ము" [I రాజులు 17:13,14]
   [b] "భూమిమీద యెహోవా వర్షము కురిపించువరకు ఆ తొట్టిలో ఉన్న పిండి తక్కువ కాదు, బుడ్డిలో నూనె అయిపోదు"

**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - సారెపతు ఊరిలోని విధవరాలుతో

7. [a] "దైవజనుడా, నాయొద్దకు నీవు రానిమిత్తమేమి "

[b] "నా పాపము నాకు జ్ఞాపకము చేసి నా కుమారుని చంపుటకై నాయొద్దకు వచ్చితివా?"

[I రాజులు 17:18]

**ఎవరు** - సారెపతు విధవరాలు **ఎవరితో** - ఏలియాతో

8. "నీ బిడ్డను నా చేతికిమ్ము" [I రాజులు 17:19]

**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - సారెపతు విధవరాలుతో

9. "ఇదిగో నీ కుమారుడు బ్రతుకుచున్నాడు" [I రాజులు 17:23]

**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - సారెపతు విధవరాలుతో

10. "నీవు దైవజనుడవై యున్నావనియు నీవు పలుకుచున్న యెహోవా మాట నిజమనియు ఇందుచేత నేనెరుగుదును"

**ఎవరు** - సారెపతు విధవరాలు **ఎవరితో** - ఏలియాతో

**VI.** <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబుల్లు వ్రాయుము**</u> :

1. ఏలీయా ఎవరు ?

ఏలీయా గిలాదులో కాపురముండిన యెహోవా ప్రవక్త. [I రాజులు 17:1, 18,22]

2. అహాబు రాజుకు ఏలీయా ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

ఏలీయా అహాబుతో నా మాట ప్రకారము గాక, ఈ సంవత్సరములో మంచైనను వర్షమైనను పడదు అని ఆజ్ఞాపించెను [I రాజులు 17:1].

3. యెహోవా, ఏలీయాను ఎచ్చట దాగియుండమని చెప్పెను ?

యెహోవా, ఏలీయాతో తూర్పువైపునకు పోయి యోర్దానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర దాగి యుండుమని చెప్పెను. [I రాజులు 17 : 3]

4. ఏలీయా కెరీతు వాగు దగ్గర ఏ విధముగా పోషింపబడెను ?

ఏలీయా పోయి యెహోవా సెలవు చొప్పున యోర్ధానునకు ఎదురుగానున్న కెరీతు వాగు దగ్గర నివాసము చేసెను. అక్కడ కాకోలములు ఉదయమందున రొట్టెను మాంసమును అస్తమయమందు రొట్టెను మాంసమును అతని యొద్దకు తీసుకొని వచ్చుచుండెను. అతడు వాగు నీరు త్రాగుచు వచ్చెను. [I రాజులు 17 :5,6]

5. కెరీతు వాగు ఎందుకు ఎండిపోయెను ? అప్పుడు ఏలీయాకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు ఏమి ?

దేశములో వర్షములేక నీరు ఎండిపోయెను. అంతట యెహోవా వాక్కు ఏలీయాకు ప్రత్యక్షమై, నీవు సీదోను పట్టణసంబంధమైన సారెపతు అను ఊరికి వెళ్లి అచ్చట ఉండుమని సెలవిచ్చెను. [I రాజు 17 :7,8]

6. సారెపతులో ఏలీయాను పోషించుటకు యెహోవా ఎవరికి సెలవిచ్చెను ? ఏలీయా అచ్చటికి వచ్చినప్పుడు ఆమె ఏమి చేయుచుండెను ?

ఏలీయాను పోషించుటకు ఒక విధవరాలుకు సెలవిచ్చెను. ఆమె ఆ పట్టణపు గవినియొద్ద కెట్టెలు ఏరుచుండెను. [I రాజులు 17:9,10]

7. కరవు కాలమందు యెహోవా ఏలీయాను పోషించిన రెండు స్థలములు ఏవి ?

1. కెరీతు వాగు [I రాజులు 17 :5] 2 . సారెపతు [I రాజులు 17 :9]

8. సారెపతు విధవరాలియొద్ద ఏమి యుండెను ?

పట్టెడు పిండియు, కొంచెము నూనె ఉండెను. [I రాజులు 17:12]

9. ప్రవక్తయైన ఏలీయా చెప్పిన మాటకు లోబడి, ఆయనకు మొదట చేసిన అప్పమును ఇచ్చిన సారెపతు విధవరాలు పొందిన ఆశీర్వాదము ఏమి ?

[i] ఆమెయు ఆమె ఇంటివారును అనేక దినములు భోజనము చేయుచుండిరి.

[ii] యెహోవా ఏలీయా ద్వారా చెప్పిన మాట ప్రకారము తొట్టిలో ఉన్న పిండి తక్కువ కాలేదు. బుడ్డి నూనె అయిపోలేదు

10. ఏలీయా చెప్పిన యెహోవా మాటను బట్టి తొట్టిలో ఉన్న పిండి తక్కువ కాలేదు, బుడ్డిలోని నూనె అయిపోకుండునట్లు, సారెపతు విధవరాలు మొదట ఏమి చేయవలసియుండెను ?

ఆమె యొద్దనున్న కొంచెము పిండియు, నూనేతో మొదట ఒక చిన్న అప్పముచేసి ఏలీయాకు ఇవ్వవలసి యుండెను [I రాజులు 17:13,15]

11. సారెపతు విధవరాలి కుమారునకు ఏమి సంభవించెను ?

విధవరాలి కుమారుడు రోగియై ప్రాణము నిలువజాలనంత వ్యాధిగలవాడై మరణించెను. [I రాజు17 :17]

12. మరణించిన తన బిడ్డను ప్రాణముతో తిరిగి పొందిన సారెపతు విధవరాలు, ఏలీయాను గురించి ఏమి చెప్పెను ?

విధవరాలు ఏలీయాతో, నీవు దైవజనుడవైయున్నావనియు నీవు పలుకుచున్న యెహోవా మాట నిజమనియు ఇందుచేత నేనెరుగుదుననెను [I రాజులు 17 : 24]

**VII.** క్లుప్తముగా జవాబులు వ్రాయుము :

1. ఏలీయా, నీళ్లు తెచ్చుటకు వెళ్లుచున్న సారెపతు విధవరాలితో ఒక రొట్టె ముక్కను తీసికొని రమ్మని చెప్పినప్పుడు ఆమె చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

   విధవరాలు ఏలీయాతో, నీ దేవుడైన యెహోవా జీవముతోడు తొట్టె;లో పట్టెడు పిండియు బుడ్డిలో కొంచెము నూనెయు నాయొద్ద ఉన్నవేగాని అప్పమొకటైనను లేదు. మేము చానక ముందు నేను ఇంటికి పోయి వాటిని నాకును నా బిడ్డకును సిద్ధము చేసికొనవలెనని పుల్లలు ఏరుటకై వచ్చి తిననెను [I రాజులు 17 : 12].

2. తొట్టిలో కొంచెము పిండియు బుడ్డిలో కొంచెము నూనెయు నా యొద్ద ఉన్నవి అని చెప్పిన సారెపతు విధవరాలుతో ఏలీయా ఏమి చెప్పెను ?

   ఏలీయా విధవతో, భయపడవద్దు, పోయి నీవు చెప్పినట్లు చేయుము, అయితే అందులో నాకొక చిన్న అప్పము మొదట చేసి నా యొద్దకు తీసుకొని రమ్ము. తరువాత నీకును నీ బిడ్డకును అప్పములు చేసికొనుము. భూమిమీద యెహోవా వర్షము కురిపించు వరకు ఆ తొట్టిలో ఉన్న పిండి తక్కువ కాదు, బుడ్డిలో నూనె అయిపోదని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చి యున్నాడు అనెను. [I రాజులు 17:13,14] .

3. సారెపతు విధవరాలు కుమారుడు మరణించినప్పుడు ఆమె ఏలీయాతో ఏమి చెప్పెను ?

   విధవరాలు ఏలియాతో, దైవజనుడా నాయొద్దకు నీవు రానిమిత్తమేమి ? నా పాపము నాకు జ్ఞాపకము చేసి నా కుమారుని చంపుటకై నాయొద్దకు వచ్చితివా అనెను. అందుకు ఏలీయా నీ బిడ్డను నా చేతికిమ్మని చెప్పెను. [I రాజులు 17:18,19]

**VIII.** **వివరించి జవాబులు వ్రాయుము :**

1. ఏలీయా, సారెపతు విధవరాలి కుమారుని ఏ విధముగా ప్రాణముతో లేపెను ?

   ఏలీయా విధవరాలుతో, నీ బిడ్డను నా చేతికిమ్మని చెప్పి, ఆమె కౌగిటిలోనుండి వానిని తీసుకొని తానున్న పై అంతస్తులోనికి పోయి తన మంచముమీద వానిని పరుండబెట్టి, యెహోవా నా దేవా, నన్ను చేర్చుకొనిన ఈ విధవరాలి కుమారుని చంపునంతగా ఆమెమీదికి రాజేసితివా అని యెహోవాకు మొర్ర పెట్టెను.ఆ చిన్నవానిమీద

ముమ్మారు తాను పారచాచుకొని - యెహోవా నాదేవా, నా మొర్ర ఆలకించి ఈ చిన్నవానికి మరల ప్రాణము రానిమ్మని యెహోవాకు ప్రార్థించెను. యెహోవా, ఏలీయా ప్రార్థనను ఆలకించి ఆ చిన్నవానికి మరల ప్రాణము రానిచ్చినప్పుడు వాడు బ్రతికెను.

ఏలీయా ఆ చిన్నవానిని తీసుకొని గదిలోనుండి దిగి ఇంట ప్రవేశించి వాని తల్లికి అప్పగించి - ఇదిగో నీ కుమారుడు, వాడు బ్రతుకుచున్నాడని చెప్పెను [I రాజులు 17:19-23].

IX. <u>నీతిబోధ</u> :- **ప్రకృతికి అతీతమైన మార్గములలో దేవుడు తన పరిశుద్ధులను పరామర్శించుటకు శక్తిమంతుడైయున్నాడు.మనము ప్రభువు యొక్క మాటలకు చెవియుగ్గి ఆ ప్రకారమే చేసిన యెడల మనము గొప్ప ఆశీర్వాదములను పొందుదుము.**

- - - - -

Standard - 7 పాఠము - 5

## కర్మేలు పర్వతముమీద ఏలీయా [I రాజులు 18: 17-45]

**I.** <u>**కంఠత వాక్యము**</u>

<u>**I యోహాను 5:14,15**</u> **:-** ఆయననుబట్టి మనకు కలిగిన ధైర్యమేదనగా, ఆయన చిత్తానుసారముగా మనమేది అడిగినను ఆయన మనవి ఆలకించుననునదియే. మనమేమి అడిగినను ఆయన మన మనవి ఆలకించునని మనమెరిగిన యెడల మనమాయనను వేడుకొనినవి మనకు కలిగినవని ఎరుగుదుము.

**II.** <u>**జతపరచుము**</u> :

| | | | |
|---|---|---|---|
| 1. | యెజెబెలు | - బయలుదేవత ప్రవక్తలు | ] |
| 2. | యెహోవా బలిపీఠము | - ఇశ్రాయేలు | [I రాజులు 18 :30,31] |
| 3. | కందకము | - రెండు మానికల గింజలి[I రాజులు 18 :32] | |
| 4. | కీషోను | - బయలు ప్రవక్తలు [లేక] వాగు | [I రాజులు 18 :40] |
| 5. | ఏలీయా | - కర్మెలు పర్వతము | [I రాజులు 18 :42] |
| 6. | అహాము | - యెజ్రెయెలు | [I రాజులు 18 :45] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము** :

1. ఇశ్రాయేలు వారిని శ్రమ పెట్టిన రాజు ______________ . [అహాబు]
2. యెజెబెలు పోషించుచున్న బయలు దేవతల ప్రవక్తలు ___________________________________ [నాలుగు వందల యేబదిమంది]
3. బయలు ప్రవక్తలను ______________ పర్వతమునకు సమకూర్చెను. [కర్మెలు]
4. ________________ యున్న యెహోవా బలిపీఠమును బాగుచేసెను. [పడద్రోయబడి]
5. ఏలీయా ________________ రాళ్లని తీసుకొని యెహోవా బలిపీఠమును కట్టెను. [పండ్రెండు]
6. ఏలీయా బలిపీఠము చుట్టు _______________________ త్రవ్వించెను. [కందక మొకటి]
7. దహనబలిమీద ________________________ నీళ్లు _______________ పోయుడని ఏలీయా చెప్పెను. [నాలుగు తొట్లు, ముమ్మారు]
8. ఏలీయా, బయలు ప్రవక్తలను _______________. వాగు దగ్గరకు వారిని కొనిపోయి అక్కడ వారిని వధించెను [కీషోను]
9. ఏలీయా ప్రవక్త అహాబు కంటె ముందుగా పరుగెత్తుకొనిపోయి _________________ గుమ్మము నొద్దకు వచ్చెను. [యెజ్రెయేలు]

**IV.** **ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. అహాబు ఎవరిని చూచినప్పుడు "ఇశ్రాయేలు వారిని శ్రమ పెట్టువాడవు నీవే కావా" అని అడిగెను ?

   ఏలీయా [I రాజులు 18:17]
2. బయలు ప్రవక్తలు ఎంతమంది ?

   నాలుగు వందల ఏబది మంది [I రాజులు 18:19].
3. అషెరా దేవి ప్రవక్తలు ఎంతమంది ?

   నాలుగు వందల మంది [I రాజులు 18:19]..
4. రెండు తలంపుల మధ్య తడబడుచున్న జనులు ఎవరని ఏలీయా చెప్పెను ?

ఇశ్రాయేలీయులు [I రాజులు 18:21].

5. రక్తము కారునట్లుగా కత్తులతో తమ దేహమును కోసికొనినవారు ఎవరు ?

బయలు ప్రవక్తలు [I రాజులు 18:28],

6. పడద్రోయబడిన యెహోవా బలిపీఠమును బాగుచేసినదెవరు ?

ఏలీయా [I రాజులు 18 :30]

7. దహన బలి పశువుపై మొత్తము ఎన్ని తొట్ల నీళ్లు పోయబడెను ?

పండ్రెండు తొట్లు [I రాజులు 18 :34]

8. ఆకాశము మేఘముతోను గాలివానతోను కారు కమ్మినప్పుడు రథమెక్కి యెజ్రెయేలుకు వెళ్లినవాడు ఎవరు ?

అహాబు [I రాజులు 18 : 45]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టువాడవు నీవేకావా" [I రాజులు 18:17]

**ఎవరు** - అహాబు **ఎవరితో** - ఏలీయాతో

2. "నీవును నీ తండ్రి ఇంటివారును ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువారై యున్నారు" [I రాజులు 18:18], **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - ఇశ్రాయేలీయుల రాజైన అహాబుతో

3. [a] "యెన్నాళ్లు మట్టుకు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు"

[b] "యేహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి"

[c] "బయలు దేవతైతే వాని ననుసరించుడి" [I రాజులు 18:21].

**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - ఇశ్రాయేలీయుల జనులందరిని చూచి చెప్పుట.

4. [a] "యెహోవాకు ప్రవక్తలైన వారిలో నేను ఒక్కడనే శేషించియున్నాను"

[b] "అయితే బయలునకు ప్రవక్తలు నాలుగు వందల ఏబది మంది యున్నారు" [I రాజులు 18:22].**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - ఇశ్రాయేలీయుల జనులందరిని చూచి

5. " ఆ మాట మంచిది" [I రాజులు 18 :24]

**ఎవరు** - జనులు **ఎవరితో** - ఏలీయాతో

6. [a] "వాడు దేవుడైయున్నాడు పెద్దకేకలు వేయుడి" [I రాజులు 18 :27]

[b] "వాడు ఒకవేళ ధ్యానము చేయుచున్నాడేమో, ప్రయాణము చేయుచున్నాడేమో"

[c] "వాడు నిద్రపోవుచున్నాడేమో, మీరు ఒక వేళ లేపవలసియున్నదేమో"

**ఎవరు** - ఏలీయా **ఎవరితో** - బయలు ప్రవక్తలుతో

7. " నా దగ్గరకు రండి" [I రాజులు 18 : 30]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - జనులతో

8. "మీరు నాలుగు తొట్లనిండ నీళ్లు నింపి దహనబలి పశువు మాంసము మీదను కట్టెలమీదను పోయుడి" [I రాజులు 18 : 33]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - జనులతో

9. "యెహోవా నా ప్రార్ధన ఆలకించును" [I రాజులు 18 :37]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - యెహోవాతో

10. "యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు" [I రాజులు 18 :39]

    **ఎవరు** - జనులు **ఎవరితో** - ఏలీయాతో

11. "ఒకనినైనను తప్పించుకొని పోనీయక బయలు ప్రవక్తలను పట్టుకొనుడి" [I రాజు 18 :40]

    **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - జనులతో

12. "విస్తారమైన వర్షము వచ్చునట్లుగా ధ్వని పుట్టుచున్నది. నీ పోయి భోజనము చేయుము" [I రాజు18 :41] **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - ఇశ్రాయేలీయుల రాజైన అహాబుతో

13. "నీవు పైకిపోయి సముద్రము వైపు చూడుము" [I రాజులు 18 :43]

    **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - తన దాసుని చూచి చెప్పెను

14. "ఇంక ఏడు మారులు పోయి చూడుము" [I రాజులు 18 :43]

    **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - తన దాసునితో

15. "ఇదిగో మనిషి చెయ్యి యంత చిన్న మేఘము సముద్రమునుండి పైకి ఎక్కుచున్నదనెను" [I రాజు18:44] **ఎవరు** - ఏలీయా యొక్క దాసుడు **ఎవరితో** - ఏలీయాతో

**VI.** **<u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u>** :

1. ఇశ్రాయేలు వారిని శ్రమపెట్టువాడవు నీవేకావా అని అడిగిన ఇశ్రాయేలు రాజైన అహాబుకు, ఏలీయా చెప్పిన ప్రత్యురమేమి ?

   ఏలీయా అహాబుతో నేను కాను. యెహోవా ఆజ్ఞనుగైకొనక బయలు దేవతననుసరించు నీవును నీ తండ్రి ఇంటి వారును ఇశ్రాయేలువారిని శ్రమపెట్టువారై యున్నారు. [I రాజులు 18:17,18]

2. కర్మెలు పర్వతమునకు ఎవరిని సమకూర్చుమని ఏలీయా అహాబుతో చెప్పెను ?

ఏలీయా అహాబుతో :- [i] ఇశ్రాయేలువారినందరిని ,

[ii] బయలు దేవతల ప్రవక్తలు నాలుగు వందల ఏబది మందిని [450]

[iii] అషెరాదేవి ప్రవక్తలైన నాలుగు వందల మందిని [400]

కర్మెలు పర్వతమునకు పిలువమని చెప్పెను.

3. కర్మెలు పర్వతమునకు వచ్చిన ఇశ్రాయేలీయులతో ఏలీయా ఏమని చెప్పెను ?

ఏలీయా జనుల దగ్గరకు వచ్చి,యెన్నాళ్లు మట్టుకు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు. యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవతైతే వాని ననుసరించుడని చెప్పెను. [I రాజులు 18:21].

4. యెన్నాళ్లు మట్టుకు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు అని చెప్పినదెవరు ? రెండు తలంపుల మధ్య తడబడుచున్నవారు ఎవరు ?

ఏలీయా చెప్పెను. రెండు తలంపుల మధ్య తడబడుచున్నది ఇశ్రాయేలీయులు [I రాజు 18:21].

5. కర్మెలు పర్వతము యొద్ద ఏలీయా ఎన్ని రాళ్లతో బలిపీఠమును కట్టెను ? దానికి పెట్టిన పేరేమి?

కర్మెలు పర్వతముయొద్ద ఏలీయా పండ్రెండు రాళ్లతో బపీఠమును కట్టెను. దానికి ఇశ్రాయేలు అని పేరుపెట్టెను [I రాజులు 18:21].

6 దహనబలిమీదను కట్టెలమీదను ఎన్ని మారులు నీళ్లు పోయబడెను ? ప్రతి ఒక్కమారు ఎన్నెన్ని తొట్ల నీళ్లు పోయబడెను ?

[i] దహనబలిమీదను కట్టెలమీదని ముమ్మారు నీళ్లు పోయబడెను.

[ii] ప్రతి ఒక్కసారి నాలుగు తొట్ల నీళ్లు పోయబడెను.[I రాజులు 18 : 34]

7. బయలు ప్రవక్తలందరిని ఏలీయా ఏమి చేసెను ?

బయలు ప్రవక్తలను ఒక్కనినైనను తప్పించుకొని పోనీయక బయలు ప్రవక్తలను పట్టుకొనుడని సెలవియ్యగా జనులు వారిని పట్టుకొనిరి. ఏలీయా కీషోను వాగు దగ్గరకు వారిని కొనిపోయి, అక్కడ వారిని వధించెను. [I రాజులు 18 :40] .

**VII. <u>వివరించి జవాబులు వ్రాయుము</u>**

1. ఏ దేవుడు నిజమైన దేవుడని నిశ్చయించుటకు బయలు ప్రవక్తలతో ఏలీయా ఏర్పరచిన పందెము ఏమి? వివరించుము ?

ఏలీయా జనులను చూచి, యెహోవాకు ప్రవక్తలైనవారిలో నేను ఒక్కడనే శేషించియున్నాను. అయితే బయలునకు ప్రవక్తలు నాలుగు వందల ఏబదిమంది యున్నారు. మాకు రెండు యెడ్లను ఇయ్యుడి. వారు వాటిలో ఒకదానిని కోరుకొని దాని తునకలుగా చేసి క్రింద అగ్నియేమియు వేయకుండనే దానిని కట్టెలమీద ఉంచవలెను.

రెండవ యెద్దును నేను సిద్ధము చేసి, క్రింద అగ్నియేమియు వేయకుండనే దానిని కట్టెలమీద ఉంఛెదను. తరువాత మీరు మీ దేవత పేరుపెట్టి ప్రార్థన చేయుడి. నేనైతే యెహోవా నామమునుబట్టి ప్రార్థన చేయుదును. ఏ దేవుడు కట్టెలను తగులబెట్టుటచేత ప్రత్యుత్తరమిచ్చునో ఆయనే దేవుడని నిశ్చయించుదము అని చెప్పెను.[I రాజులు 18 :22-24]

2. అగ్నిచేత ప్రత్యుత్తరమిచ్చు దేవుడే దేవుడని ఏలీయా నిబంధన విధించినప్పుడు, బయలు ప్రవక్తలు ఏమి చేసిరి ?

బయలు ప్రవక్తలు తమకు ఇవ్వబడిన యెద్దును తీసుకొని సిద్ధము చేసి, ఉదయము మొదలుకొని మధ్యాహ్నము వరకు - బయలా, మా ప్రార్థన వినుమని బయలు పేరునుబట్టి ప్రార్థన చేసిరి గాని, ఒక్క మాటయైనను ప్రత్యుత్తర మిచ్చువాడెవ్వడును లేకపోగా.వారు తాము చేసిన బలిపీఠమునొద్ద గంతులువేయ మొదలుపెట్టిరి. మధ్యాహ్నము కాగా ఏలీయా - వాడు దేవుడై యున్నాడు పెద్దకేకలు వేయుడి. ఒకవేళ ధ్యానము చేయుచు న్నాడేమో, దూరమున నున్నాడేమో, ప్రయాణము చేయుచున్నాడేమో, వాడు నిద్రపోవు చున్నాడేమో, మీరు ఒకవేళ లేపవలసియున్నదేమో అని అపహాస్యము చేయగా, వారు మరి గట్టిగా కేకలువేయుచు రక్తము కారు మట్టుకు తమ మర్యాద చొప్పున కత్తులతోను శస్త్రములతోను తమ దేహములను కోసికొనుచు నుండిరి. అస్తమయ నైవేద్యము అర్పించు సమయము వరకు ప్రకటనము చేయుచు వచ్చిరిగాని, మాటయైనను ప్రత్యుత్తరమిచ్చు వాడెవడైనను లేకపోయెను. .[I రాజులు 18 :26-29]

3. కర్మెలు పర్వతమందు దహనబలి అర్పించుటకు ముందు ఏలీయా చేసిన ఆయత్త పనులు ఏవి ?

ఏలీయా, నా దగ్గరకు రండని జనులందరితో చెప్పగా, జనులందరు ఆయన దగ్గరకు వచ్చిరి. అతడు క్రింద పడద్రోయబడియున్న యెహోవా బలిపీఠమును బాగుచేసియెహోవా వాక్కు ప్రత్యక్షమై - నీ నామము ఇశ్రాయేలగునని వాగ్దానము నొందిన యాకోబు సంతతి గోత్రముల లెక్కచొప్పున పండ్రెండు రాళ్లను తీసికొని, ఆ రాళ్లచేత యెహోవా నామమున ఒక

బలిపీఠము కట్టించి, దాని చుట్టు రెండు మానికల గింజలు పట్టునంత లోతుగా కందక మొకటి త్రవ్వించెను.

కట్టెలను క్రమముగా పేర్చి, యెద్దును తునకలుగా కోసి ఆ కట్టెలమీద ఉంచి, జనులు చూచుచుండగా - మీరు నాలుగు తొట్ల నిండ నీళ్లు నింపి దహనబలి పశుమీదను కట్టెల మీదను పోయుడని చెప్పెను.

అదియైన తరువాత, రెండవమారు ఆ ప్రకారమే చేయుడని అతడు చెప్పగా, వారు రెండవ మారు ఆలాగు చేసిరి. మూడవమారు చేయుడనగా వారు మూడవమారును చేసిరి. ఆ నీళ్లు బలిపీఠము చుట్టును పొర్లిపారెను. మరియు అతడు కందకమును నీళ్లతో నింపెను. .[I రాజులు 18 :30-35]

4. కర్మెలు పర్వతములో దహనబలి సిద్ధపరచిన తరువాత, యెహోవా అగ్ని దానిపై దిగునట్లు ఏలీయా యెహోవాకు ఏ విధముగా ప్రార్థించెను ?

అస్తమయము నైవేద్యము అర్పించు సమయమున ప్రవక్తయగు ఏలీయా దగ్గరకు వచ్చి ఈలాగు ప్రార్థించెను. యెహోవా, అబ్రాహాము, ఇస్సాకు ఇశ్రాయేలీయుల దేవా, ఇశ్రాయేలీయుల మధ్య నీవు దేవుడవైయున్నావనియు, నేను నీ సేవకుడనై యున్నాన నియు, ఈ కార్యములన్నియు నీ సెలవుచేత చేసితిననియు ఈ దినమున కనుపరుచుము.

యెహోవా, నా ప్రార్థన ఆలకించుము. యెహోవావైన నీవు దేవుడవైయున్నా వనియు, నీవు వారి హృదయములను నీ తట్టుకు తిరుగజేయుదువనియు ఈ జనులకు తెలియునట్లుగా నా ప్రార్థన అంగీకరించుమని ప్రార్థించెను..[I రాజులు 18 :36-37]

5. షోమ్రోనులో ఘోరమైన క్షామము తొలగిపోవునట్లు యెహోవా పంపిన విస్తారమైన వర్షమును గురించి వ్రాయుము ?

షోమ్రోనులో ఘోరమైన క్షామము కలిగియుండగా, యెహోవా సెలవు ప్రకారము, ఏలీయా అహాబుతో, ఇశ్రాయేలువారినందరిని, బయలు దేవతల ప్రవక్తలు, అషేరా దేవి [దేవతా స్థంభముయొక్క] ప్రవక్తలను కర్మెలు పర్వతమునకు పిలువనంపుమని చెప్పెను.తరువాత , క్రింద పడద్రోయబడియున్న యెహోవా పీఠమును బాగుచేసి యెహోవాకు ప్రార్థించినప్పుడు., యెహోవా యొద్దనుణ్డి అగ్ని దిగి ధహనబలి పశువును దహించెను. దానిని చూచిన జనులందరును సాగిలఫడి యెహోవాయే దేవుడు, యెహోవాయే దేవుడు అని కేకలు వేసిరి.

అప్పుడు ఏలీయా బయలు ప్రవక్తలందరిని కీషోను వాగు దగ్గరకు కొనిపోయి అక్కడ వారిని వధించెను. తరువాత ఏలీయా కర్మెలు పర్వతముమీదికి పోయి నేలమీదపడి, ముఖము మోకాళ్ల మధ్య ఉంచుకొని ప్రార్థించెను. అప్పుడు యెహోవా దేశముపై మోపైన వాన కురిపించెను. .[I రాజులు 18 :2.19, 20, 30,37,43]

**IX.** **<u>నీతిబోధ</u> :- ఏలీయా జీవముగల దేవుని యందు విశ్వాసముంచి,ఆయన యొక్క ఆజ్ఞలకు విధేయుడైనందువలన అతని ప్రార్థనకు ప్రత్యుత్తరము దొరికెను. మనము దేవుని విశ్వసించి ఆయనయొక్క ఆజ్ఞలను గైకొనిన యెడల మన ప్రార్థనలన్నిటికిని జవాబులు పొందెదము.**

- - - - -

Standard - 7 పాఠము - 6

## అహాబు రాజు మరియు నాబోతు [I రాజులు 21: 1-26]

**I.** **<u>కంఠత వాక్యము</u> :**

**<u>కీర్తనలు 119 : 36,37</u> :-** లోభముతట్టు కాక నీ శాసనముతట్టు నా హృదయము త్రిప్పుము.వ్యర్థమైనవాటిని చూడకుండ నా కన్నులు త్రిప్పివేయుము. నీ మార్గములలో నడచుటకు నన్ను బ్రతికింపుము.

**II.** **<u>జతపరచుము</u> :**

| | | | |
|---|---|---|---|
| 1. | నాబోతు | - ద్రాక్షతోట | [I రాజులు 21:1] |
| 2. | నాబోతు | - యెజ్రెయేలు | [I రాజులు 21:1] |
| 3. | అహాబు | - షోమ్రోను రాజు | [I రాజులు 21:1] |
| 4. | అహాబు | - దుర్మార్గుడైన రాజు | [I రాజులు 21:25] |
| 5. | యెజెబెలు | - అహాబుయొక్క భార్య | [I రాజులు 21:5] |
| 6. | యెరోబాము | - నాబోతు కుమారుడు | [I రాజులు 21:22] |
| 7. | బయెషా | - అహీయా కుమారుడు | [I రాజులు 21:22] |

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u>** :

1. అహాము ________________ ఆనుకొని నాబోతుకు ఒక ద్రాక్షతోట యుండెను. [నగరునకు]

2. ఆహాము, _______________ యొక్క ద్రాక్షతోటను క్రయమునకిమ్మని అడిగెను.

[నాబోతు]

3. రాజు అడిగినను, నాబోతు నా ____________________ నీ కిచ్చుటకు నాకు ఎంత మాత్రము వల్లపడదనెను. [పిత్రార్జితము]

4. ________________ తనతో చెప్పినదానినిబట్టి అహాబు మూతి ముడుచుకొనినవాడై కోపముతో తన నగరుకు పోయెను [నాబోతు]

5. ________________ నాబోతుకు విరోధముగా అబద్ధసాక్ష్యము పలుకుటకు ____________ పనికిమాలిన మనుష్యులను సిద్ధపరచెను. [యెజెబెలు, ఇద్దరు]

6. పనికిమాలిన ఇద్దరు మనుష్యులు, నాబోతు _____________ , ____________ దూషించెనని సాక్ష్యము పలికిరి. [దేవుని, రాజును]

7. యెహోవా దృష్టికి కీడుచేయ తన్ను తాను అమ్ముకొనిన _____________ వంటివాడు ఎవ్వడును లేడు. [అహాబు]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :**

1. తన పిత్రార్జితము నీకు ఇవ్వను అని అహాబు రాజుతో చెప్పినది ఎవరు ?

   నాబోతు [I రాజులు 21:3]

2. యెజ్రెయేలీయుడైన నాబోతు ద్రాఖతోటను నేను నీకి ఇప్పించెదనని అహాబుతో చెప్పినదెవరు ?

   యెజెబెలు [I రాజులు 21:7]

3. నాబోతుకు విరోధముగా అబద్ధ సాక్ష్యము పలికిన పలికిమాలినవారు ఎంతమంది ?

   ఇద్దరు [I రాజులు 21:13]

4. యెహోవా దృష్టికి కీడుచేయ అహాబును ప్రేరేపించినదెవరు ?

   యెజెబెలు [I రాజులు 21:25]

5. యెహోవా దృష్టికి కీడుచేయ తన్ను తాను అమ్ముకొనిన ఇశ్రాయేలీయుల రాజు ఎవరు ?

   అహాబు [I రాజులు 21:25]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "నీ ద్రాక్షతోట నా నగరుకు ఆనుకొనియున్నది గనుక అది నాకు కూరతోట కిమ్ము" [I రాజులు 21:2] **ఎవరు** - అహాబు **ఎవరితో** - నాబోతుతో

2. "నా పిత్రార్జితము నీ కిచ్చుటకు నాకు ఎంతమాత్రమును వల్లపడదు" [I రాజులు 21:3]

   **ఎవరు** - నాబోతు **ఎవరితో** - అహాబుతో

3. "నీవు మూతి ముడుచుకొనినవాడపై భోజము చేయక యుండెదవేమి ? [I రాజులు 21:5]

   **ఎవరు** - యెజెబెలు **ఎవరితో** - అహాబుతో

4. [a] "ఇశ్రాయేలీయులులో నీ విప్పుడు రాజ్య పరిపాలనము చేయుటలేదా ?"

   [b] "లేచి భోజనము చేసి మనస్సులో సంతోషముగా ఉండుము"

   [c] "నేను యెజ్రెయేలీయుడైన నాబోతు ద్రాక్షతోట నీకిప్పించెదను" [I రాజులు 21:7]

   **ఎవరు** - యెజెబెలు **ఎవరితో** - అహాబుతో

5. {a] "నాబోతు సజీవుడు కాడు. అతడు చనిపోయెను"

   [b] "నీవు లేచి యెజ్రెయేలీయుడైన నాబోతు క్రయమునకు నీకియ్యనొల్లక పోయిన అతని ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనుము" [I రాజులు 21:15]

   **ఎవరు** - యెజెబెలు **ఎవరితో** - అహాబుతో

6. "నా పగవాడా, నీ చేతిలో నేను చిక్కుబడితినా?" [I రాజులు 21:20]

   **ఎవరు** - అహాబు **ఎవరితో** - ఏలీయాతో

7. "యెహోవా దృష్టికి కీడు చేయుటకు నిన్ను నీవే అమ్ముకొనియున్నావు గనుక నా చేతిలో నీవు చిక్కితివి" [I రాజులు 21:20]

   **ఎవరు** - ఏలీయా **ఎవరితో** - అహాబుతో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u> :**

1. నాబోతు ఎవరు ? అతనికి ఏమి కలిగియుండెను ?

   నాబోతు యెజ్రెయేలువాడు. అతనికి యెజ్రెయేలులో షోమ్రోను రాజైన అహాబుయొక్క నగరును ఆనుకొని ఒక ద్రాక్షతోట యుండెను. [I రాజులు 21:1]

2. అహాబు నాబోతుయొద్ద ఏమి కొనుటకు కోరెను ? ఎందుకు ?

   అహాబు నాబోతుయొద్ద ద్రాక్షతోటను కొనుటకు కోరెను. ఎందుకనగా, ఆ ద్రాక్షతోట అహాబు యొక్క నగరునకు ఆనుకొని యున్నందున దానిని కూరతోట కిమ్మమి అడిగెను. [I రాజులు 21:2].

3. అహాబు నాబోతుయొక్క ద్రాక్షతోటకు ప్రతిగా ఏమి ఇచ్చెదనని చెప్పెను ?

అహాబు ఆ ద్రాక్షతోటకు ప్రతిగా దానికంటె మంచి ద్రాక్షతోట నీ కిచ్చెదను లేదా, నీకు అనుకూలమైన యెడల దానిని క్రయమున కిమ్మని అడిగెను. [I రాజులు 21:2].

4. తన ద్రాక్షతోటను అడిగిన అహాబునకు నాబోతు చెప్పిన జవాబు ఏమి ?

నాబోతు అహాబుతో, నా పిత్రార్జితము నీ కిచ్చుటకు నాకు ఎంత మాత్రమును వల్లపడదని చెప్పెను. [I రాజులు 21:3]

5. అహాబు ఎందుకు కోపపడెను ?

తన పిత్రార్జితము నీ కియ్యనని నాబోతు తనతో చెప్పిన మాటను బట్టి అహాబు మూతి ముడుచుకొని కోపముతో వెళ్లెను. [I రాజులు 21:4]

6. నాబోతు తన ద్రాక్షతోటను ఇచ్చుటకు నిరాకరించినందున, అహాబు ఏ విధముగా ప్రవర్తించెను ?

అహాబు మూతి ముడుచుకొనినవాడై కోపముతో తన నగరునకు పోయి మంచము మీద పరుండి ఎవరితోను మాటలాడకయు భోజనము చేయకయుయుండెను. [I రాజులు 21:4]

7. యెజెబెలు రాజుతో ఎందుకు కోపముగా యున్నావు అని అడిగినప్పుడు, రాజుయొక్క జవాబు ఏమి ?

అహాబు రాజు యెజెబెలుతో, నీ ద్రాక్షతోటను క్రయమునకు నా కిమ్ము, లేక నీకు అనుకూలమైనయెడల దానికి మారుగా మరియొక ద్రాక్షతోట నీకిచ్చెదనని నాబోతుతో నేను చెప్పగా, అతడు నా ద్రాక్షతోట నీ కియ్యనని చెప్పెనని చెప్పెను. [I రాజులు 21:6] .

8. నాబోతు ద్రాక్షతోటను ఇచ్చుటకు నిరాకరించినందున కోపముతో ఉన్న అహాబును యెజెబెలు ఏ విధముగా ఓదార్చెను ?

యెజెబెలు రాజైన అహాబుతో, ఇశ్రాయేలీయులులో నీ విప్పుడు రాజ్య పరిపాలనము చేయుటలేదా? లేచి భోజనము చేసి మనస్సులో సంతోషముగా ఉండుము. నేను యెజ్రెయేలీ యుడైన నాబోతు ద్రాక్షతోట నీకిప్పించెదను అని అతనితో చెప్పెను [I రాజులు 21:7].

9. నాబోతు రాతి దెబ్బచేత మరణమాయెనని యెజెబెలు వినినప్పుడు, ఆమె ఏమి చేసెను ?

నాబోతు రాతి దెబ్బచేత మరణమాయెనని యెజెబెలు విని, నాబోతు సజీవుడు కాడు. అతడు చనిపోయెను. నీవు లేచి యెజ్రెయేలీయుడైన నాబోతు క్రయమునకు నీకియ్యనొల్లక పోయిన అతని ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనుమని అహాబుతో చెప్పెను. [I రాజులు 21:15] .

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము** :

1. అహాబు ఎటువంటి స్వభావములు కలవాడు ?

అహాబు ఒక దుర్మార్గుడైన రాజుగా యుండెను. తన భార్యయైన యెజెబెలు ప్రేరేపణచేత యెహోవా దృష్టికి కీడుచేయ తన్నుతాను అమ్ముకొనిన అహాబువంటి వాడు ఎవ్వడును లేడు. ఇశ్రాయేలీయుల యెదుట నిలువకుండ యెహోవా వెళ్లగొట్టిన అమోరీయుల ఆచారము రీతిగా విగ్రహములను పెట్టుకొని అతడు బహు హేయముగా ప్రవర్తించెను. [I రాజులు 21:25,26].

2. అహాబు నాబోతు యొక్క ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనబోయినప్పుడు అతనికి విరోధముగా ఏలీయాకు ప్రత్యక్షమైన యెహోవా వాక్కు ఏమి ?

అహాబు నాబోతు యొక్క ద్రాక్షతోటను స్వాధీనపరచుకొనబోయినప్పుడు, యెహోవా వాక్కు తిష్బీయుడైన ఏలీయాకు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చెను. నీవు లేచి షోమ్రోనులో నున్న ఇశ్రాయేలు రాజైన అహాబును ఎదుర్కొనుటకు బయలుదేరుము. అతడు నాబోతు యొక్క ద్రాక్షతోటలోయున్నాడు. అతడు దానిని స్వాధీనపరచుకొనబోయెను. నీవు అతనిని చూచి ఈలాగు ప్రకటించుము. యెహోవా సెలవిచ్చినదేమనగా - దీని స్వాధీనపరచుకొన వలెనని నీవు నాబోతును చంపితివిగదా, యెహోవా సెలవిచ్చిన దేమనగా - ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకునని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పుమని చెప్పెను.[I రాజు21:17-19]

**VIII. వివరించి జవాబులు వ్రాయుము** : .

1 నాబోతు చంపబడిన విధమును వ్రాయుము ?

నాబోతు తన ద్రాక్షతోటను ఇచ్చుటకు నిరాకరించినందున, యెజెబెలు అహాబు పేరట తాకీదు వ్రాయించి, అతని ముద్రతో ముద్రించి, ఆ తాకీదు నాబాలు నివాసము చేయుచున్న పట్టణపు పెద్దలకును, సామంతులకును పంపెను. ఆ తాకీదులో వ్రాయించినదేమనగా - ఉపవాస దినము జరుగవలెనని మీరు చాటించి, నాబోతును

జనుల యెదుట నిలువబెట్టి, నీవు దేవుని, రాజును దూషించితివని అతనిమీద సాక్ష్యము పలుకుటకు పనికిమాలిన ఇద్దరు మనుష్యులను సిద్ధపరచుడి. తీర్పు అయిన మీదట అతని బయటికి తీసికొనిపోయి రాళ్లతో చావగొట్టుడి. అని వ్రాసెను. పట్టణపు పెద్దలును పట్టణమందు నివసించు
సామంతులును యెజెబెలు తమకు పంపిన తాకీదు ప్రకారము జరిగించిరి.

ఉపవాస దినము చాటించి నాబోతును జనులయెదుట నిలువబెట్టిరి. అప్పుడు పనికిమాలిన ఇద్దరు మనుష్యులు సమాజములో ప్రవేశించి అతని యెదుట కూర్చుండి, నాబోతు దేవునిని రాజును దూషించెనని జనుల సమక్షమున నాబోతు మీద సాక్ష్యము పలుకగా వారు పట్టణము బయటికి తీసుకొనిపోయి రాళ్లతో చావగొట్టిరి. రాతి దెబ్బలచేత మరణమాయెనని యెజెబెలుకు వర్తమానము పంపిరి. [I రాజులు 21 : 8-14]

2. అహాబుమీదను యెజెబెలుమీదను ఏలీయా చెప్పిన దేవుని తీర్పు ఏమి ?

ఏలీయాకు యెహోవా వాక్కు ప్రత్యక్షమై అహాబును చూచి ఈలాగు సెలవిచ్చెను. నేను నీమీదికి అపాయము రప్పించెదను.నీ సంతతివారిని నాశనము చేతును. అల్పులేమి ఘనులేమి ఇశ్రాయేలువారిలో అహాబు పక్షమున ఎవరును లేకుండ పురుషులందరిని నిర్మూలము చేతును. ఇశ్రాయేలువారు పాపముచేయుటకు నీవు కారకుడవై నాకు కోపము పుట్టించితివి. గనుక నాబోతు కుమారుడైన యరోబాము కుటుంబమునకును, అహీయా కుమారుడైన బయెషా కుటుంబమునకును నేను చేసినట్లు నీ కుటుంబమునకు చేయుదునని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

యెజెబెలును గూర్చి యెహోవా సెలవిచ్చినదేమనగా - యెజ్రెయేలు ప్రాకారమునొద్ద కుక్కలు యెజెబెలును తినివేయును.పట్టణమందు చచ్చు అహాబు సంబందికులను కుక్కలు తినివేయును. బయటి భూములలో చచ్చువారిని ఆకాశ పక్షులు తినివేయును అని చెప్పెను. [I రాజులు 21 :21-24]

**IX. <u>నీతిబోధ</u> :- మనకు కలిగినవాటితో తృప్తిగలవారముగా యుండవలెను. మనము లోభత్వము గలవారముగా యుండకూడదు.**

- - - - -

Standars -7 పాఠము - 7

# ఏలీయా దుప్పటి ఎలీషామీద పడెను

[I రాజులు 19:19-21; II రాజులు 2:1-18; ప్రకటన 11:3,7,11,12]

**I.** **కంఠత వాక్యము** :

**I యోహాను 2:28 :-** కాబట్టి చిన్నపిల్లలారా, ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడయందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు మీరాయనయందు నిలిచి యుండుడి.

**I కొరింథీ. 1: 7,8 :-** గనుక ఏ కృపావరమునందును లోపము లేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షము కొరకు ఎదురుచూచుచున్నారు.

మన ప్రభువైన యేసుక్రీస్తు దినమందు మీరు నిరపరాధులై యుండునట్లు అంతము వరకు ఆయన మిమ్మును స్థిరపరచును.

**II.** **జతపరచుము** :

| | | | |
|---|---|---|---|
| 1. | ఏలీయా | - సుడిగాలి | [II రాజులు 2:1] |
| 2. | ఏలీయా | - దుప్పటి | [II రాజులు 2:8] |
| 3. | ఎలీషా | - షాపాతు కుమారుడు | [I రాజులు 19:19] |
| 4. | ఎలీషా | - పండ్రెండు అరకల యెడ్లు | [I రాజులు 19:19] |
| 5. | ఎలీషా | - ఏలీయాయొక్క సేవకుడు | [I రాజులు 19 :21] |
| 6. | ఎలీషా | - ఆత్మలో రెండుపాళ్లు | [II రాజులు 2:9] |
| 7. | కష్టతరమైనది | - ఆత్మలో రెండుపాళ్లు | [II రాజులు 2:10] |

**III.** **ఖాళీలను పూర్తిచేయుము** :

1. ఏలీయా ప్రవక్త_____________ అరకలచేత దుక్కి దున్నుచున్న ___________ ను చూచి తన దుప్పటి అతని మీద వేసెను. [పండ్రెండు, ఎలీషా]
2. ఏలీయా తన _________ని ఎలీషా మీద వేయగా అతడు అతని వెంబడి వెళ్లి ఉపచారము చేసెను. [దుప్పటి]
3. గిల్గాలునుండి ఏలీయాయు ఎలీషాయు _______________ వెళ్లిరి. [బేతేలు]
4 బేతేలునుండి ఏలీయ, ఎలీషాయు ______________ వెళ్లిరి. [యెరికో]
5. యెరికోనుండి ఏలీయా ఎలీషాయు ______________ వెళ్లిరి [యొర్దాను]

6. ఏలీయా తన ______________ తీసుకొని మడతపెట్టి నీటిని కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను. [దుప్పటి]

7. ____________ నీకు కలిగిన ఆత్మలో_________________ నా మీదికి వచ్చునట్లు దయచేయుమనెను. [ఎలీషా, రెండుపాళ్లు]

8. ఏలీయా _______________ చేత ఆకాశమునకు ఆరోహణమాయెను. [సుడిగాలి]

9. మరణమును రుచిచూడక పరలోకమునకు కొనిపోబడిన ఇద్దరులలో ఒకడు ____________మరియొకడు ____________ . [ఏలీయా, హానోకు]

10. .మరణమును రుచిచూడక పరలోకమునకు కొనిపోబడిన ____________ , ______________ ఏడు సంవత్సరముల శ్రమలకాలము మధ్యలో భూమికి తిరిగి వచ్చెదరు. [ఏలీయా. హానోకు]

11. శ్రమలకాలము మధ్యలో భూమికి తిరిగి వచ్చు _____________ , ______________ హతసాక్షులుగా మరణించి _________________________ యైన పిమ్మట వారు పునరుత్థానులగుదురు. [ఏలీయా, హానోకు, మూడు దినములున్నర]

IV. **<u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>** :

1. ఎలీషాయొక్క తండ్రి పేరేమి ?

   షాపాతు [I రాజులు 19:19]

2. పండ్రెండు అరకల చేత దుక్కి దున్నుచున్నదెవరు ?

   ఎలీషా [I రాజులు 19:19]

3. కాడి యెడ్లను వధించి వాటి మాంసమును గుర్తినాగలి చేత వంటచేసి జనులకు వడ్డించినవాడు ఎవడు ?

   ఎలీషా [I రాజులు 19 :21]

4. ఏలీయా, ఎలీషా యొర్దానుకు వెళ్లినప్పుడు, దూరమునుండి చూచుచున్న ప్రవక్తల శిష్యులు ఎంతమంది ?

   ఏబది మంది [II రాజులు 2:7]

5. ఏలీయా యొర్ధానును దాటుటకు ఉపయోగించినది ఏమి ?

   దుప్పటి [II రాజులు 2:8]

6. నీకు కలిగిన ఆత్మలో రెండు పాళ్లు  నా మీదికి వచ్చునట్లు దయచేయుము. అని అడిగినది ఎవరు ?

ఎలీషా   [II రాజులు 2:9]

7. సుడిగాలి చేత ఆకాశమునకు ఆరోహణమైనది ఎవరు ?

ఏలీయా   [II రాజులు 2::11]

8. ప్రవక్తల శిష్యులు పంపిన మనుష్యులు ఎన్ని దినములు ఏలీయాను వెదకిరి ?

మూడు దినములు  [II రాజులు 2::17]

9. మూడు దినములు ఏలీయాను వెదకిన బలవంతులు ఎంతమంది ?

ఏబది మంది  [II రాజులు 2::17]

10. మరణము రుచిచూడక పరలోకమునకు కొనిపోబడినవారు ఎవరు ?

ఏలీయా, హనోకు [సిలబస్]

11. ఏలీయా, హనోకు శ్రమలకాలము మధ్యలో భూమికి వచ్చి ఎన్ని దినములు ప్రవచింతురు ?

వెయ్యిన్ని రెండు వందల అరువది దినములు [1260 దినములు]  [ప్రకటన 11:3]

## V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1. "నేను పోయి నా తలిదండ్రులను ముద్దుపెట్టుకొని తిరిగి వచ్చి నిన్ను వెంబడించెదను"

[I రాజు19 :20]   **ఎవరు** - ఎలీషా   **ఎవరితో** - ఏలీయాతో

2. "పోయిరమ్ము నా వలన నీకు నిర్బంధము లేదని చెప్పెను."   [I రాజులు 19 :20]

**ఎవరు** - ఏలీయా   **ఎవరితో** - ఎలీషాతో

3. "నేను నీ యొద్దనుండి తీయబడక మునుపు నీ కొరకు నేనేమి చేయకోరుదువో దాని నడుగుము" [II రాజులు 2::9]  **ఎవరు** - ఏలీయా   **ఎవరితో** - ఎలీషాతో

4. "నీకు కలిగిన ఆత్మలో రెండుపాళ్లు నామీదికి వచ్చునట్లు దయచేయుము" [II రాజులు 2::9]

**ఎవరు** - ఎలీషా   **ఎవరితో** - ఏలీయాతో

5. "నీవు అడిగినది కష్టతరముగా నున్నది"   [II రాజులు 2::10]

**ఎవరు** - ఏలీయా   **ఎవరితో** - ఎలీషాతో

6. "నేను నీకు కనబడిన యెడల ఆ ప్రకారము నీకు లభించును, కనబడని యెడల అది కాక పోవును"  [II రాజులు 2::10]  **ఎవరు** - ఏలీయా   **ఎవరితో** - ఎలీషాతో

7. "నా తండ్రీ, నా తండ్రీ, ఇశ్రాయేలువారికి రధమును రౌతులును నీవే" [II రాజులు 2::12]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - ఏలీయాను గూర్చి విలాపించిన మాటలు

8. "ఏలీయా ఆత్మ ఎలీషామీద నిలిచియున్నది" [II రాజులు 2::15]

**ఎవరు** - యెరికో దగ్గరనుండి కనిపెట్టుచుండిన ప్రవక్తల శిష్యులు **ఎవరితో** - తమలో చెప్పుకొనిరి

9. [a] "ఇదిగో నీ దాసులమైన మా యొద్ద ఏబదిమంది బలముగలవారున్నారు"

[b] "మా మీద దయయుంచి నీ గురువును వెదకుటకు వారిని పోనిమ్ము"

[c] "యెహోవా ఆత్మ అతనిని ఎత్తి ఒక పర్వతముమీదనైనను లోయయందైనను వేసియుండునేమో" [II రాజులు 2::16]

**ఎవరు** - యెరికో దగ్గరనున్న ప్రవక్తల శిష్యులు **ఎవరితో** - ఎలీషాతో

10. "ఎవరిని పంపవద్దనెను" [II రాజులు 2::16]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - యెరికో దగ్గరనున్న ప్రవక్తల శిష్యులతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. ఎలీషా ఎన్ని అరకల యెడ్లచేత దుక్కి దున్ను చుండెను ? అతని మీద దుప్పటి వేసినది ఎవరు ?

ఎలీషా పండ్రెండు అరకల యెడ్లచేత దుక్కి దున్ను చుండెను. ఏలీయా అతనిమీద దుప్పటి వేసెను. [I రాజులు 19:19]

2. ఏలీయా తన దుప్పటిని ఎలీషా మీద వేసినప్పుడు అతడు ఏమి చేయుచుండెను ?

ఎలీషా తన ముందరనున్న పండ్రెండు అరకల ఎడ్లచేత దుక్కి దున్నించుచు పండ్రెండవ అరక తాను తోలుచుండెను. ఏలీయా అతని చేరబోయి తన దుప్పటి అతనిమీద వేసెను. [I రాజులు 19:19]

3. ఏలీయా తన దుప్పటి అతనిమీద వేసినప్పుడు, ఎలీషా ఆయనకు ఏమని మనవి చేసెను ?

ఎలీషా, యెడ్లను విడిచి ఏలీయా వెంట పరుగెత్తి - నేను పోయి నా తలిదండ్రులను ముద్దుపెట్టుకొని తిరిగి వచ్చి నిన్ను వెంబడించెదనని చెప్పి అతనిని సెలవడుగగా, అతడు , పోయి రమ్ము, నా వలన నీకు నిర్బంధము లేదని చెప్పెను.[I రాజులు 19:20]

4. ఏలీయాయు ఎలీషాయు కూడి గిల్గాలుకు వెళ్లుచుండగా ఎలీషాతో ఏలీయా చెప్పినదేమి ? దానికి ఎలీషాయొక్క ప్రత్యుత్తర మేమి ?

ఏలీయా ఎలీషాతో, యెహోవా నన్ను బేతేలునకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి ఇక్కడ నుండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవము తోడు నీ జీవముతోడు నేను నిన్ను విడువననెను.[II రాజులు 2:2]

5. బేతేలులోయున్న ప్రవక్త శిష్యులు ఎలీషాతో ఏమని చెప్పిరి ? దానికి ఎలీషాయొక్క జవాబు ఏమి ?

బేతేలులోయున్న ప్రవక్త శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి, నేడు యెహోవా నీ యొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీ వెరుగుదువా అని ఎలీషాతో అడుగగా, అతడు నేనెరుగుదును. మీరు ఊరకుండుడనెను. [II రాజులు 2:3]

6. ఏలీయా ఎలీషాయు బేతేలునుండి యెరికోకు వెళ్లునప్పుడు, ఏలీయా ఎలీషాతో ఏమి చెప్పెను ? దానికి ఎలీషాయుక్క ప్రత్యుత్తర మేమి ?

ఏలీయా ఎలీషాతో, యెహోవా నన్ను యెరికోకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి ఇక్కడ నుండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవము తోడు నీ జీవముతోడు నేను నిన్ను విడువననెను. [II రాజులు 2::4]

7. యెరికోలోయున్న ప్రవక్తల శిష్యులు ఎలీషాతో ఏమని చెప్పిరి ? దానికి ఎలీషాయెక్క జవాబు ఏమి ?

యెరికోలోయున్న ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి, నేడు యెహోవా నీ యొద్దనుండి నీ గురువును పరమునకు తీసికొని పోవునని నీ వెరుగుదువా అని ఎలీషాతో అడుగగా, అతడు నేనెరుగుదును. మీరు ఊరకుండుడనెను. [II రాజులు 2::5]

8. ఏలీయా ఎలీషాయు యెరికోనుండి యోర్ధానుకు వెళ్లునప్పుడు ఏలీయా ఎలీషాతో ఏమి చెప్పెను ? దానికి ఎలీషాయుక్క ప్రత్యుత్తర మేమి ?

ఏలీయా ఎలీషాతో, యెహోవా నన్ను యోర్ధానుకు పొమ్మని సెలవిచ్చియున్నాడు గనుక నీవు దయచేసి ఇక్కడ నుండుమని ఎలీషాతో అనగా అతడు యెహోవా జీవము తోడు నీ జీవముతోడు నేను నిన్ను విడువననెను. [II రాజులు 2::5]

9. ఎలీషా ఏలీయాను వెంబడించిన స్థలములు ఏవి ?

గిల్గాలునుండి బేతేలుకు, బేతేలునుండి యెరికోకు, యెరికోనుండి యోర్ధానుకు ఎలీషా ఏలీయాను వెంబడించెను.

10. ఏలీయాయు ఎలీషాయు యోర్ధానును ఏవిధముగా దాటిరి ?

ఏలీయా ఎలీషా యొర్దాను నది దగ్గర నిలిచిరి. అంతట ఏలీయా తన దుప్పటి తీసుకొని  మడతపెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడిపోయెను గనుక వారిద్దరు పొడినేలమీద దాటిపోయిరి. [II రాజులు 2::8]

11. యోర్ధానును దాటిన తరువాత  ఏలీయా ఎలీషాతో ఏమి చెప్పెను ?

యోర్ధానును దాటిన తరువాత ఏలీయా ఎలీషాతో - నేను నీయొద్దనుండి తీయబడ కమునుపు నీ కొరకు నేనేమి చేయగోరుదువో దాని నడుగుమని చెప్పెను.  [II రాజులు 2:9]

12. ఎలీషా ఏలీయాయొద్ద అడిగిన కష్టతరమైన కార్యము ఏది ?

ఎలీషా ఏలీయాతో "నీకు కలిగిన ఆత్మలో రెండు పాళ్లు నామీదికి వచ్చునట్లు దయచేయుమనెను. [II రాజులు 2::9]

13. ఏలీయా ఎత్తబడుటకు ముందు, ఎలీషాయొక్క కోరిక ఏమి ? దానికి ఏలీయా ఎలీషాతో చేసిన ఒప్పందమేమి ?

ఏలీయా ఎత్తబడుటకు ముందు, ఎలీషా ఏలీయాతో "నీకు కలిగిన ఆత్మలో రెండు పాళ్లు నామీదికి  వచ్చునట్లు దయచేయుమనెను. అందుకు ఏలీయా, నీ యొద్దనుండి తీయబడునప్పుడు నేను నీకు కనబడినయెడల ఆ ప్రకారము నీకు లభించును. కనబడనియెడల కాకపోవునని చెప్పెను. [II రాజు 2:9,10]

14. ఏలీయా ఏవిధముగా ఆకాశమునకు ఆరోహణమాయెను ?

ఏలీయా, ఎలీషా వెళ్లుచు మాటలాడుచుండగా, ఇదిగో అగ్ని రథమును అగ్ని గుర్రములును కనబడి వీరిద్దరిని వేరుచేసెను. అప్పుడు ఏలీయా సుడిగాలిచేత ఆకాశమునకు ఆరోహణమాయెను. [II రాజు 2:11]

15. ఏలీయా ఆకాశమునకు ఆరోహణమైనప్పుడు ఎలీషా ఏ విధముగా విలాపించెను ?

ఏలీయా ఆకాశమునకు ఆరోహణమైనప్పుడు ఎలీషా  "నా తండ్రీ, నా తండ్రీ ఇశ్రాయేలువారికి రథమును రౌతులును నీవే" అని విలాపించెను.  [II రాజులు 2::12]

16. ఏలీయా ఆకాశమునకు ఆరోహణమైన తరువాత, ఎలీషా ఎవిధముగా యోర్ధానును దాటెను ?

ఏలీయా ఆకాశమునకు ఆరోహణమైన తరువాత, ఏలీయా దుప్పటి క్రింద పడగా, అతడు దానిని తీసుకొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచి, దుప్పటిని పట్టుకొని నీటి మీద కొట్టి - ఏలీయాయొక్క దేవుడైన యెహోవా ఎక్కడ  ఉన్నావనెను. అతడు ఆ దుప్పటితో

నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయినందున ఎలీషా అవతలి యొడ్డునకు నడచి పోయెను. [II రాజులు 2::13,14]

17. యెరికోలోయున్న ప్రవక్తల శిష్యులు ఎలీషాను చూచినప్పుడు ఏమి చేసిరి ?

ఏలీయా ఆత్మ ఎలీషామీద నిలిచియున్నదని చెప్పుకొని, అతని ఎదుర్కొనబోయి అతనికి సాష్టాంగనమస్కారము చేసిరి.. [II రాజులు 2::15]

18. మరణమును రుచిచూడక పరలోకమునకు కొనిపోబడిన ఇద్దరు ఎవరు ? వారు ఎప్పుడు భూమికి తిరిగి వచ్చెదరు ?

ఏలీయా, హానోకు మరణమును రుచిచూడక పరలోకమునకు కొనిపోబడినవారు. ఈ ఇద్దరు ఏడు సంవత్సరముల శ్రమల కాలము మధ్యలో. భూమికి తిరిగి వచ్చెదరు. [సిలబస్]

19. ఏలీయా, హానోకు భూమికి తిరిగి వచ్చి ఏమి చేయుదురు ?

ఏలీయా, హానోకు శ్రమల కాలము మధ్యలో. భూమికి తిరిగి వచ్చి, వారు గోనెపట్ట ధరించుకొని, వెయ్యిన్ని రెండు వందల అరువది [1260] దినములు ప్రవచింతురు. వారు యెహోవాకు సాక్షులుగా ఉందురు. [ప్రకటన 11:3].

20. ఏలీయా, హానోకు తమ సాక్ష్యము చెప్పుట ముగించినప్పుడు వారికి ఏమి సంభవించును ?

ఏలీయా, హానోకు తమ సాక్ష్యము చెప్పుట ముగించగానే అగాధములోనుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధముచేసి జయించి వారిని చంపును, [ప్రకటన 11:7]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము :**

1. ఏలీయా తన దుప్పటిని ఎలీషామీద వెసినప్పుడు అతడు ఏమి చేసెను ?

ఏలీయా తన దుప్పటి ఎలీషామీద వేయగా ఎలీషా యెడ్లను విడిచి ఏలీయా వెంట పరుగెత్తి - నేను పోయి నా తలిదండ్రులను ముద్దుపెట్టుకొని తిరిగి వచ్చి నిన్ను వెంబడిం చెదనని చెప్పి అతనిని సెలవడుగగా, అతడు , పోయి రమ్ము, నా వలన నీకు నిర్బంధము లేదని చెప్పెను.

ఎలీషా, ఏలీయాను విడిచి వెళ్లి, కాడి యెడ్లను వధించి వాటి మాంసమును గుర్తి నాగలి చేత వంటచేసి జనులకు వడ్డించిచెను. వారు భోజనము చేసిన తరువాత అతడు లేచి ఏలీయా వెంబడి వెళ్లి అతనికి ఉపచారము చేయుచుండెను. [I రాజులు 19:20,21]

2. హానోకు ఏలీయా హతసాక్షులుగా మరణించిన తరువాత ఏమి సంభవించును ?

[i] మూడు దినములన్నరయైన పిమ్మట దేవుని యొద్దనుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించి పాదములు ఊనినిలుతురు.

[ii] వారిని చూచినవారికి మిగుల భయము కలుగును.

[iii] ఇక్కడికి ఎక్కి రండని పరలోకమునుండి గొప్ప స్వరము వారితో చెప్పుట వారు విని, మేఘరూఢులై పరలోకమునకు ఆరోహణమగుదురు.

[iv] వారి శత్రువులు వారిని చూచెదరు [ప్రకటన 11:11,12]

**VIII. వివరించి జవాబులు వ్రాయుము :**

1. ఏలీయాను వెదకుటను గూర్చి ప్రవక్తల శిష్యులు ఎలీషాతో ఏమి చెప్పిరి ? దానికి ఎలీషాయొక్క జవాబు ఏమి ?

ప్రవక్తల శిష్యులు ఎలీషాను చూచి, ఇదిగో నీ దాసులమైన మా యొద్ద ఏబదిమంది బలముగలవారున్నారు. మా మీద దయయుంచి నీ గురువును వెదకుటకు వారిని పోనిమ్ము.యెహోవా ఆత్మ అతనిని ఎత్తి ఒక పర్వతముమీదనైనను లోయయందైనను వేసియుండునేమో అని మనవి చేసిరి. అందుకు ఎలీషా ఎవనిని పంపవద్దనెను. అతడు ఒప్పవలసినంత బలవంతము చేసి వారతనిని బతిమాలగా అతడు పంపుడని సెలవిచ్చెను, గనుక వారు ఏబది మందిని పంపిరి.

వీరు వెళ్లి మూడు దినములు వెదకినను అతడు వారికి కనబడక పోయెను. వారు యెరికో పట్టణమందు ఆగియున్న ఎలీషా యొద్దకు తిరిగి రాగా అతడు వెళ్లవద్దని నేను మీతో చెప్పలేదా అని వారితో అనెను. [II రాజులు 2:16-18]

2. మరణమును రుచిచూడక పరలోకమునకు కొనిపోబడిన హానోకు ఏలీయాయు ఎప్పుడు ? ఏ విధముగా మరణించెదరు ? వారు ఏ విధముగా పునరుత్థానులగుదురు ?

హానోకు ఏలీయా ఏడు సంవత్సరముల శ్రమల కాలము మధ్యలో. భూమికి తిరిగి వచ్చి, యెహోవాకు సాక్షులుగా ఉండి, గోనెపట్ట ధరించుకొని, వెయ్యిన్ని రెండు వందల అరువది [1260] దినములు ప్రవచింతురు. వారు యెహోవాకు సాక్షులుగా ఉందురు. వారు తమ సాక్ష్యముచెప్పుట ముగించగానే అగాధములోనుండి వచ్చు క్రూరమృగము వారితో యుద్ధముచేసి జయించి వారిని చంపును,

మూడు దినములన్నరయైన పిమ్మట దేవుని యొద్దనుండి జీవాత్మ వచ్చి వారిలో ప్రవేశించి పాదములు ఊని నిలుతురు.వారిని చూచినవారికి మిగుల భయము కలుగును.

ఇక్కడికి ఎక్కి రండని పరలోకమునుండి గొప్ప స్వరము వారితో చెప్పుట వారు విని, మేఘ రూడులై పరలోకమునకు ఆరోహణమగుదురు.వారి శత్రువులు వారిని చూచెదరు [ప్రకటన 11:11,12]

IX. **<u>నీతిబోధ</u> :- ఏలీయా చేసిన పరిచర్యను ఎలీషా కొనసాగించుటకు ఏలీయా తన దుప్పటి ఎలీషామీద వేసెను. అయితే, ఎలీషా ఎలీయాయొక్క స్థానమును పూర్తిచేయుటలో మాత్రమే తృప్తిపొందలేదు. ఏలీయాకు కలిగిన ఆత్మలో రెండు పాళ్లు తనకు కావలెనని అతడు అడిగెను. ఈ కడవరి దినములలోనున్న మనము కూడ గొప్ప అభిషేకమును వాంచించవలెను.**

- - - - -

Stanadard - 7 పాఠము - 8

## షూనేమీయురాలు [II రాజులు 4:8-37]

I. **<u>కంఠత వాక్యము</u> :**

**<u>హెబ్రీయులకు. 6:10</u>:-** మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి యింకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు, దేవుడు అన్యాయస్థుడు కాడు.

II. **<u>జతపరచుము</u>** :

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ఎలీషా | - భక్తిగల దైవజనుడు | | [II రాజులు 4:9] |
| 2. | ఎలీషా | - భక్తిగలవాడు [పరిశుద్ధుడు] | | [II రాజులు 4:9] |
| 3. | ఎలీషా | - ప్రవక్త | | [II రాజులు 9:1] |
| 4. | కర్మెలు | - పర్వతము | | [II రాజులు 4:25] |
| 5. | గేహాజీ | - ఎలీషాయొక్క దాసుడు | | [II రాజులు 4:12] |
| 6. | షూనేము | - పట్టణము | | [II రాజులు 4::8] |
| 7. | షూనేమీయురాలు | - ఘనురాలైన ఒక స్త్రీ | | [II రాజులు 4::8] |
| 8. | షూనేమీయురాలుయొక్క కుమారుడు - తలనొప్పి | | | [II రాజులు 4::18] |

III. **<u>ఖాళీలను పూర్తిచేయుము</u>** :

1. ఎలీషా షూనేము పట్టణమునకు పోగా అచ్చట ______________________________ భోజనమునకు రమ్మని అతనిని బలవంతము చేసెను. [ఘనురాలైన ఒక స్త్రీ]

2. _________________ ఎలీషా బసచేయుటకు ఒక చిన్న గది కట్టించెను.
[షూనేమీయురాలు]

3. ఎలీషా తన దాసుడైన _____________ని పిలిచి, ఈ షూనేమీయురాలిని పిలువమని చెప్పెను. [గెహాజీ]

4. తన కుమారుడు మరణించినప్పుడు షూనేమీయురాలు ____________ పర్వతమందున్న ఆ దైవజనుని యొద్దకు వచ్చెను. [కర్మెలు]

5. ఎలీషా, _______________________ దూరమునుండి వచ్చుటచూచి, ఆమె ఇంటివారియొక్క క్షేమసమాచారమును అడుగుమని తన దాసుడైన ______________ని పంపెను. [షూనేమీయురాలు, గెహాజీ]

6. ఎలీషా తన _______________ ఆ మాలుని ముఖముమీద పెట్టమని గహాజీని పంపెను. అయితే, అది ఎటువంటి ____________________జరిగించలేదు. [దండమును, అద్భుతమును]

7. షూనేమీయురాలి బిడ్డ ____________________ తుమ్మి కండ్లు తెరచెను. [యేడు మారులు]

8. మనము ____________________ పరిచర్య చేయునప్పుడు_____________ పరిచర్య చేయుచున్నాము. [పరిశుద్ధులకు, దేవునికి]

9. పరిశుద్దులు మన శోధన సమయమందు మనకొరకు ___________________ చేసి మనకు సహాయము చేయుదురు. [విజ్ఞాపన]

**IV. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>:**

1. ఎలీషా కొరకు ఒక చిన్న గది కట్టించినది ఎవరు ?
   షూనేమీయురాలు [II రాజులు 4:10]

2. షూనేమీయురాలికి ఎటువంటి అవసరతను గేహాజీ మూలముగా ఎలీషా తెలుసుకొనెను ?
   కుమారుడు లేడు [II రాజులు 4:14]

3. ఎలీషాను శ్రద్ధా భక్తులతో ఉపచరించినది ఎవరు ?
   షునేమీయురాలు [II రాజులు 4:13]

4. షూనేమీయురాలు, తన బిడ్డ మరణించిన తరువాత దైవజనుని చూచుటకు ఎచ్చటికి వెళ్లెను ?

కర్మెలు పర్వతమునకు [II రాజులు 4:25]

5. షూనేమిరాలుయొక్క బిడ్డ మరణించిన సంగతి ఎలీషాకు మరుగు చేసినది ఎవరు ?

యెహోవా [II రాజులు 4:27]

6. షూనేమిరాలుయొక్క బిడ్డ ఎన్ని మారులు తుమ్మి కండ్లు తెరచెను ?

యేడు మారులు [II రాజులు 4:35]

7. షూనేమిరాలుయొక్క బిడ్డను సజీవముగా లేపినది ఎవరు ?

ఎలీషా [II రాజులు 4:35]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "మన యొద్దకు వచ్చుచు పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును"

[II రాజులు 4:9] **ఎవరు** - షునేమీయురాలు **ఎవరితో** - తన పెనిమిటితో

2. {a] "నీవు ఇంత శ్రద్ధాభక్తులు మాయందు కనుపరచితివి నీకు నేనేమి చేయవలెను ?"

[b]"రాజుతోనైనను, సైన్యాధిపతితోనైనను నిన్ను గూర్చి మాటలాడవలెనని కోరుచున్నావా

?"

[II రాజులు 4:13]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - గేహాజీతో చెప్పి షూనేమీయురాలితో అడుగమని చెప్పిన మాటలు

3. "నేను నా స్వజనులలో కాపురమున్నాను" [II రాజులు 4:13]

**ఎవరు** - షూనేమీయురాలు **ఎవరితో** - ఎలీషాకు చెప్పమని గెహాజీతో చెప్పెను.

4. "ఆమెకు కుమారుడు లేడు మరియు ఆమె పెనిమిటి ముసలివాడు" [II రాజులు 4:14]

**ఎవరు** - గేహాజీ **ఎవరితో** - ఎలీషాతో

5. "మరుసటియేట ఈ ఋతువున నీ కౌగిటిలో కుమారుడుండుననెను" [II రాజులు 4:16]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - షూనేమీయురాలితో

6. "దైవజనుడవైన నా యేలినవాడా, ఆలాగు పలుకవద్దు. నీ దాసురాలైన నాతో అబద్ధ మాడవద్దనెను" [II రాజులు 4:16] **ఎవరు** - షూనేమీయురాలు **ఎవరితో** - ఎలీషాతో

7. "నా తల పోయెనే, నా తల పోయెనే" [II రాజులు 4:18]

**ఎవరు** - షూనేమీయురాలి కుమారుడు **ఎవరితో** - తన తండ్రితో

8. [a] "ఆమె బహు వ్యాకులముగా యున్నది"

[b] "యెహోవా ఆ సంగతి నాకు తెలియజేయక నాకు మరుగు చేసెను. ఆమె జోలికి పోవద్దు" [II రాజులు 4:27]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - గేహాజీతో

9. "నా దండమును ఆ బాలుని ముఖముమీద పెట్టుము" [II రాజులు 4:29]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - గేహాజీతో

10. "యెహోవా జీవముతోడు, నీ జీవముతోడు నిన్ను నేను విడువను" [II రాజులు 4:30]

**ఎవరు** - షూనేమీయురాలు **ఎవరితో** - ఎలీషాతో

11. "నీ కుమారుని ఎత్తుకొనుము" [II రాజులు 4:36]

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - షూనేమీయురాలితో

**VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :**

1. షూనేములో ఎలీషాకు ఉపచారము చేసినది ఎవరు ? ఆమె ఎలీషాను గురించి తన పెనిమిటితో చెప్పిన సాక్ష్యమేమి ?

ఎలీషా షూనేముకు వచ్చినప్పుడెల్ల అచ్చటయున్న ఘనురాలైన ఒక స్త్రీ అతనికి ఉపచారము చేయుచుండెను. ఆమె తన పెనిమిటితో మనయొద్దకు వచ్చుచు పోవుచున్న వాడు భక్తిగల దైవజనుడు అని సాక్ష్యము పలికెను. [II రాజులు 4:8,9]

2. ఎలీషా, షూనేమీయురాలికి నేనేమి చేయవలెనని అడిగినప్పుడు, ఆమె చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

షూనేమీయురాలు, నేను నా స్వజనులలో కాపురమున్నాననెను. [II రాజులు 4:13]

3. ఎలీషా గేహాజీతో, [ఆమె] షూనేమీయురాలుకు నేనేమి చేయగోరుచున్నదని అడిగినప్పుడు, గేహాజీ ఏమి చెప్పెను ?

గేహాజీ, ఆమెకు కుమారుడు లేడు. ఆమె పెనిమిటి ముసలివాడని ఎలీషాతో చెప్పెను. [II రాజు 4:14]

4 షూనేమీయురాలుకు బిడ్డలేదు అని తెలుసుకొనిన ఎలీషా ఏమి చేసెను ?

ఎలీషా గెహాజీతో, షూనేమీయురాలిని పిలువమని చెప్పెను. ఆమె వచ్చి ద్వారమందు నిలువగా, ఎలీషా, మరుసటి యేట ఈ ఋతువున నీ కౌగిట కుమారుడుం డుననెను [II రాజులు 4:16].

5. ఎలీషా, షూనేమీయురాలిను ఆశీర్వదించి మరుసటి యేట ఈ ఋతువున నీ కౌగిట కుమారుడుండునని చెప్పినప్పుడు, ఆమె చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

షూనేమీయురాలు ఎలీషాతో దైవజనుడవైన నా యేలినవాడా, ఆలాగు అనవద్దు. నీ దాసురాలనైన నాతో అబద్దమాడవద్దనెను [II రాజులు 4:16].

6. షూనేమీయురాలి ఇంటివారిపై, ఎలీషాకున్న అక్కరను ఏవిధముగా గ్రహించవచ్చును ?

షూనేమీయురాలిని దూరమునుండి చూచిన ఎలీషా, తన దాసుడైన గేహాజీతో, అదిగో ఆ షూనేమీయురాలు. నీవు ఆమెను ఎదుర్కొనుటకై పరుగున పోయి - నీవును నీ పెనిమిటియు నీ బిడ్డయు సుఖముగా ఉన్నారా అని అడుగుమని చెప్పెను. దీనిని బట్టి షూనేమీయురాలి ఇంటివారిపై, ఎలీషాకున్న అక్కరను గ్రహించగలము [II రాజులు 4:26].

7. షూనేమీయురాలు తన దుఃఖమును ఏ విధముగా ఎలీషాకు బయల్పరచెను ?

షూనేమీయురాలు కొండమీదనున్న దైవజనుని యొద్దకు వచ్చి అతని కాళ్లు పట్టుకొని, కుమారుడు కావలెనని నేను నా యేలినవాడనైన నిన్ను అడిగితినా? నన్ను భ్రమపెట్టవద్దని నేను చెప్పలేదా అనెను. [II రాజులు 4:27,28]

8. ఎలీషా మరణించిన షూనేమీయురాలి బిడ్డను ప్రాణముతో లేపి వానిని తీసుకొనిపొమ్మని షూనేమీయురాలితో చెప్పినప్పుడు ఆమె ఏమి చేసెను ?

షూనేమీయురాలు లోపలికి వచ్చి అతని కాళ్లమీద సాష్టాంగపడి, లేచి తన కుమారుని ఎత్తుకొనిపోయెను. [II రాజులు 4:37].

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. షూనేమీయురాలు ఎలీషాకు ఏ విధముగా ఉపచారము చేసెను ?

ఒక దినమందు ఎలీషా షూనేము పట్టణమునకు పోగా అచ్చట ఘనురాలైన ఒక స్త్రీ భోజనమునకు రమ్మని అతని బలవంతము చేసెను. గనుక అతడు ఆ మార్గమున వచ్చిన ప్పుడెల్ల ఆ యింట భోజనము చేయుచు వచ్చెను. కాగా ఆమె తన పెనిమిటిని చూచి, మనయొద్దకు వచ్చుచు పోవుచున్నవాడు భక్తిగల దైవజనుడని నేనెరుగుదును. కావున మనము అతనికి గోడమీద ఒక చిన్న గది కట్టించి, అందులో అతని కొరకు మంచము, బల్ల, పీట, దీపస్థంభము నుంచుదుము. అతడు మనయొద్దకు వచ్చినప్పుడెల్ల అందులో బస చేయవచ్చునని చెప్పెను. ఈవిధముగా షూనేమీయురాలు ఎలీషాకు ఉపచారము చేసెను. [II రాజులు 4:8-10]

2. ఎలీషా షూనేమీయురాలి అవసరతలను ఏ విధముగా తెలిసికొనెను ?

ఎలీషా గేహాజీని పిలిచి, షూనేమీయురాలిని పిలువమనగా వాడు ఆమెను పిలిచెను. ఆమె వచ్చి అతని ముందర నిలిచినప్పుడు, ఎలీషా, నీవు ఇంత శ్రద్ధాభక్తులు మాయందు కనుపరచితివి నీకు నేనేమి చేయవలెను ? రాజుతోనైనను, సైన్యాధిపతితోనైనను నిన్ను గూర్చి మాటలాడవలెనని కోరుచున్నావా  అని అడుగుమని గేహాజీతో చెప్పగా వాడు ఆ ప్రకారము ఆమెతో అనెను. అందుకు ఆమె "నేను నా స్వజనులలో కాపురమున్నాననెను". ఆమె అవసరత ఏమని గేహాజీని అడగగా, ఆమెకు కుమారుడు లేడు. ఆమె పెనిమిటి ముసలివాడని అతనితో చెప్పెను. ఈ విధముగా షూనేమీయురాలి అవసరతలను తెలుసుకొనెను.[II రాజులు 4:12-14]

3. షూనేమీయురాలియొక్క కుమారుడు ఏ విధముగా చనిపోయెను ?

షూనేమీయురాలియొక్క కుమారుడు కోతకోయువారియొద్దనున్న తన తండ్రి దగ్గరకు పోయి అక్కడ ఉండగా, అతడు నా తలపోయెనే, నా తలపోయెనే అని తన తండ్రితో చెప్పెను. అతడు వానిని ఎత్తుకొని తల్లియొద్దకు తీసుకుపొమ్మని పనివారిలో ఒకనికి చెప్పగా, వాడు ఆ బాలుని ఎత్తుకొని వాని తల్లియొద్దకు తీసుకొనిపోయెను. పిల్లవాడు మధ్యాహ్నమువరకు తల్లితొడమీద పండుకొనియుండి చనిపోయెను.  .[II రాజులు 4:18-20]

4. ఎలీషా, షూనేమీయురాలియొక్క  మరణించిన బిడ్డకు ఏమి చేయవలెనని గేహాజీతో చెప్పి పంపెను ? అప్పుడు ఏమి సంభవించెను ?

ఎలీషా గేహాజీని చూచి, నీ నడుము భిగించుకొని నా దండమును చేత పట్టుకొని పొమ్ము. ఎవరైనను నీకు ఎదురుపడిన యెడల వారికి నమస్కరింపవద్దు. ఎవరైనను నీకు నమస్కరించిన యెడల  వారికి ప్రతి మర్యాద చేయవద్దు. అక్కడికి పోయి నా దండమును ఆ బాలుని ముఖముమీద పెట్టుమని గేహాజీకి ఆజ్ఞ ఇచ్చి పంపెను. గేహాజీ పోయి బాలుని ముఖముమీద ఆ దండమును పెట్టెను. గాని ఏ శబ్దను రాకపోయెను. ఏమియువినవచ్చినట్టు కనబడలేదు గనుక  వాడు ఎలీషాను ఎదుర్కొన వచ్చి బాలుడు మేలుకొనలేదని చెప్పెను. .[II రాజులు 4:29,30]

**VIII. <u>వివరించి జవాబులు వ్రాయుము</u> :**

1. షూనేమీయురాలు తన బిడ్డ మరణించిన వెంటనే ఏమి చేసెను ?

షూనేమీయురాలు పిల్లవానిని దైవజనుని మంచముమీద పెట్టి, తలుపువేసి, బయటకు వచ్చి, ఒక పనివానిని, ఒక గాడిదను నాయొద్దకు పంపుము. నేను దైవజనునియొద్దకు పోయి వచ్చెదనని తన పెనిమిటితో ఆమె అనగా - నేడు అమావాస్య కాదే, విశ్రాంతి దినముకాదే, అతని యొద్దకు ఎందుకు పోవుదువని అడుగగా, ఆమె - నేను పోవుట మంచిదని చెప్పి గాడిదకు గంత కట్టించి తాన ఎక్కి తన పనివానితో, శీఘ్రముగా తోలుము. నేను నీకు సెలవిచ్చితేనే గాని నిమ్మళముగా తోలవద్దనెను. ఆ ప్రకారము ఆమె పోయి కర్మెలు పర్వతమందున్న ఆ దైవజనుని యొద్దకువెళ్లి, "కుమారుడు కావలెనని నేను నా యేలినవాడపైన నిన్ను అడిగితినా ? నన్ను భ్రమపెట్టవద్దని నేను చెప్పలేదా" అని ఎలీషాతో మనవి చేసెను. .[II రాజులు 4:21-28]

2. ఎలీషా షూనేమీయురాలియొక్క మరణించిన బిడ్డను ఏ విధముగా ప్రాణముతో లేపెను ?

ఎలీషా షూనేమీయురాలి యింటికి వచ్చి, బాలుడు మరణమైయుండి, తన మంచముమీద పెట్టబడి యుండుట చూచి, తానే లోపలికి పోయి వారిద్దరే లోపలుండగా తలుపువేసి, యెహోవాకు ప్రార్థన చేసి, మంచముమీద ఎక్కి బిడ్డమీద తన్నుతాను చాచుకొన తననోరు వాని నోటిమీదను, తన కండ్లు వాని కండ్లమీదను, తన చేతులు వాని చేతుల మీదను ఉంచి, బిడ్డమీద పొడుగుగా పండు కొనగా ఆ బిడ్డ ఒంటికి వెట్టపుట్టెను.

తాను దిగి యింటిలో ఇవతలనుండి యవతలకు ఒక సారి తిరిగి నడచి మరల మంచముమీద ఎక్కి వానిమీద పొడుగుగా పండుకొనగా వాడు యేడు మారులు తుమ్మి కండ్లు తెరచెను. ఈ విధముగా ఎలీషా షూనేమీయురాలి బడ్డను ప్రాణముతో లేపెను. .[II రాజులు 4:32-35]

**IX. <u>నీతిబోధ</u> : మనము పరిశుద్ధులకు పరివర్య చేయునప్పుడు దేవునికే పరిచర్య చేయు చున్నాము. దేవుడు మనలను ఆశీర్వదించును. పరిశుద్ధులు మనకొరకు విజ్ఞాపనచేసి, మనకు సహాయము చేయుదురు.**

Standard - 7 పాఠము - 9

## నయమానుని కుష్టరోగము స్వస్థమగుట **[II రాజులు అధ్యా. 5]**

**I. <u>కంఠత వాక్యము</u> :**

**<u>హెబ్రీయులకు 4:13 </u>:-** మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసియున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా యున్నది.

**II. <u>జతపరచుము</u>** :

| | | | |
|---|---|---|---|
| 1. | నయమాను | - మహా పరాక్రమశాలి | [II రాజులు 5:1] |
| 2. | నయమాను | - సిరియా రాజు సైన్యాధిపతి | [II రాజులు 5:1] |
| 3. | నయమాను | - కుష్టరోగి | [II రాజులు 5:1] |
| 4. | దమస్కు నది | - అబానా | [II రాజులు 5:12] |
| 5. | దమస్కు నది | - ఫర్పరు | [II రాజులు 5:12] |
| 6. | గేహాజీ | - అబద్ధికుడు | [సిలబస్] |
| 7. | గేహాజీ | - ధనాపేక్ష | [సిలబస్] |
| 8. | ఎలీషా | - షోమ్రోనులోనున్న ప్రవక్త | [II రాజులు 5:3] |

**III. <u>ఖాళీలను పూర్తిచేయుము</u>** :

1. సిరియా రాజు సైన్యాధిపతియైన ___________________ అను నొకడు కుష్టరోగియై యుండెను. [నయమాను]
2. ________________ తన యజమానుని దృష్టికి ఘనుడై దయపొందినవాడాయెను. [నయమాను]
3. నయమాను చేత యెహోవాయే _____________ దేశమునకు జయము కలుగజేసెను. [సిరియా]
4. ఇశ్రాయేలు దేశమునుండి చెరగొనితేబడిన ______________ నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను. [చిన్నది]
5. ___________________________ ఈ పత్రికను చదివి వస్త్రములను చింపుకొనెను. [ఇశ్రాయేలు రాజు]
6. నయమాను గుర్రములతోను రథముతోను వచ్చి ____________ఇంటి ద్వారమున నిలిచెను. [ఎలీషా]

7. నీవు _____________ నదికిపోయి ఏడుమారులు స్నానము చేయుము.

[యోర్దాను]

8. నయమాను యోర్దానులో ఏడు మారులు మునగగా అతని దేహము _____________ దేహమువలెనై అతడు శుద్ధుడాయెను. [పసిపిల్ల]

9. గేహాజీ ఒక ధనాపేక్షకుడు మాత్రమే కాక ఒక _________________ గా ఉండెను. [అబద్ధికుడు]

10. గేహాజీ ఎలీషా యెదుటనుండి ___________________________ కుష్టము కలిగి బయటికి వెళ్లెను.

[మంచువలె తెల్లనైన]

11. మనమేమి చేసినను_____________ పరిశుద్ధులకు భయపడి చేయవలెను.

[దేవునికి]

## IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము :.

1. ఎలీషా యెదుటినుండి కుష్టరోగియై వెళ్లినవాడు ఎవడు ?

   గేహాజీ [II రాజులు 5:27]

2. యోర్దాను నదిలో నయమాను ఎన్ని మారులు స్నానము చేసెను ?

   ఏడు మారులు [II రాజులు 5:14]

3. ఏ నదిలో స్నానము చేయుమని ఎలీషా నయమానుతో చెప్పెను ?

   యోర్దాను [II రాజులు 5:10]

4. నయమానుయొక్క బహుమానము తీసుకొనుటకు నిరాకరించిన ప్రవక్త ఎవరు ?

   ఎలీషా [II రాజులు 5:16]

5. కుష్టరోగియై మహా పరాక్రమశాలియై యున్నవాడు ఎవడు ?

   నయమాను [II రాజులు 5:1]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "షోమ్రోనులో నున్న ప్రవక్త దగ్గర నా యేలినవాడుండవలెనని నేనెంతో కోరుచున్నాను" [II రాజు 5:3]

   **ఎవరు** - ఇశ్రాయేలు దేశపు చిన్నది **ఎవరితో** - నయమానుయొక్క భార్యతో

2. "నేను ఇశ్రాయేలు రాజునకు దూతచేత పత్రిక పంపించెదను" [II రాజులు 5:5]

**ఎవరు** - సిరియా రాజు **ఎవరితో** - నయమానుతో

3. [a] "చంపుటకును బ్రతికించుటకును నేను దేవుడనా"
[b] "నాతో కలహమునకు కారణము అతడు ఎట్లు వెదకుచున్నాడో మీరు ఆలోచించుడి" [II రాజు 5:7]
**ఎవరు** - ఇశ్రాయేలు రాజు **ఎవరితో** - తన యొద్ద నిలిచియున్నవారితో

4. [a] "నీ వస్త్రములు నీవెందుకు చింపుకొంటివి"
[b] "ఇశ్రాయేలులో ప్రవక్త యొకడున్నాడని అతనికి తెలియబడునట్లు అతని నాయొద్దకు రానిమ్ము" [II రాజులు 5:8]
**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - ఇశ్రాయేలు రాజుకు చెప్పిపంపెను

5. "నీవు యొర్దాను నదికి పోయి ఏడు మారులు స్నానము చేయుము" [II రాజులు 5:10]
**ఎవరు** - ఎలీషా తన పనివాని ద్వారా **ఎవరితో** - నయమానుతో

6. [a] "నాయనా ఆ ప్రవక్త ఏదైన గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా?"
[b] "స్నానము చేసి శుద్ధుడవు కమ్ము" [II రాజులు 5:13]
**ఎవరు** - నయమానుని దాసుడు **ఎవరితో** - నయమానుతో

7. [a] "ఇశ్రాయేలులో నున్న దేవుడు తప్ప లోకమంతటియందు మరియొక దేవుడు లేడు"
[b] "ఇప్పుడు నీ దాసుడనైన నాయొద్ద బహుమానము తీసుకొనవలెను" [II రాజులు 5:15] **ఎవరు**- నయమాను **ఎవరితో** - ఎలీషాతో

8. "దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసుకొనను" [II రాజులు 5:16]
**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - నయమానుతో

9. "యెహోవాకు తప్ప దహనబలినైనను మరి ఏ బలినైనను ఇతరమైన దేవతలకు నేనికను అర్పింపను" [II రాజులు 5:17]
**ఎవరు** - నయమాను **ఎవరితో** - ఎలీషాతో

10. "నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసుకొనుము" [II రాజులు 5:23]
**ఎవరు** - నయమాను **ఎవరితో** - గేహాజీతో

11. [a] "ఆ మనుష్యుడు నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనస్సు నీతీకూడ రాలేదా" [II రాజులు 5:26,27]

[b] "ద్రవ్యములను, వస్త్రములను సంపాదించుకొనుటకు ఇది సమయమా?"

[c] "నయమానుకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును"

**ఎవరు** - ఎలీషా **ఎవరితో** - గేహాజీతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము :

1. నయమాను ఎవరు ?

నయమాను సిరియా రాజుయొక్క సైన్యాధిపతి. అతనిచేత యెహోవా సిరియా దేశమునకు జయము కలుగజేసెను. అతడు తన యజమానుని దృష్టికి ఘనుడై దయ పొందినవాడాయెను. అతడు మహా పరాక్రమశాలిగా యుండెను గాని, అతడు కుష్ఠు రోగి. [II రాజులు 5:1].

2. నయమాను భార్యకు పరిచారము చేయుచుండినదెవరు ? అది తన యజమానురాలుతో ఏమి చెప్పెను?

ఇశ్రాయేలు దేశమునుండి చెరగొని తేబడిన ఒక చిన్నది, నయమాను భార్యకు పరిచారము చేయుచుండెను. షోమ్రోనులోనున్న ప్రవక్త దగ్గర నా యేలినవాడుండవలెనని నేనెంతో కోరుచున్నాను. అతడు నా యేలినవాడికి కలిగిన కుష్ఠు రోగమును బాగు చేయునని తన యజమానురాలితో చెప్పెను. [II రాజులు 5:2,3]

3. ఇశ్రాయేలు దేశపు చిన్నది చెప్పిన మాటను నయమాను సిరియా రాజునకు చెప్పినప్పుడు, అతడిచ్చిన ప్రత్యుత్తరమేమి ?.

సిరియా రాజు - నేను ఇశ్రాయేలు రాజునకు దూతచేత పత్రిక పంపించెదనని ఆజ్ఞ ఇచ్చెను .[II రాజు 5:5]

4. సిరియా రాజు, ఇశ్రాయేలు రాజుకు పంపించిన పత్రికలో ఏమి వ్రాసియుండెను ?

నా సేవకుడైన నయమానుకు కలిగిన కుష్ఠు రోగమును నీవు బాగుచేయవలెనని ఆ పత్రిక అతని చేత నీకు పంపించియున్నానని సిరియా రాజు పత్రిక వ్రాసి ఇశ్రాయేలు రాజుకు పంపించెను [II రాజు5:6].

5. సిరియా రాజు పంపించిన పత్రికను చదివించినప్పుడు ఇశ్రాయేలు రాజు ఏమి చేసెను ?

ఇశ్రాయేలు రాజు సిరియా రాజు పంపిన పత్రికను చదివి, వస్త్రములు చింపుకొని చంపుటకును బ్రతికించుటకును నేను దేవుడనా ? ఒకనికి కలిగిన కుష్ఠు రోగమును

మాన్పుమని నాయొద్దకు ఇతడు పంపుట ఏమి ? నాతో కలహమునకు కారణము ఎట్లు వెదకుచున్నాడో మీరు ఆలోచించుడనెను.

6. ఇశ్రాయేలు రాజు తన వస్త్రములను చింపుకొనిన సంగతి వినినప్పుడు ఎలీషా ఏమి చేసెను ?

ఇశ్రాయేలు రాజు తన వస్త్రములను చింపుకొనిన సంగతి ఎలీషాకు వినబడినప్పుడు, "నీ వస్త్రములను నీ వెందుకు చింపు కొంటివి ? ఇశ్రాయేలులో ప్రవక్త యున్నాడని అతనికి తెలియబడునట్లు అతని నా యొద్దకు రానిమ్ము" అని రాజుకు వర్తమానము పంపెను. [II రాజులు 5:8]

7. యొర్ధాను నదిలో ఏడు మారులు స్నానము చేయుమని ఎలీషా చెప్పినది విని, రౌద్రముతో తిరిగి వెళ్లిన నయమానుతో అతని దాసుడు అతని తప్పును గ్రహింపజేసి ఏమని చెప్పెను ?

అతని దాసుడు అతనిని చూచి - నాయనా ఆ ప్రవక్త ఏదైన నొక గొప్ప కార్యము చేయుమని నియమించినయెడల నీవు చేయకుందువా ? అయితే స్నానము చేసి శుద్ధుడవు కమ్మను మాట దాని కంటె మేలుకదా అని చెప్పెను. [II రాజులు 5:13]

8. నయమాను ఏ విధముగా తన కుష్టునుండి స్వస్థతపొందెను ?

నయమాను దైవజనుడు చెప్పినట్లు యొర్ధాను నదిలో ఏడు మారులు మునగగా అతని దేహము పసిపిల్ల దేహమువలెనై అతడు శుద్ధుడాయెను.[II రాజులు 5:14]

9. నయమాను స్వస్థతపొందిన తరువాత ఇశ్రాయేలు దేవుని గూర్చి ఎలీషా యొద్ద చెప్పిన సాక్ష్యమేమి ?

నయమాను స్వస్థతపొందిన తరువాత తన పరివారముతో దైవజనుని దగ్గరకు తిరిగి వచ్చి, అతని ముందర నిలిచి, చిత్తగించుము; ఇశ్రాయేలులో ఉన్న దేవుడు తప్ప లోకమంతటియందును మరియొక దేవుడు లేడని నేనెరుగుదును అని చెప్పెను .[II రాజులు 5:15].

10. నయమాను స్వస్థతపొందిన తరువాత చేసిన తీర్మాణము ఏమి ?

నయమాను స్వస్థతపొందిన తరువాత యెహోవాకు తప్ప దహనబలినైనను మరి ఏ బలినైనను ఇతరమైన దేవతలకు నేనికను అర్పింపను అని తీర్మానము చేసెను. . [II రాజులు 5:15].

11. ఎలీషా ధనాపేక్షలేనివాడని మనము ఏలాగు గ్రహించుదుము ?

నయమాను తన కుష్ఠు రోగమునుండి స్వస్థతపొందిన తరువాత ఎలీషా యొద్దకు వచ్చి నీ దాసుడనైన నాయొద్ద బహుమానము తిసుకొనవలెనని కోరెను. ఎలీషా - ఎవని సన్నిధిని నేను నిలువబడియున్నానో, ఇశ్రాయేలు దేవుడైన ఆ యెహోవా జీవముతోడు నేనేమియు తీసుకొననని చెప్పెను. నయమాను అతని ఎంతో బతిమాలినను అతడు ఒప్పక పోయెను. దీని మూలముగా ఎలీషా ధనాపేక్ష లేనివాడని మనము గ్రహించుచున్నాము. . [II రాజులు 5:16]

12. నయమాను ఎలీషా యొద్దనుండి వెళ్లినప్పుడు గేహాజీ ఏమి చేసెను ?

గేహాజీ, సిరియనుడైన ఈ నయమాను తీసుకొనివచ్చిన వాటిని అంగీకరించుటకు నా యజమానుకి మనస్సులేకపోయెను. గాని, యెహోవా జీవముతోడు నేను పరుగెత్తు కొనిపోయి అతని కలిసికొని అతనియొద్ద ఏదైన తీసికొందుననుకొనెను.[II రాజులు 5:20]

13. గేహాజీ నయమానుతో రెండు మణుగుల వెండియు రెండు దుస్తుల బట్టలను దయచేయుమని అడిగినప్పుడు నయమాను ఏమి చెప్పెను ?

నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసుకొనుమని బతిమాలి, రెండు సంచులలో నాలుగు మణుగుల వెండి కట్టి, రెండు దుస్తుల బట్టలనిచ్చి తన పనివారిలో ఇద్దరిమీద వాటిని వేయగా వారు గేహాజీ ముందర వాటిని మోసికొనిపోయిరి [II రాజులు 5:23].

14. ధనాపేక్షకుడైన గేహాజీకి దొరికిన శాపమేమి ?

ధనాపేక్షకుడైన గేహాజీ మంచువలె తెల్లనైన కుష్టము కలిగి ఎలీషా యెదుటనుండి బయటికి వెళ్లెను [II రాజులు 5:27].

## VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము

1. నయమాను తెచ్చిన బహుమతులను ఎలీషా నిరాకరించినప్పుడు, నయమాను అతనియొద్ద ఏమని బతిమాలెను ? ఎలీషా అతనికి ఇచ్చిన ప్రత్యుత్తరమేమి ?

నయమాను తెచ్చిన బహుమతులను ఎలీషా నిరాకరించినప్పుడు, నయమాను అతనిని ఎంతో బతిమాలినను అతడు ఒప్పక పోయెను. యెహోవాకు తప్ప దహనబలి నైనను మరి ఏ బలినైనను ఇతరమైన దేవతలకు నేనికను అర్పింపను. రెండు కంచర గాడిదలు మోయుపాటి మన్ను నీ దాసుడనైన నాకు ఇప్పించకూడదా ? నా యజమానుడు మ్రొక్కుటకు రిమ్మోను గుడిలోచొచ్చి నా చేతిమీద ఆనుకొనినప్పుడు, నేను రిమ్మోను

గుడిలో నమస్కారము చేసినయెడల, రిమ్మోను గుడిలో నమస్కారము చేసిన సంగతిని గూర్చి యెహోవా, నీ దాసుడైన నన్ను క్షమించునుగాక అని నయమాను చెప్పగా, ఎలీషా - నెమ్మది గలిగి పొమ్మని అతనికి సెలవిచ్చెను..[II రాజులు 5:16-19]

2. ధనాపేక్ష నిమిత్తమై నయమానును వెంబడించి తిరిగి వచ్చి "నీ దాసుడనైన నేను ఎచ్చటికి పోలేదు" అని చెప్పిన గేహాజీని ఎలీషా ఏమని గద్దించి శపించెను ?

ఎలీషా గేహాజీని చూచి - ఆ మనుష్యుడు నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనస్సు నీతోకూడ రాలేదా ? ద్రవ్యములను, వస్త్రములను, ఒలీవ చెట్లు, తోటలను, ద్రాక్షతోటలను, గొర్రెలను, ఎడ్లను, దాసదాసీలను సంపాధించుటకు ఇది సమయమా కాబట్టి నయమానుకు కలిగిన కుష్టు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియెుండును గాక అని శపించెను [II రాజు 5:26,27].

**VIII. <u>వివరించి జవాబులు వ్రాయుము</u>** :

1. నయమాను స్వస్థత పొందునట్లు ఎలీషా అతనికిచ్చిన ఆలోచన ఏమి ? దానిని విని రౌద్రుడైన నయమాను ఏమి చేసెను ?

నయమాను స్వస్థత పొందునట్లు ఎలీషా అతని యొద్దకు ఒక దూతను పంపి, నీవు యొర్ధాను నదిలో యేడు మారులు స్నానము చేయుము. నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని చెప్పిపంపెను. అందుకు నయమాను కోపము తెచ్చుకొని తిరిగిపోయి అతడు [ఎలీషా] నాయొద్దకు వచ్చి నిలిచి తన దేవుడైన యెహోవా నామమును బట్టి తన చెయ్యి రోగము ఉన్న స్థలముమీద ఆడించి కుష్టు రోగమును మాన్పునని నేననుకొంటిని. దమస్కు నదులైన అబానాయును, పర్పరను ఇశ్రాయేలు దేశము నదులన్నిటి కంటె శ్రేష్టమైనవికావా ? వాటిలో స్నానముచేసి శుద్ధినొందలేనా అని అనుకొని రౌద్రుడై తిరిగి వెళ్లెను. [II రాజులు 5:11,12]

2. గేహాజీ ఎందుకు శపించబడెను ? [లేక] గేహాజీ ఏ విధముగా కుష్టు రోగియాయెను ?

నయమానుయొద్దనుండి ఎలీషా బహుమతులు తీసికొనకుండుట చూచిన గేహాజీ, యెహోవా జీవముతోడు నేను పరుగెత్తుకొనిపోయి అతని కలిసికొని అతనియొద్ద ఏదైన తీసికొందుననుకొని నయమానుని కలుసుకొనుటకై పోవుచుండగా, నయమాను వెనుక నుండి పరుగున వచ్చుచున్న వానిని చూచి తన రథము మీదనుండి దిగి వానిని ఎదుర్కొని క్షేమమా అని అడిగెను. అతడు క్షేమమే అని చెప్పెను.

ప్రవక్తల శిష్యులలో ఇద్దరు యౌవనులు ఎఫ్రాయీము మన్యమునుండి నా యొద్దకు ఇప్పుడే వచ్చిరి. గనుక నీవు వారికొరకు రెండు మనుగుల వెండియు, రెండు దుస్తుల బట్టలును దయచేయుమని చెప్పెను. అందుకు నయమాను నీకు అనుకూలమైతే రెట్టింపు వెండి తీసుకొనుమని బతిమాలి, రెండు సంచులలో నాలుగు మణుగుల వెండి కట్టి, రెండు దుస్తుల బట్టలనిచ్చి తన పనివారి మీద పెట్టి పంపెను.

తరువాత గేహాజీ తన యజమాను ముందర నిలిచెను. ఎలీషా, గేహాజీని చూచి నీవెచ్చటనుండి వచ్చితివని అడిగినందుకు వాడు నీ దాసుడనైన నేను ఎచ్చటికిని పోలేదనెను. అంతట ఎలీషా వానితో - ఆ మనుష్యుడు రథము దిగి నిన్ను ఎదుర్కొనుటకు తిరిగి వచ్చినప్పుడు నా మనస్సు నీతోకూడ రాలేదా ? ద్రవ్యములను, వస్త్రములను, ఒలీవ చెట్లు, తోటలను, ద్రాక్షతోటలను, గొర్రెలను, ఎడ్లను, దాసదాసీలను సంపాధించుటకు ఇది సమయమా ? కాబట్టి నయమానుకు కలిగిన కుష్ఠు నీకును నీ సంతతికిని సర్వకాలము అంటియుండును గాక అని శపించెను. ధనాపేక్షకుడైన గేహాజీ మంచువలె తెల్లపైన కుష్ఠము కలిగి ఎలీషా యెదుటనుండి బయటికి వెళ్లెను [II రాజులు 5:26,27].

**IX.** నీతిబోధ :- **[i] దేవుని సేవకులచేత ఇవ్వబడు ఆలోచనలు మన ఇష్టమునకు వ్యతిరేకముగా యుండినను, దానికి మనము పూర్ణ హృదయముతో విధేయులమైన యెడల, దేవుడు మనలను ఆశ్చర్యమైన విధముగా ఆశీర్వదించును.**

**[ii] మనము దేవుని దృష్టికి ఏమియు మరుగుచేయలేము. మనమేమి చేసినను పరిశుద్ధులకు భయపడి చేయవలెను.**

- - - - - -

Standard : 7

పాఠము - 10

# ఎలీషా యొక్క మరికొన్ని అద్భుతములు

[II రాజులు 2:18-22; 4:1-7; 38-44; 6:1-20]

**I.** కంఠత వాక్యము :

**కీర్తనలు 77:14 :-** ఆశ్చర్యక్రియలు జరిగించు దేవుడు, నీవే జనులలో నీ శక్తిని నీవు ప్రత్యక్షపరచుకొనియున్నావు.

**లూకా 10:19 :-** ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధి

కారము అనుగ్రహించుచున్నాను. ఏదియు మీ కెంతమాత్రమును హానిచేయదు.

**II. జతపరచుము** :

| | | | |
|---|---|---|---|
| 1. | ఎలీషా | - దైవజనుడు | [II రాజులు 4:1] |
| 2. | ఎలీషా | - ఇశ్రాయేలీయుల ప్రవక్త | [II రాజులు 6:12] |
| 3. | యెరికో | - భూమి నిస్సారమైనది | [II రాజులు 2:19] |
| 4. | యెరికో | - నీళ్లు మంచివికావు | [II రాజులు 2:19] |
| 5. | యెరికో | - పట్టణము | [II రాజులు 2:19] |
| 6. | దోతాను | - పట్టణము | [II రాజులు 6:13,14] |
| 7. | విధవరాలు | - ఒక కుండ నూనె | [II రాజులు 4:2] |
| 8. | సిరియా దండు | - అందత్వము | [II రాజులు 6:18] |

**III. ఖాళీలను పూర్తిచేయుము** :

1. యెరికో పట్టణపువారు, ఈ చోటు__________________ గాని నీళ్లు మంచివికావు. భూమియు______________యున్నదని ఎలీషాతో చెప్పిరి. [రమ్యమైనది, నిస్సారమై}
2. ఎలీషా, ఊటయొద్దకు పోయి అందులో ____________ వేసి నీటిని బాగుచేసెను.

[ఉప్పు]

3. ప్రవక్తల శిష్యులు ఒకని భార్యతో నీవు బయటికి పోయి నీ ఇరుగు పొరుగు వారందరియొద్ద దొరకగలిగిన_____________________ లన్నిటిని ఎరవు పుచ్చుకొనుము. [వట్టి పాత్రలు]
4. ప్రవక్తల శిష్యులు ఒకని భార్యతో నీవు పోయి ఆ __________ అమ్మి అప్పు తీర్చుకొనుమని ఎలీషా చెప్పెను. [నూనె]
5. ఒకడు________________ నుండి _________________ బాపతు యవల పిండితో చేయబడిన ఇరువది రొట్టెలను, క్రొత్త గోదుమ వెన్నులను ఎలీషాకు తెచ్చిఇచ్చెను. [బయల్షాలిషా, మొదటి పంట]
6. ఎలీషాయు ప్రవక్తల శిష్యులును ________________ వచ్చి మ్రానులు నరుకుచుండిరి. [యొర్ధానుకు]
7. యొర్ధాను నీళ్లలో పడిన గొడ్డలిని ____________ తేలజేసెను. [ఎలీషా]

8. ________________________ , దైవజనుడు తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలుసుకొని తనవారిని రక్షించుకొనెను. [ఇశ్రాయేలు రాజు]

9. ఎలీషా చుట్టును______________________ చేతను, ________________ చేతను నిండియుండుట చూచెను. [అగ్ని గుర్రముల, రథముల]

10. ఎలీషాను పట్టుకొనుటకువచ్చిన సిరియా దండుకు _____________________ మొత్తుమని ప్రార్థించెను. [అందత్వముతో]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. ఎలీషా యెరికో నీళ్లను బాగుచేయుటకు ఉప్పును దేనిలో వేసి తెమ్మని చెప్పెను ?

   క్రొత్త పాత్రలో [II రాజులు 2:20]

2. యెరికోయొక్క చెడ్డ నీళ్లను బాగుచేసిన ప్రవక్త ఎవరు ?

   ఎలీషా [II రాజులు 2:22]

3. యెహోవా యందు భక్తిగల శిష్యునకు ఎంతమంది కుమారులుండిరి ?

   ఇద్దరు [II రాజులు 4:1]

4. యెహోవాయందు భక్తిగల ప్రవక్త శిష్యుని ఇద్దరు కుమారులను దాసులుగా పట్టుకొనిపోయినవారు ఎవరు ?

   అప్పులవారు [II రాజులు 4:1]

5. గిల్గాలులో క్షామము కలిగినప్పుడు అచ్చటయున్న ప్రవక్తల శిష్యులు ఎవరి సమక్షమున కూర్చుండి యుండిరి ?

   ఎలీషా సమక్షమునందు [II రాజులు 4:38]

6. కూర కుండలోయున్న జబ్బును తొలగించుటకు ఎలీషా ఉపయోగించిన వస్తువు ఏమి ?

   పిండి [II రాజులు 4:41]

7. ఎలీషా ఇరువది రొట్టెలు, క్రొత్త గోదుమ వెన్నులతో నూరు మందిని ఎచ్చట పోషించెను ?

   గిల్గాలులో [II రాజులు 4:42]

8. ఎలీషా ఇరువది రొట్టెలు, క్రొత్త గోదుమ వెన్నులతో ఎంత మందిని పోషించెను ?

   నూరు మందిని [II రాజులు 4:42]

9. ఎలీషా యొర్దాను నీళ్లలో పడిన గొడ్డలిని దేనిని వేసి తేలజేసెను ?

   కొమ్మ యొకటి వేసి [II రాజులు 6:6]

10. ఎలీషాయొక్క ఆలోచనబట్టి ఎవరి హృదయము కల్లోలపడెను ?

సిరియా రాజు [II రాజులు 6:11]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "ఈ పట్టణమున్న చోటు రమ్యమైనది గాని నీళ్లు మంచివికావు. అందుచేత భూమి నిస్సారమై యున్నది" [II రాజులు 2:19]

**ఎవరు** : యెరికో పట్టణపువారు **ఎవరితో** : ఎలీషాతో

2. [a] "ఈ నీటిని నేను బాగుచేసియున్నాను"

[b] "ఇక దీనివలన మరణము కలుగక పోవును. భూమియు నిస్సారముగా యుండదు" [II రాజు 2:22]

**ఎవరు** : ఎలీషా **ఎవరితో** : యెరికో పట్టణపు వారితో

3. [a] "నా వలన నీకేమికావలెను ?"

[b] "నీ ఇంటిలో ఏమి యున్నదో అది నాకు తెలియజేయుము" [II రాజులు 4:2]

**ఎవరు** : ఎలీషా **ఎవరితో** : ప్రవక్త శిష్యులలో ఒకనికి భార్యగాయున్న విధవరాలుతో

4. "నీ దాసురాలనైన నా ఇంటిలో నూనె కుండ ఒకటి యున్నది" [II రాజులు 4:2]

**ఎవరు** : ప్రవక్త శిష్యులలో ఒకనికి భార్యగాయున్న విధవరాలు **ఎవరితో** : ఎలీషాతో

5. "ఇంకను పాత్రలు తెమ్ము" [II రాజులు 4:6]

**ఎవరు :** ప్రవక్త శిష్యులలో ఒకనికి భార్యగాయున్న విధవరాలు **ఎవరితో** : తన కుమారునితో

6. "మరేమియు లేవు" [II రాజులు 4:6]

**ఎవరు** : విధవరాలు కుమారుడు **ఎవరితో** : విధవరాలుతో

7. "దైవజనుడా కుండలో విషమున్నది" [II రాజులు 4:40]

**ఎవరు** : జనులు **ఎవరితో** : ఎలీషాతో

8. "నూరు మందికి వడ్డించుటకు ఇది యెంతవని" [II రాజులు 4:43]

**ఎవరు** : ఎలీషాయొక్క పనివాడు **ఎవరితో** : ఎలీషాతో

9. "దయచేసి నీ దాసులమైన మాతోకూడ నీవు రావలెను" [II రాజులు 6:3]

**ఎవరు** : ప్రవక్త శిష్యులలో ఒకడు **ఎవరితో** : ఎలీషాతో

10. "అయ్యో నా యేలినవాడా, అది యెరువు తెచ్చినది" [II రాజులు 6:5]

**ఎవరు** : ప్రవక్త శిష్యులలో ఒకడు **ఎవరితో** : ఎలీషాతో

11. "అదెక్కడ పడెను " [II రాజులు 6:6]

    **ఎవరు** : ఎలీషా **ఎవరితో** : ప్రవక్త శిష్యులలో ఒకనితో

12. "ఫలాని స్థలమునకు నీవు పోవద్దు" [II రాజులు 6:9]

    **ఎవరు** : ఎలీషా తన పనివాని ద్వారా **ఎవరితో** : ఇశ్రాయేలు రాజుతో

13. "అయ్యో నా యేలినవాడా మనము ఏమి చేయుదము" [II రాజులు 6:15]

    **ఎవరు** : ఎలీషాయొక్క పనివాడు **ఎవరితో** :: ఎలీషాతో

14. "భయపడ వద్దు, మన పక్షమునకున్నవారు వారికంటె అధికులైయున్నారు" [II రాజులు 6:16]

    **ఎవరు** : ఎలీషా **ఎవరితో** : పనివానితో

15. "ఇది మార్గముకాదు, ఇది పట్టణము కాదు, నా వెంట వచ్చిన యెడల మీరు వెదకువాని యొద్దకు మిమ్మును తీసుకొని పోవుదును" [II రాజులు 6:19]

    **ఎవరు** : ఎలీషా **ఎవరితో** : పనివానితో

## VI. <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**</u> :

1. యెరికో పట్టణపువారు తమ పట్టణమును గురించి ఎలీషా యొద్ద ఏమని మొర్రపెట్టిరి ?

    ఈ పట్టణమున్న చోటు రమ్యమైనది గాని నీళ్లు మంచివికావు. అందుచేత భూమి నిస్సారమై యున్నదని ఎలీషాకు పట్టణపువారు మొర్రపెట్టిరి. "[II రాజులు 2:19] .

2. ఏ పట్టణపు నీళ్లు చెడ్డదిగా యొండెను ? దానిని బాగుచేసినది ఎవరు ?

    యెరికో పట్టణపు నీళ్లు చెడ్డదిగా యుండెను. ఎలీషా దానిని బాగుచేసెను. "[II రాజు 2:19.21].

3. ఎలీషా యెరికో పట్టణపు నీళ్లను బాగుచేయుటకు ఆ నీళ్లలో దేనిని వేసెను ?

    క్రొత్త పాత్రలో తెచ్చిన ఉప్పును నీటి ఊట యొద్దకు పోయి అందులో వేసెను. "[II రాజు 2:20,21]

4. ఎలీషా యెరికో నీళ్లు బాగుచేసిన తరువాత జనులకు ఏమి చెప్పెను ?

    యెరికో పట్టణపు నీళ్లు ఎలీషా బాగుచేసి జనులతో ఇక దీనివలన మరణము కలుగక పోవును. భూమి నిస్సారముగా ఉండదు. అని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను. "[II రాజులు 2:,21]

5. అప్పుపడియున్న ప్రవక్త శిష్యుని భార్యయైన విధవరాలు ఎవరిని ఎప్పుడు పిలిచెను ?

అప్పుపడియున్న ప్రవక్త శిష్యుని భార్యయైన విధవరాలు, అప్పులవాడు తన ఇద్దరు కుమారులను దాసులుగా ఉండుటకై వారిని పట్టుకొనిపోవుటకు వచ్చియున్నాడని ఎలీషాకు మొర్రపెట్టెను. "[II రాజు4:1]

6. అప్పుపడియున్న విధవరాలుతో ఎలీషా ఎన్ని ప్రశ్నలు వేసెను ?అవి ఏవి ?

అప్పుపడియున్న విధవరాలుతో ఎలీషా రెండు ప్రశ్నలడిగెను. అవేవనగా –

1. నా వలన నీకేమి కావలెను. 2 నీ యింట ఏమి యున్నదో నాకు చెప్పుము [II రాజులు 4:2]

7. అప్పుపడియున్న విధవరాలుయొద్ద ఏమి యుండెను ? పొరుగువారుయొద్దనుండి ఏమి తీసుకొనెను ?

అప్పుపడియున్న విధవరాలుయొద్ద ఒక కుండ నూనె మాత్రమే యుండెను. పొరుగువారుయొద్దనుండి వట్టి కుండలనే తీసుకొనెను. "[II రాజులు 4:2,3]

8. వట్టి కుండలలో నూనె పోసినది ఎవరు ? నూనె ఎప్పుడు నిలిచిపోయెను ?

అప్పుపడియున్న విధవరాలు వట్టి కుండలలో నూనె పోసెను. ఆమె కుమారుడు మరేమియు పాత్రలు లేవనిచెప్పినప్పుడు నూనె నిలిచిపోయెను. [II రాజులు 4:5,6]

9. వట్టి పాత్రలో నింపబడిన నూనెను ఏమి చేయుమని ఎలీషా విధవరాలుతో చెప్పెను ?

నీ పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలిన దానితో నీవును నీ పిల్లలును బ్రతుకుడని ఎలీషా విధవరాలితో చెప్పెను. [II రాజులు 4:7]

10. దేశములో క్షామము కలిగినప్పుడు ఎలీషా ఎచ్చట యుండెను ? అతని సమక్షమునందు ఎవరు కూర్చొనియుండిరి ?

దేశములో క్షామము కలిగినప్పుడు ఎలీషా గిల్గాలులో యుండెను. ప్రవక్తల శిష్యులు అతని సమక్షమునందు కూర్చొనియుండిరి. [II రాజులు 4:30]

11. దేశములో క్షామము కలిగినప్పుడు ప్రవక్తల శిష్యుల కొరకు ఎలీషా ఏమి చేసెను ?

దేశములో క్షామము కలిగినప్పుడు ఎలీషా తన పనివానిని పిలిచి పెద్ద కుండ పొయ్యిమీద పెట్టి కూర వంట చేయుమని ప్రవక్త శిష్యులకు చెప్పెను.[II రాజులు 4:38]

12. కుండలోయున్న విషమును ఎలీషా ఏ విధముగా తీసివేసెను ?

ఎలీషా, కొంత పిండి తెమ్మని దానిని కుండలో వేసి, జనులు భోజనము చేయుటకు వడ్డించు

మని చెప్పెను. వడ్డింపగా కుండలో మరి ఏ జబ్బు కనిపింపకపోయెను. "[II రాజులు 4:41]

13. బయల్షాలిషానుండి వచ్చిన మనుష్యుడు ఎలీషాకు ఏమి తెచ్చెను ?

బయల్షాలిషానుండి వచ్చిన ఒకడు ఎలీషాకు మొదటి పంట బాపతు యవల పిండితో చేయబడిన ఇరువది రొట్టెలను, క్రొత్త గోదుమ వెన్నులను కొన్ని పండ్లను తీసుకొనివచ్చి ఇచ్చెను[II రాజు4:42].

14. మొదటి పంట బాపతు యవల పిండితో చేయబడిన ఇరువది రొట్టెలను, క్రొత్త గోదుమ వెన్నులను కొన్ని పండ్లను ఎలీషాకు ఇచ్చినది ఎవరు ? దానితో ఎంతమందిని పోషించెను ? ఎవరి సెలవును పొంది జనులు భుజించిన తరువాత మిగిలి పోయెను ?

1. ఒకడు బయల్షాలిషానుండి తెచ్చియిచ్చెను.
2. నూరు మందిని పోషించెను.
3. యెహోవా సెలవిచ్చియున్నాడు గనుక జనులు భుజించిన తరువాత మిగిలిపోయెను. [II రాజులు 4:42,44]

15. బయల్షాలిషానుండి వచ్చిన ప్రధమ ఫలములను ఏమి చేయుమని ఎలీషా తన పనివానితో చెప్పెను ? అతడు చెప్పిన పరత్యుత్తరమేమి ?

బయల్షాలిషానుండి వచ్చిన ప్రధమ ఫలములను జనులు భోజనము చేయుటకు వడ్డించుమని ఎలీషా తన పనివానితో చెప్పెను. అయితే వారు నూరు మందికి వడ్డించుటకు ఇవి ఎంతవని చెప్పెను. [II రాజులు 4:42,43]

16. ఎవరితో నివసించుటకు ప్రవక్తల శిష్యులకు స్థలము ఇరుకుగా యుండెను ? నివసించుటకు ఒక స్థలము ఏర్పరచుటకు ఎచ్చటకు వెళ్లిరి ?.

ఎలీషా నివసించుచున్న స్థలము ప్రవక్త శిష్యులకు ఇరుకుగా ఉండెను. నివసించుటకు ఒక స్థలము కొరకు యోర్ధానుకు వెళ్లిరి. [II రాజులు 6:1,2]

17. ప్రవక్తల శిష్యులు ఎచ్చటికి వెళ్లి మ్రానులు నరికిరి ? యెరువు తెచ్చిన గొడ్డలి ఎప్పుడు నీటిలో పడెను ?

ప్రవక్తల శిష్యులు యోర్ధానుకు వచ్చి మ్రానులు నరుకుచుండిరి. దూలము నరుకుచున్నప్పుడు గొడ్డలి నీటిలో పడెను.. [II రాజులు 6:4,5]

18. ఇనుమును తేలజేసిన దైవజనుడు ఎవరు ? ఏ విధముగా తేలజేసెను ?

దైవజనుడైన ఎలీషా ఇనుమును తేలజేసెను. ఒక కొమ్మను నరికి నీళ్లలో వేయగా గొడ్డలి తేలెను [II రాజులు 6:4,5]

19. సిరియా రాజు ఇశ్రాయేలీయులకు విరోధముగా యుద్ధము చేయుటకు ఎవరితో ఆలోచన చేసెను ?దానిని ఇశ్రాయేలు రాజుకు చెప్పినది ఎవరు ?

సిరియా రాజు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయవలెనని తన సేవకులతో ఆలోచన చేసెను. అది దైవజనుడైన ఎలీషా ఇశ్రాయేలు రాజుకు తెలెపెను. [II రాజులు 6:8,9]

20. ఎలీషాయొక్క ఆలోచనకు విధేయపడి అనేక మారులు తన్నుతాను రక్షించుకొనినవాడు ఎవడు ? ఈ కార్యమునుబట్టి ఎవరి హృదయము కల్లోలపడెను ?

ఇశ్రాయేలు రాజు ఎలీషాయొక్క ఆలోచనకు విధేయపడినందున అనేక మారులు తన్నుతాను రక్షించుకొనెను. ఆ కార్యమునుబట్టి సిరియా రాజుయొక్క హృదయము కల్లోలపడెను [II రాజు6:10,11]

21. ఇశ్రాయేలులోయున్న ప్రవక్తయైన ఎలీషాను గురించి సిరియా రాజుయొక్క పనివాడు తన రాజుతో ఏమి ఎప్పెను ?

రాజవైన నా యేలినవాడా, ఇశ్రాయేలు రాజు పక్షమున ఎవ్వరును లేరుగాని, ఇశ్రాయేలులోనున్న ప్రవక్తయగు ఎలీషా మీ అంతఃపురమందు మీరు అనుకొనిన మాటలు ఇశ్రాయేలు రాజునకు తెలియజేయుననెను. [II రాజులు 6:12].

22. ఎలీషాను పట్టుకొనుటకు సిరియా రాజు ఎవరిని పంపెను ? అప్పుడు ఎలీషా ఎచ్చట యుండెను ?

సిరియా రాజు ఎలీషాను పట్టుకొనుటకు గుర్రములను రథములను గొప్ప సైన్యమును పంపెను. అప్పుడు ఎలీషా దోతానులో యుండెను. [II రాజులు 6:13,14]

23. పట్టణమును చుట్టుముట్టిన సిరియా సైన్యమును చూచి భయపడిన పనివానిని ఎలీషా ఏ విధముగా ఓదార్చెను ?

భయపడవద్దు, మన పక్షముననున్నవారు వారి కంటె అధికులైయున్నారని చెప్పి ఎలీషా ఓదార్చెను. [II రాజులు 6:16]

24. ఎలీషా ఎవరి కండ్లు తెరువుమని యెహోవాకు ప్రార్థించెను ? ఎవరికి అందత్వము కలుగవలెనని ప్రార్థించెను ?

ఎలీషా తన పనివాని కండ్లు తెరువమని ప్రార్థించెను. సిరియా సైనికులకు అందత్వముతో మొత్తుమని యెహోవాను ప్రార్థించెను [II రాజులు 6:17,18]

25. యెహోవా ఎలీషాయొక్క పనివాని కండ్లు తెరచినప్పుడు, అతడు చూచిన దృష్య మేమి ?

యెహోవా ఎలీషాయొక్క పనివాని కండ్లు తెరచినప్పుడు, ఎలీషా చుట్టును పర్వతము చుట్టును అగ్ని గుర్రముల చేతను రధములచేతను నిండియుండుట చూచెను [II రాజులు 6:17]

26. దైవజనుడైన ఎలీషాను పట్టుకొని పోవుటకు వచ్చిన సిరియా సైన్యమును షోమ్రోనుకు నడిపించినది ఎవరు ? వారు చూచునట్లు వారి కండ్లు తెర్చినది ఎవరు ?

ఎలీషాను పట్టుకొని పోవుటకు వచ్చిన సిరియా సైన్యమును దైవజనుడైన ఎలీషా షోమ్రోనుకు నడిపించెను. వారు చూచునట్లు వారి కండ్లు యెహోవా తెరచెను. [II రాజులు 6:19,20]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. ఎలీషా యెరికోయొక్క నీళ్లను ఏ విధముగా బాగుచేసెను ?

ఎలీషా యెరికో పట్టణపు వారికి ఒక క్రొత్త పాత్రలో ఉప్పు వేసికొని తెమ్మని చెప్పెను. దానిని అతని యొద్దకు తెచ్చినప్పుడు, అతడు నీటి ఊటయొద్దకు పోయి అందులో ఉప్పువేసి, ఈ నీటిని నేను బాగుచేసియున్నాను గనుక ఇక దీనివలన మరణము కలుగకపోవును. భూమియు నిస్సారముగా యుండదని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను.

ఈ విధముగా ఎలీషా యెరికోయొక్క నీళ్లను బాగుచేసెను. "[II రాజులు 2:20,21]

2. అప్పు పడిన విధవరాలు ఎలీషాతో ఏమి చెప్పెను ?

అప్పు పడిన విధవరాలు ఎలీషాను చూచి, నీ దాసుడైన నా పెనిమిటి చనిపోయెను. అతడు యెహోయందు భక్తిగలవాడైయుండెనని నీకు తెలిసేయున్నది. ఇప్పుడు అప్పులవాడు నా ఇద్దరు కుమారులు తనకు దాసులుగా ఉండుటకై వారిని పట్టుకొనిపోవుటకు వచ్చి యున్నాడనెను. "[II రాజులు 4:1]

3. ప్రవక్తల శిష్యులు వండిన కూరను ఎందుకు తినలేకపోయిరి ?

ఒకడు కూరాకులు ఏరుటకు పొలములోనికి పోయి వెర్రి ద్రాక్షచెట్టును చూచి, దాని గుణమెరుగక దాని తీగెలు తెంపి ఒడినిండ కోసికొనివచ్చి, వాటిని తరిగి కూరకుండలో వేసెను. అందున ప్రవక్త శిష్యులు వండిన కూరను తినలేకపోయిరి. [II రాజులు 4:39]

4. ప్రవక్తల శిష్యులకొరకు వండిన కూర తినలేకపోయినందున జనులు ఏమి చేసిరి ?ఎలీషా ఏమి చేసెను ?

తినుటకు వారు వడ్డింపగా, ప్రవక్తల శిష్యులు రుచి చూచి, దైవజనుడా, కుండలో విషమున్నదని కేకలువేసి దానిని తినక మానిరి. అప్పుడు ఎలీషా పిండి కొంత తెమ్మనెను. వారు తేగా, కుండలో దానిని వేసి, జనులు భోజనము చేయుటకు వడ్డించుడని చెప్పెను. వడ్డింపగా కుండలో మరి ఏ జబ్బు కనిపింపకపోయెను. "[II రాజులు 4:40,41]

5. ప్రవక్తల శిష్యులు ఎందుకు యోర్దాను వెళ్ళవలెనని ఎలీషాతో చెప్పిరి ?

ప్రవక్తల శిష్యులు ఎలీషా యొద్దకు వచ్చి - ఇదిగో నీయొద్ద మాకున్న స్థలము ఇరుకుగా యున్నది. నీ సెలవైతే మేము యోర్దాను నదికి పోయి తలయొక మ్రాను అచ్చటనుండి తెచ్చుకొని మరియొక చోట నివాసము కట్టుకొందుమని మనవి చేయగా అతడు వెళ్లుడని చెప్పెను. [II రాజులు 6:1,2]

6. దైవజనుడైన ఎలీషా ఇశ్రాయేలు రాజుకు ఇచ్చిన హెచ్చరిక ఏమి ?

దైవజనుడైన ఎలీషా ఇశ్రాయేలు రాజుకు వర్తమానము పంపి - ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చట సిరియనులు వచ్చి దిగియున్నారని హెచ్చరిక చేసెను [II రాజు 6:9].

**VIII. వివరించి వ్రాయుము:**

1. అప్పుపడిన విధవరాలుకు ఎలీషా చేసిన అద్భుతమును వ్రాయుము ? [లేక] అప్పుపడిన విధవరాలు ఏ విధముగా ఒక కుండ నూనెతో తన అప్పునంత తీర్చెను ?

ఎలీషా విధవరాలుతో నీవు బయటికిపోయి, నీ ఇరుగు పొరుగువారియొద్ద దొరకగలిగిన వట్టి పాత్రలన్నిటిని ఎరువు తెచ్చుకొనుము. అప్పుడు నీవు నీ ఇంటి లోపలికి వచ్చి, నీవును నీ కుమారులు లోపలినుండి తలుపు మూసి, ఆ పాత్రలన్నిటిలో నూనె పోసి నిండినవి ఒక తట్టున ఉంచుమని ఆమెతో సెలవియ్యగా, ఆమె అతని యొద్దనుండి పోయి, తాను తన కుమారులును లోపలినుండి తలుపు మూసి, కుమారులు తెచ్చిన పాత్రలలో నూనె పోసెను. పాత్రలన్నియు నిండిన తరువాత ఇంక పాత్రలు తెమ్మని ఆమె తన

కుమారునితో చెప్పగా వాడు మరేమియు లేవని చెప్పెను. అంతలో నూనె నిలిచిపోయెను. ఆమె దైవజనుడైన ఎలీషా యొద్దకు వచ్చి సంగతి తెలియజెప్పగా అతడు నీవు పోయి ఆ నూనెను అమ్మి నీ అప్పు తీర్చి మిగిలిన దానితో నీవును నీ పిల్లలును బ్రతుకుడని ఆమెతో చెప్పెను." [II రాజులు 4:3-7].

2. ప్రవక్తల శిష్యులు యొర్దాను నది ప్రక్కన మ్రానులు కొట్టుచున్నప్పుడు ఏమి సంభవించెను ? అప్పుడు ఎలీషా చేసిన అద్భుతమేమి ? [లేక] ప్రవక్తల శిష్యులలో ఒకని గొడ్డలి నీటిలో పడినప్పుడు ఎలీషా ఏ విధముగా పొందునట్లు చేసెను ?

ప్రవక్త శిష్యులు యొర్దాను నది యొద్దకు వచ్చి మ్రానులు నరుకుచుండిరి. ఒకడు దూలము నరుకుచున్నప్పుడు గొడ్డలి ఊడి నీటిలో పడిపోయెను. అయ్యో నా యేలినవాడా అది యెరువు తెచ్చినదని మొఱ్ఱపెట్టెను. దైవజనుడు అదెక్కడ పడెనని అడిగెను. వాడు ఎలీషాకు ఆ స్థలమును చూపగా, అతడు కొమ్మయొకటి నరికి నీళ్లలో వేయగా గొడ్డలి తేలెను. అతడు దానిని పట్టుకొనుమని వానితో చెప్పగా వాడు తన చెయ్యి చాపి గొడ్డలిని పట్టుకొనెను. ఈ విధముగా ఎలీషా నీటిలో పడిన గొడ్డలిని మరల పొందజేసెను. [II రాజులు 6:4-7]

3. సిరియా రాజుయొక్క హృదయము ఎందుకు కల్లోలమాయెను ?

సిరియా రాజు ఇశ్రాయేలీయులతో యుద్ధము చేయవలెనని కోరి తన సేవకులతో ఆలోచనచేసి - ఫలాని స్థలమున మన దండు వేటు ఉంచుదుమని చెప్పెను. అయితే ఆ దైవజనుడు ఇశ్రాయేలు రాజునకు వర్తమానము పంపి - ఫలాని స్థలమునకు నీవు పోవద్దు, అచ్చట సిరియనులు వచ్చి దిగియున్నారని తెలియజేసెను. గనుక ఇశ్రాయేలు రాజు దైవజనుడు తనకు తెలిపి హెచ్చరిక చేసిన స్థలమునకు పంపి సంగతి తెలుసుకొని తన వారిని రక్షించుకొనెను. ఈ కార్యమున బట్టి సిరియా రాజుయొక్క హృదయము కల్లోలపడెను. [II రాజులు 6:8-10]

4. ఎలీషా సిరియా సైన్యమును ఏ విధముగా షోమ్రోనుకు నడిపించెను ?

సిరియా దండువారు అతని సమీపించినప్పుడు, ఎలీషా - ఈ జనులను అందత్వముతో మొత్తుమని యెహోవాను వేడుకొనగా ఆయన ఎలీషా చేసిన ప్రార్థన చొప్పున వారిని అందత్వముతో మొత్తెను. అప్పుడు ఎలీషా - ఇది మార్గముకాదు, ఇది పట్టణముకాదు.

మీరు. నా వెంట వచ్చిన యెడల మీరు వెదకువాని యొద్దకు మిమ్మును తీసుకొని పోవుదునని వారితో చెప్పి షోమ్రోను పట్టణమునకు వారిని నడిపించెను.

వారు షోమ్రోనులోనికి వచ్చినప్పుడు అతడు - యెహోవా వీరు చూచునట్లు వీరి కండ్లను తెరువుమని ప్రార్థన చేయగా, యెహోవా వారి కండ్లను తెరవజేసెను గనుక వారు షోమ్రోను మధ్య ఉన్నామని తెలుసుకొనిరి. .[II రాజులు 6:18-20]

**IX.** **నీతిబోధ:- మనము దేవుని శక్తిచేత నింపబడియున్న యెడల దేవుడు మనమూలముగాను అద్భుతములను జరిగించును.**

\- - - - - -

Standard : 7 పాఠము - 11

## హిజ్కియా రాజుయొక్క దిద్దుబాటులు

.[II రాజులు 18:1-4; II దిన 29:1-35;30:1-5,15,21; 31:1-4]

**I.** **కంఠత వాక్యము:**

**యాకోబు 5:19,20** :- నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యమునుండి తొలగిపోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల, పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్లించువాడు మరణమునుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలుసుకొనవలెను.

**II.** **జతపరచుము** :.

| | | | |
|---|---|---|---|
| 1. | హిజ్కియా | - యూదా రాజు | [II దిన 29:1] |
| 2. | హిజ్కియా | - ఆహాజు కుమారుడు | .[II రాజులు 18:1] |
| 3. | ఆహాజు | - యూదా రాజు | .[II రాజులు 18:1] |
| 4. | హోషేయా | - ఇశ్రాయేలు రాజు | .[II రాజులు 18:9] |
| 5. | నాతాను | - ప్రవక్త | .[II రాజులు 29:25] |
| 6. | గాదు | - ధీర్ఘదర్శి | .[II రాజులు 29:25] |
| 7. | అబీయా | - హిజ్కియా తల్లి | [II దిన 29:1] |
| 8. | ఇత్తడి సర్పము | - నెహుష్టాన | .[II రాజులు 18:4] |
| 9. | కిద్రోను | - వాగు | [II దిన 29:16] |

**III. ఖాళీలను పూర్తిచేయుము** :

1. హిజ్కియా తల్లి ______________ , తండ్రి ____________ . [అబీయా, ఆహాజు]
2. _________ అను యూదా రాజు యెహోవా దృష్టికి పూర్ణముగా నీతిననుసరించెను. [హిజ్కియా]
3. హిజ్కియా రాజు తన యేలుబడియందు మొదటి సంవత్సరము మొదటి నెలన ____________________ తలుపులను తెరచి వాటిని బాగుచేసెను. [యెహోవా మందిరపు]
4. యెహోవా మహోగ్రత చల్లారునట్లు ఆయనతో మనము_________________ చేయవలెనని నా మనస్సులో అభిలాష పుట్టెను. [నిబంధన]
5. హిజ్కియా దినములలో లేవీయులు యెహోవా మాటలను బట్టి రాజు ఇచ్చిన ఆజ్ఞ చొప్పున _________________________ పవిత్రపరచుటకు.వచ్చిరి. [యెహోవా మందిరమును]
6. ________________ పెందలకడనే లేచి, పట్టణపు అధికారులను సంఅకూర్చుకొని యెహోవా మందిరమునకు పోయెను. [రాజైన హిజ్కియా]
7. హిజ్కియా దినములలో _____________నెల ________________ దినమున వారు పస్కాను వధించిరి. [రెండవ, పదునాల్గవ]
8. హిజ్కియా దినములయందు ఇశ్రాయేలువారు_____________________________________ పులియని రొట్టెల పండుగను ఏడు దినములు ఆచరించిరి. [బహు సంతోష భరితులై]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. హిజ్కియా రాజు యూదా రాజైనప్పుడు ఇశ్రాయేలుకు రాజుగా ఉన్నది ఎవరు ?
   హోషేయా [II రాజులు 18:1]
2. హిజ్కియా రాజైనప్పుడు ఎంత వయస్సుగలవాడుగా యుండెను ?
   ఇరువది ఐదేండ్లవాడు [25] [II రాజులు 18:1]
3. హిజ్కియా రాజు ఎన్ని సంవత్సరములు యెరుషలేములో పరిపాలన చేసెను ?
   ఇరువది తొమ్మిది సంవత్సరములు [29]

4. అరణ్యమందు ఇత్తడి సర్పమును చేసి ఉంచినది ఎవరు ?

మోషే [II రాజులు 18:4]

5. వెనుకటి దినములందు ఇశ్రాయేలీయులు మోషే కలుగజేసిన ఇత్తడి సర్పమునకు ఏమి చేయుచుండిరి ?

ధూపము వేయుచు వచ్చిరి [II రాజులు 18:4]

6. లేవీయులను `నా కుమారులారా ' అని పిలిచిన రాజు ఎవరు ?

హిజ్కియా [II దిన 29:11]

7. యెహోవా మందిరములోయున్న నిషిద్ధమైన వస్తువులన్నిటిని లేవీయులు ఎచ్చట పారవేసిరి ?

కీద్రోను వాగులో [II దిన 29:16]

8. హిజ్కియా రాజు దినములందు యెహోవా మందిరమును శుద్ధిచేయుటకు ఎన్ని దినములు పట్టెను ?

ఎనిమిది దినములు [II దిన 29:17]

9. యెహోవా మందిరములో పనిచేయుటకు తమ్మును ప్రతిష్టించుకొనుటయందు యాజకులకంటె యథార్థ హృదయులైయుండిన వారు ఎవరు ?

లేవీయులు [II దిన 29:34]

10. యెహోవా మందిరములో బలులు చెల్లించుటయందు దిద్దుబాటు తెచ్చినది ఎవరు ?

హిజ్కియా [II దిన 29:31-35]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. [a] "లేవీయులారా నా మాట ఆలకించుడి. ఇప్పుడు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొని"
[b] "పరిశుద్ధ స్థలములోనుండి నిషిద్ధ వస్తువులన్నిటిని బయటికి కొనిపోవుడి" [II దిన 29:5] **ఎవరు** : హిజ్కియా రాజు **ఎవరితో** : యాజకులతోను లేవీయులతోను

2. [a] "యెహోవా మహోగ్రత చల్లారునట్లు ఆయనతో మనము నిబంధన చేయవలెనని నా మస్సులో అభిలాష పుట్టెను"
[b] "నా కుమారులారా మీరు అశ్రద్ధ చేయకుడి" [II దిన 29:10,11]
**ఎవరు** : హిజ్కియా రాజు **ఎవరితో** : యాజకులతోను లేవీయులతోను

3. "అవి యెహోవా బలిపీఠము ఎదుట ఉన్నవి" [II దిన 29:19]

**ఎవరు** : యాజకులను లేవీయులను :**ఎవరితో** : హిజ్కియా రాజుతో

4. "యెహోవా మందిరములోనికి బలి ద్రవ్యములను కృతజ్ఞతార్పణలను తీసుకొని రండి" [II దిన 29:31]

**ఎవరు** : హిజ్కియా రాజు **ఎవరితో** : సమాజమును చూచి

## VI. <u>ఒకటి రెండు మాటలతో జవాబులు వ్రాయుము</u>:

1. మోషే కలుగజేసిన ఇత్తడి సర్పమును పగుల గొట్టినది ఎవరు ? దానికి అతడు పెట్టిన పేరేమి ?

   హిజ్కియా రాజు మోషే కలుగ జేసిన ఇత్తడి సర్పమును పగులగొట్టెను. దానికి నెహుష్టానను పేరు పెట్టెను. [II రాజులు 18:4]

2. యెహోవా మందిరముయొక్క తలుపులు తెరచి దానిని బాగు చేసినది ఎవరు ? ఎప్పుడు ?

   హిజ్కియా తన ఏలుబడియందు మొదటి సంవత్సరము మొదటి నెలను యెహోవా మందిరముయొక్క తలుపులు తెరచి దానిని బాగు చేసెను [II దిన 29:3]

3. యెహోవా లేవీయులను దేనికొరకు ఏర్పరచుకొనెనని హిజ్కియా రాజు చెప్పెను ?

   యెహోవాకు పరిచారకులైయుండి ధూపము వేయుచుండుటకును, తన సన్నిధిని నిలుచుటకును, తనకు పరిచర్య చేయుటకును, యెహోవా లేవీయులను ఏర్పరచుకొనెనని హిజ్కియా రాజు చెప్పెను. [II దిన 29:11]

4. యెహోవా మందిరము లోపలి భాగమునకు పోయి నిషిద్ధమైన వస్తువులన్నిటిని యెహోవా మందిరము ఆవరణములోనికి తీసికొని వచ్చినది ఎవరు ? తరువాత దానిని బయట పారవేసినది ఎవరు ?

   యెహోవా మందిరము లోపలి భాగమునకు పోయి తమకు కనబడిన నిషిద్ధమైన వస్తువులన్నిటిని యెహోవా మందిరము ఆవరణములోనికి తెచ్చినవారు యాజకులు తరువాత లేవీయులు వాటిని బయట పారవేసిరి [II దిన 29:16].

5. హిజ్కియా రాజును, పట్టణపు అధికారులును రాజ్యముకొరకును, పరిశుద్ధ స్థలముకొరకును, యూదావారి కొరకును పాపపరిహారార్థబలి చేయుటకై వేటిని తెచ్చిరి ?

   పరిహారార్థబలి చేయుటకై యేడు కోడెలను, యేడు పొట్టేళ్లను, యేడు గొర్రెపిల్లలను, యేడు మేకపోతులను తెచ్చిరి. [II దిన 29:21]

6. దావీదు దినములయందుండిన ధీర్ఘదర్శి ఎవరి ? ప్రవక్త ఎవరు ?

దావీదు దినములయందుండిన ధీర్ఘదర్శి గాదు. ప్రవక్త నాతాను. [II దిన 29:25]

7. యెహోవా మందిరములో వాద్యములను వాయించుటకు బూరలు ఊదుటకును హిజ్కియా రాజు ఎవరిని నియమించెను ?

యెహోవా మందిరములో వాద్యములను వాయించుటకు లేవీయులును బూరలు ఊదుటకు యాజకులును హిజ్కియా రాజు నియమించెను. [II దిన 29:26].

8. హిజ్కియా రాజు సమాజపువారితో యెహోవా మందిరమునకు ఏఏ బలులు తీసుకొని రండని చెప్పెను ?

హిజ్కియా రాజు సమాజపువారితో బలిద్రవ్యములను, కృతజ్ఞతార్పణలను దహన బలి ద్రవ్యములను తీసుకరమ్మని చెప్పెను. [II దిన 29:31].

9. సమాజపువారు తీసుకొనివచ్చిన దహన బలుల సంఖ్య ఎంత ?

డెబ్బది కోడెలు, నూరు పొట్టేళ్లు, రెండువందల గొర్రెపిల్లలు [II దిన 29:32]

10. ఇశ్రాయేలువారు హిజ్కియా రాజు దినములయందు పులియని రొట్టెల పండుగను ఎన్ని దినములు ఆచరించిరి ? ఏవిధముగా ఆచరించిరి ?

ఇశ్రాయేలీయులవారు బహు సంతోషభరితులై పులియని రొట్టెల పండుగను యేడు దినములు ఆచరించిరి.. [II దిన 30:21].

11. బహుకాలముగా ఆచరించబడని ఏ రెండు పండుగలను హిజ్కియా రాజు ఇశ్రాయేలీయులు ఆచరించిరి ?

బహుకాలముగా ఆచరించక విడువబడిన పస్కా పండుగను, పులియని రొట్టెల పండుగను హిజ్కియా రాజును ఇశ్రాయేలువారును ఆచరించిరి. [II దిన 30:1,21]

12. హిజ్కియా రాజు యెహోవా ధర్మ శాస్త్రమునుబట్టి యాజకులకును, లేవీయులకును, యెరుషలేములో కాపురమున్న జనులకును ఇచ్చిన ఆజ్ఞ ఏమి ?

.హిజ్కియా రాజు యెహోవా ధర్మ శాస్త్రమునుబట్టి యాజకులును, లేవీయులును ధైర్యము వహించి తమ పని జరుపుకొనునట్లు ఎవరి భాగములను వారికియ్యవలసినదని యెరుషలేములో కాపురమున్న జనులకు ఆజ్ఞ ఇచ్చెను [II దిన 31:4]..

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. యెహోవా మహోగ్రత యూదావారి మీదను యెరుషలేము మీదను వచ్చిన కారణమును గూర్చియు, వారిపై వచ్చిన తీర్పును గూర్చియు హిజ్కియా రాజు ఏమని వెప్పెను ?

మన పితరులు ద్రోహులై మన దేవుడైన యెహోవా దృష్టికి చెడు నడతలు నడచి ఆయనను విసర్జించి, ఆయన నివాసమునకు పెడ ముఖము పెట్టుకొని దానిని అలక్ష్యము చేసిరి. మరియు వారు మంటపముయొక్క ద్వారములను మూసివేసి దీపములను ఆర్పి వేసి, పరిశుద్ధస్థలమందు ఇశ్రాయేలీయులు దేవునికి దూపము వేయకయు దహన బలులు అర్పింపకయు ఉండిరి. అందుచేత యెహోవా యూదా వారిమీదను యెరుష్లేము కాపుర స్థుల మీదను కోపించి, మీరు కన్నులార చూచునట్లుగ వారిని ఆయన బీతికిని విస్మయము నకును నిందకును ఆస్పదముగా చేసెను.

కాబట్టి మన తండ్రులు కత్తిచేత పడిరి. మన కుమారులు కమార్తెలును భార్యాలను చెరలోనికి కొనిపోబడిరని హిజ్కియా రాజు చెప్పెను [II దిన 29:6-9]

2. హిజ్కియా రాజు దినములయందు పస్కా పండుగను ఎప్పుడు ? ఎచ్చట ఆచరించవలెనని సమాజపువారందరు యోచన చేసిరి ? దానిని దాని కాలమందు ఎందుకు ఆచరించ లేకపోయిరి ? తరువాత ఎప్పుడు ఆచరించిరి ?

[a] యెరుషలేమునందున్న యెహోవా మదిరములో రెండవ నెలలో పస్కా ఆచరించవలెనని సమాజపువారందరు యోచన చేసిరి.

[b] సేవకు చాలినంతమంది యాజకులు తమ్మును తాము ప్రతిష్టించుకొనకుండుట చేతను జనులు యెరుషలేములో కూడుకొనకుండుటచేతను దాని కాలమందు పస్కాను ఆచరించలేకపోయిరి.

[c] రెండవ నెల పదునాలుగవ దినమున వారు పస్కాను వధించి పస్కాను ఆచరించిరి [II దిన 30:1-5,15].

3. హిజ్కియా దినములయందు ఇశ్రాయేలీయులు పస్కాను ఆచరించిన పిదప ఏమి చేసిరి ?

ఇశ్రాయేలువారందరును యూదా దేశమంతటను, బెన్యామీను, ఎఫ్రాయీము, మనష్షే దేశములయందంతటను ఉన్న విగ్రహములను నిర్మూలము చేసి, దేవతా స్థంభములను ముక్కలుగా నరికి, ఉన్నత స్థలములను బలిపీఠములను పడగొట్టిరి. [II దిన 31:1]..

**VIII.** **<u>వివరించి వ్రాయుము</u>**: .

1. హిజ్కియా రాజుయొక్క దిద్దుబాటులు ఏవి ? వాక్యాధారముతో వ్రాయుము ?

[a] యూదా రాజైన హిజ్కియా ఉన్నత స్థలములను కొట్టివేసి విగ్రహములను పడగొట్టి, దేవతాస్థంభములను పడగొట్టి మోషే కలుగ జేసిన ఇత్తడి సర్పమును పగులగొట్టెను. దానికి నెహుష్టానను పేరు పెట్టెను. [II రాజులు 18:4]

[b] అతడు తన ఏలుబడియందు మొదటి సంవత్సరము మొదటి నెలను యెహోవా మందిరముయొక్క తలుపులు తెరచి దానిని బాగు చేసెను [II దిన 29:3]

[c] అతడు యాజకులను లేవీయులను సమకూర్చి వారు తమ్మును పరిశుద్ధపరచుకొని మందిరమును శుద్ధీకరించునట్లు వారికి ఆజ్ఞ ఇచ్చెను. [II దిన 29:4-19].

[d] అతడు దేవునియొక్క ఆలయమందు బలులు అర్పించుటయందు దిద్దుబాటు చేసెను. [II దిన 29:20-24]

[e] యెహోవా మందిరములో వాద్యములను వాయించుటకు లేవీయులును బూరలు ఊదుటకు యాజకులును హిజ్కియా రాజు నియమించెను. [II దిన 29:26].

[f] అతడు ఎవరి సేవాధర్మము వారు జరుపుకొనునట్లుగా యాజకులను వరుసల ప్రకారముగాను, లేవీయులను వారి వారి వరుసల ప్రకారముగాను నియమించెను..[II దిన 29:2].

[g] యాజకులకును లేవీయులకును వారికివ్వవలసిన భాగములను ఇవ్వవలసినదని జనులకు ఆజ్ఞాపించెను..[II దిన 31:4].

[h] .బహుకాలముగా ఆచరించక విడువబడిన పస్కా పండుగను, పులియని రొట్టెల పండుగను హిజ్కియా రాజును ఇశ్రాయేలువారును ఆచరించిరి. [II దిన 30:1,21]

**IX. నీతిబోధ:- వెనుక బడిపోయిన స్థితిని సంఘములోనుండి తొలగించి దానిని మొదటి ప్రేమలోనికి తోసుకొని వచ్చుటకై మనము ఆసక్తిగలవారమై యుండవలెను.**

\- - - - - -

Standard - 7 పాఠము - 12

## హిజ్కియా రోగియగుట మరియు స్వస్థపరచబడుట

[II రాజులు 20:1-11]

**I. కంఠత వాక్యము:**

**యాకోబు 5:14-16** :- మీలో ఎవడైనను రోగియై యున్నాడా ? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున వానికి నూనె రాచి, అతని కొరకు ప్రార్ధన చేయవలెను..విశ్వాస సహితమైన ప్రార్ధన ఆ రోగిని స్వస్థపరచును. ప్రభువు అతని లేపును. అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపన నొందును.

మీ పాపములను ఒకనితో నొకడు ఒప్పుకొనుడి. మీరు స్వస్థతపొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్ధన చేయుడి. నీతిమంతుని విజ్ఞాపన మన:పూర్వకమైనదై బహు బలముగలదై యుండును.

## II. జతపరచుము:

1. యెషయా - ప్రవక్త [II రాజులు 20:1]
2. యెషయా - ఆమోజు కుమారుడు [II రాజులు 20:1]
3. హిజ్కియా - ప్రజలకు అధిపతి [II రాజులు 20:5]

## III. ఖాళీలను పూర్తిచేయుము:

1. __________ తన ముఖమును గోడతట్టు త్రిప్పుకొని యెహోవాను ప్రార్ధించెను [హిజ్కియా]

2. యూదా రాజైన ________________కు మరణకరమైన రోగము కలిగెను. [హిజ్కియా]
3. ___________ గడియారపు పలక మీద నీడ ____________ మెట్లు వెనుకకు తిరిగి పోవునట్లు చేసెను . [ఆహజు, పది]
4. దేవుని బిడ్డలు వ్యాదిగ్రస్థులగునప్పుడు స్వస్థతకొరకు హిజ్కియావలె _____________ మాత్రము వెదకవలెను. [దేవుని]

## IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:

1. హిజ్కియా రోగియై యున్నప్పుడు యెహోవాయొక్క వర్తమానము అతనికి తెలిపిన ప్రవక్త ఎవరు ?

   యెషయా [II రాజులు 20:1]
2. హిజ్కియాయొక్క ఆయుష్యము ఎన్ని సంవత్సరములు పొడిగింపబడెను ?

   పదునయిదు సంవత్సరములు [II రాజులు 20:6]
3. యెహోవా చెప్పిన వాక్కునుబట్టి చేయుననుటకు సూచనను అడిగిన రాజు ఎవరు ?

   హిజ్కియా [II రాజులు 20:8]

**V.** **<u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>**

1. "నీవు మరణమవుచున్నావు, బ్రతుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుము" [II రాజులు 20:1]

**ఎవరు** - యెషయా ప్రవక్త **ఎవరితో** - హిజ్కియా రాజుతో

2. "యధార్ధ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుము" [II రాజులు 20:3] **ఎవరు** - హిజ్కియా రాజు **ఎవరితో** - యెహోవాతో

3. "నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని, నీ ప్రార్ధన నేనంగీకరించియున్నాను. నేను బాగుచేసెదను."[II రాజులు 20:5]

**ఎవరు** - యెహోవా యెషయా ప్రవక్త ద్వారా **ఎవరితో** - హిజ్కియా రాజుతో

4 "నీడ పది గడుల్లు వెనుకకు నడచుట చాలును". [II రాజులు 20:10]

**ఎవరు** - హిజ్కియా రాజు **ఎవరితో** - యెషయా ప్రవక్తతో

**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. హిజ్కియా దినములయందున్న ప్రవక్త ఎవరు ? అతడు ఎవరి కుమారుడు ?

హిజ్కియా దినములయందున్న ప్రవక్త యెషయా. అతడు ఆమోజు కుమారుడు. [II రాజులు 20:1]

2. మరణకరమైన రోగము కలిగిన రాజు ఎవరు ? అప్పుడు అతని యొద్దకు వచ్చి యెహోవాయొక్క వర్తమానమును చెప్పిన ప్రవక్త ఎవరు ?

మరణకరమైన రోగము కలిగిన రాజు యెషయా. అతని యొద్దకు వచ్చి యెహోవాయొక్క వర్తమానమునుచెప్పిన ప్రవక్త యెషయా. [II రాజులు 20:1]

**VII.** **<u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>**:

1. రోగియైయున్న హిజ్కియా రాజునొద్ద ప్రవక్తయైన యెషయా ఏమి చెప్పెను ? అతడు యెహోవాకు ఏమని ప్రార్ధించెను ?హిజ్కియా యొక్క ప్రార్ధనను వినిన యెహోవా యెషయా ప్రవక్త ద్వారా చెప్పినది ఏమి ?

ప్రవక్తయైన యెషయా హిజ్కియా రాజు యొద్దకు వచ్చి, నీవు మరణమవు చున్నావు, బ్రతుకవు గనుక నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చు చున్నాడని చెప్పెను. [II రాజులు 20:1]

హిజ్కియా రాజు యెహోవాతో - యెహోవా, యథార్ధ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను.[II రాజులు 20:3]. నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని, నీ ప్రార్థన నేనంగీకరించి యున్నాను. నేను నిన్ను బాగుచేసెదను. మూడవ దినమున నీవు యెహోవా మందిరము నకు ఎక్కి పోవుదువు. ఇంక పదునైదు సంవత్సరములు ఆయుష్యము నీకిచ్చెదను. మరియు నా నిమిత్యమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును ఈ పట్టణమును నేను కాపాడుచు, నిన్నును ఈ పట్టణమును అష్షూరు రాజు చేతిలోపడకుండ నేను విడిపించెదనని చెప్పుమని యెషయా ప్రవక్త ద్వారా చెప్పిపంపెను..[II రాజులు 20:5,6]

2. హిజ్కియా రాజు ప్రవక్తయైన యెషయాతో, నేను యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదుననుటకు సూచన ఏదని అడిగినప్పుడు, వారిరువరకు మధ్య జరిగిన సంభాషనను గూర్చి వ్రాయుము ?

యెషయా ప్రవక్త హిజ్కియా రాజుతో, యెహోవా దయచేసిన సూచన ఏదనగా - నీడ పది మెట్లు ముందుకు నడిచెనుగదా ? అది పది మెట్లు వెనుకకు నడచినయెడల అవునా ? అందుకు యెషయా ఇట్లనెను - నీడ పది మెట్లు ముందరికి నడచుట అల్పము గాని నీడ పది గడులు వెనుకకు నడచుట చాలును. అప్పుడు ప్రవక్తయైన యెషయా యెహోవాను ప్రార్థింపగా ఆయన ఆహాజు గడియారపు పలకమీద పది మెట్లు ముందరికి నడచిన నీడ పదిమెట్లువెనకకు తిరిగి పోవునట్లుగా చేసెను. ..[II రాజులు 20:8-11]

## VIII. <u>వివరించి వ్రాయుము</u>:

1. హిజ్కియా రోగియై అతడు స్వస్థపడిన విధమును గురించి వివరించి వ్రాయుము ?

హిజ్కియా రోగియై మరణమగు స్థితిలోయుండెను. అప్పుడు. ప్రవక్తయైన యెషయా హిజ్కియా రాజు యొద్దకు వచ్చి, నీవు మరణమవుచున్నావు, బ్రతుకవు గనుక నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను. హిజ్కియా తన ముఖమును గోడతట్టు త్రిప్పుకొని, యెహోవా, యథార్థ హృదయుడనై, సత్యముతో నీ సన్నిధిని నేనెట్లు నడుచుకొంటినో, నీ దృష్టికి అనుకూలముగా సమస్తమును నేనెట్లు జరిగించితినో కృపతో జ్ఞాపకము చేసికొనుమని హిజ్కియా కన్నీళ్లు విడుచుచు యెహోవాను ప్రార్థించెను.

వెంటనే యెహోవాక్కు యెషయాకు ప్రత్యక్షమై, నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని, నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను. నేను నిన్ను బాగుచేసెదను. మూడవ దినమున నీవు యెహోవా మందిరమునకు ఎక్కి పోవుదువు. ఇంక పదునైదు సంవత్సరములు ఆయుష్యము నీకిచ్చెదను. మరియు నా నిమిత్త్యమును నా సేవకుడైన దావీదు నిమిత్తమును ఈ పట్టణమును నేను కాపాడుచు, నిన్నును ఈ పట్టణమును అష్షూరు రాజు చేతిలో పడకుండ నేను విడిపించెదనని చెప్పుమని యెషయా ప్రవక్త ద్వారా చెప్పిపంపెను.

యెహోవావాక్కు వినిన హిజ్కియా, యెహోవా నన్ను స్వస్థపరచుననుటకును, నేను మూడవ దినమున ఆయన మందిరమునకు ఎక్కిపోవుదుననుటకును సూచన ఏదని హిజ్కియా యెషయాను అడుగగా, ఆహాబు గడియారపు పలక నీడ పది మెట్లు వెనుకకు తిరగవలెనని చెప్పెను. అప్పుడు యెషయా యెహోవాకు ప్రార్థింపగా, నీడ పది మెట్లు వెనుకకు తిరుగునట్లు చేసెను. యెహోవా వాక్కునుబట్టి హిజ్కియా రోగమునుండి బాగుపడెను..[II రాజులు 20:1-11]

**IX. <u>నీతిబోధ</u> :- దేవుని బిడ్డలు వ్యాధిగ్రస్థులగునప్పుడు స్వస్థతకొరకు హిజ్కియావలె దేవుని మాత్రము వెదకవలెను.**

- - - - -

Standard : 7 పాఠము - 13

# సువార్తికుడైన ఫిలుప్పుయొక్క సేవ

[అపొ. 6:3-6; 8:4-17; 26-40; 21:8,9]

**I. <u>కంఠత వాక్యము</u> :**

**రోమా 1:16,17 :-** సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా, నమ్ము ప్రతివానికి, మొదట యూదునికి, గ్రీసుదేశస్థునికి కూడ రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియైయున్నది.

ఎందుకనిన - నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారము విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బలపరచబడుచున్నది.

**II. జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | సీమోను | - గారడీవాడు | [అపొ 8:9] |
| 2. | కందాకే | - ఐతియోపీయుల రాణి | [అపొ 8:27] |
| 3. | యేసుక్రీస్తు | - దేవుని కుమారుడు | [అపొ 8:37] |
| 4. | ఫిలిప్పు | - సువార్తికుడు | [అపొ 21:8] |
| 5. | ఫిలిప్పుయొక్క కుమార్తెలు | - ప్రవచనము చెప్పు కన్యకలు | [అపొ 21:9] |

**III. ఖాళీలను పూర్తిచేయుము:**

1. ____________ సమరయ పట్టణమునకు వెళ్లి క్రీస్తును వారుకి ప్రకటించుచుండెను. [ఫిలిప్పు]
2. ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటలయందు___________________________ లక్ష్యముంచిరి. [ఏక మనస్సుతో]
3. ఫిలిప్పు ప్రసంగమును నమ్మి_____________ అను గారడీ చేయువాడు బాప్తీస్మము పొందెను. [సీమోను]
4. _____________________ దేవుని వాక్యము అంగీకరించిరని యెరుషలేములోని అపోస్తలులు వినిరి. [సమరయవారు]
5. _______________ ఫిలిప్పును గాజాకు పోవు అరణ్య మార్గమును కలిసికొమ్మని చెప్పెను. [ప్రభువు దూత]
6. ఐతియోపియ మంత్రి ______________ గ్రంధమును చదువుచుండెను. [యెషయా]
7. ___________________________ దేవునియొక్క కుమారుడని నమ్మి బాప్తీస్మము పొందెను. [ఐతియోపియ మంత్రి]

**IV. ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. ఐతియోపీయ మంత్రియొక్క రథము దగ్గరకు పోయి అతనిని కలుసుకొనుమని ఫిలిప్పుతో చెప్పినది ఎవరు ?

   ఆత్మ [అపొ 8:29]

2. బాప్తీస్మము పొందిన తరువాత సంతోషముతో తన త్రోవన వెళ్లినది ఎవరు ?

   ఐతియోపీయ మంత్రి [అపొ 8:39]

3. ఫిలిప్పు ఇండ్లు ఏ పట్టణములో యుండెను ?

కైసరయ [అపొ 21:8]

4. ఫిలిప్పుయొక్క కుమార్తెలు పొందిన ఆత్మీయ వరము ఏమి ?

ప్రవచించు వరము [అపొ 21:9]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "నీవు ఆ రథము దగ్గరకు పోయి అతనిని కలుసుకొనుము" [అపొ 8:29]

**ఎవరు** : ఆత్మ **ఎవరితో** : ఫిలిప్పుతో

2. "నీవు చదువుచున్నది గ్రహించుచున్నావా " [అపొ 8:30]

**ఎవరు** : ఫిలిప్పు **ఎవరితో** : ఐతియోపియ మంత్రితో

3. "ఇదిగో నీళ్లు. నాకు బాప్తీస్మము ఇచ్చుటకు ఆటంకమేమి " [అపొ 8:38]

**ఎవరు** : ఐతియోపియ మంత్రి **ఎవరితో** : ఫిలిప్పుతో

4. "నీవు పూర్ణ హృదయముతో విశ్వసించినయెడల పొందవచ్చును" [అపొ 8:38]

**ఎవరు** : ఫిలిప్పు **ఎవరితో** : ఐతియోపియ మంత్రితో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:

1. మొదటి శతాబ్దమందు సంఘము చేత బోజనము పంచిపెట్టుటకు ఏర్పరచబడినవారు ఎంతమంది ? వారు ఎటువంటివారై యుండిరి ?

మొదటి శతాబ్దమందు సంఘము చేత బోజనము పంచిపెట్టుటకు యేడుగురు ఏర్పరచబడిరి. వారు ఆత్మతోను జ్ఞానముతోను నిండుకొని మంచి పేరు పొందినవారు. [అపొ 6:3]

2. ఫిలిప్పుకు ఎంతమంది కుమార్తెలుండిరి ? వారు ఎటువంటివారు ?

ఫిలిప్పుకు నలుగురు కుమార్తెలుండిరి. వారు ప్రవచించు కన్యకలుగా ఉండిరి. [అపొ 21:9]

3. యెరుషలేమునందున్న సంఘమునకు మిక్కిలి శ్రమ కలిగినప్పుడు ఫిలిప్పు ఎచ్చటికి వెళ్లెను ? అచ్చట అతడు ఏమిచేసెను ?

ఫిలిప్పు సమరయ పట్టణమునకు వెళ్లి, క్రీస్తును వారికి ప్రసంగించుచుండెను. [అపొ. 8:5]

4. సమరయ జనులను విభ్రాంతి పరచుచుండిన వాడెవడు ? అప్పుడు దేనిని చూచి విభ్రాంతినొందెను ?

గారడీవాడైన సీమోను సమరయ జనులను విభ్రాంతి పరచుచుండెను. అరడు ఫిలిప్పు చేత గొప్ప అద్భుతములు జరుగుట చూచి విభ్రాంతి నొందెను. [అపో 8:11,12]

5. సమరయలోని పురుషులు స్త్రీలు దేనిని నమ్మి బాప్తీస్మము పొందిరి ?

దేవుని రాజ్యమును గూర్చియు యేసు క్రీస్తు నామమును గూర్చియు ఫిలిప్పు సువార్త ప్రకటించుట నమ్మి వారు బాప్తీస్మము పొందిరి. [అపో 8:12]

6. సమరయవారు దేవుని వాక్యమును అంగీకరించిరని వినినవారు ఎవరు ? వెంటనే వారు ఏమి చేసిరి ?

సమరయవారు దేవుని వాక్యమును అంగీకరించిరని యెరుష్లేములోని అపొస్తలులు విని, పేతురును యోహానును వారియొద్దకు పంపిరి. [అపో 8:14]

7. బాప్తీస్మము పొందిన సమరయవారు ఎప్పుడు పరిశుద్ధాత్మను పొందిరి ?

అపొస్తలులైన పేతురును యోహానును వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మ పొందిరి. [అపో 8:17]

8. ప్రభువు దూత ఫిలిప్పును ఎచ్చటికి వెళ్లమని చెప్పెను ?

ప్రభువు దూత ఫిలిప్పుతో - నీవు లేచి దక్షణముగా వెళ్లి యెరుషలేమునుండి గాజాకుపోవు అరణ్య మార్గమునకు వెళ్లుమని చెప్పెను. [అపో 8:26]

9. ఐతియోపీయ రాణి ఎవరు ? ఆమె యొక్క ధనాగారమంతటిమీద మంత్రిగాయున్న ఐతియోపీయుడు ఆరాధించుటకు ఎచ్చటికి వచ్చెను ?

ఐతిపీయుల రాణి కందాకే. అతడు ఆరాధించుటకు యెరుషలేముకు వచ్చెను. [అపో 8:27]

10. ఐతియోపీయ రాణియైన కందాకేయొక్క మంత్రి దేనికొరకు యెరుషలేముకు వచ్చెను ? అతడు తెరిగి ఊరికి వెళ్లుచున్నప్పుడు దేనిని చదువుచుండెను ?

ఆరాధించుటకు యెరుషఏముకు వచ్చెను. తన రథమున కూర్చుండి ప్రవక్తయైన యెషయా గ్రంధమును చదువు చుండెను [అపో 8:27,28]

11. ఐతియోపీయ మంత్రి రథము దగ్గరకు పోయి కలిసికొనుమని ఫిలిప్పునకు చెప్పినది ఎవరు ? ఫిలిప్పు ఎవరిని గురించి మంత్రికి ప్రసంగించెను ?

ఆత్మ ఫిలిప్పుతో చెప్పెను. యేసునుగూర్చి ప్రసంగించెను.[అపో 8:29,36]

12. నేను బాప్తీస్మము పొందుటకు ఆటంకమేమి  అని ఐతియోపీయ మంత్రి అడిగినప్పుడు ఫిలిప్పు చెప్పిన ప్రత్యుత్తరమేమి ?

నీవు పూర్ణహృదయముతో విశ్వసించిన యెడల పొందవచ్చునని ఫిలిప్పు చెప్పెను. [అపొ 8:37]

13. ఐతియోపీయ మంత్రి ఏమని చెప్పి బాప్తీస్మము తీసుకొనెను ?

యేసుక్రీస్తు దేవుని కుమారుడని విశ్వసించుచున్నానని చెప్పి బాప్తీస్మము తీసికొనెను. [అపొ 8:38]

14. ఫిలిప్పుయొక్క సువార్త సేవ ద్వారా బాప్తీస్మము పొందిన గారడివాడు ఎవడు ? మంత్రి ఎవరు ?

సీమోను అను గారడీవాడును, ఐతియోపీయ రాణి కందాకే మంత్రియు బాప్తీస్మము పొందిరి. [అపొ 8:13,38]

15. ఫిలిప్పు ఏ పట్టణమునుండి ఏ పట్టణము వరకు సువార్త ప్రకటించెను ?

ఫిలిప్పు ఆజోతునుండి కైసరయ వరకు ఉన్న పట్టణములన్నిటిలో సంచరించి సువార్త ప్రఖటించెను. [అపొ:8:40]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:

1. సమరయలో సువార్తికుడైన ఫిలిప్పు చేసిన సేవను గురించి క్లుప్తముగా వ్రాయుము ?

ఫిలిప్పు సమరయ పట్టణమునకు వెళ్లి క్రీస్తును వారికి ప్రకటించుచుండెను. జన సమూహము విని ఫిలిప్పు చేసిన చూచక క్రియలను చూచినందున అతడు వెప్పిన మాటలయందు ఏక మనస్సుతో లక్ష్యముంచిరి. అనేకులకు పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదలి పోయెను. పక్షవాయువుగలవారును, కుంటివారును అనేకులు స్వస్థతపొందిరి. అందుకు ఆ పట్టణములో మిగుల సంతోషము కలిగెను. సీమోను అను గారడీవాడును నమ్మి బాప్తీస్మము పొందెను. [అపొ 8:5-9,13]

2. ఐతియోపీయ మంత్రి చదువుచున్న లేఖన భాగమేది ?

ఐతియోపీయ మంత్రి చదువుచున్న లేఖన భాగమేదనగా - ఆయన గొర్రెవలె వధకు తేబడెను. బొచ్చు కత్తిరించువాని యెదుట గొర్రెపిల్ల ఏలాగు మౌనముగా ఉండునో ఆలాగే ఆయన నోరు తెరువకుండెను. ఆయన దీనత్వమును బట్టి ఆయనకు న్యాయవిమర్శ దొరకక పోయెను. ఆయన సంతానము ఎవరు వివరింతురు ? ఆయన జీవము భూముమీద నుండి తీసివేయబడినది. [అపొ 8:32,33]

**VIII.** **<u>నీతిబోధ</u>: :- మనలో మనము సువార్తయొక్క ఆత్మగలవారమై ప్రభువునకు విధేయపడి సేవ చేసినయెడల ఆయన మనలన తన హస్తములో తీసుకొని ఉపయోగించుకొనును.**

- - - - -

Standard : 7 పాఠము -14

# సౌలు మారుమనస్సు పొందుట

[అపొ 8:1,3; 9:1-22; 22:3,4; ఫిలిప్పీ 3:5,6]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>అపొ 22 : 14, 15</u> :-** అప్పుడతడు - మన పితరుల దేవుడు తన చిత్తమును తెలిసికొనుటకును, ఆ నీతి మంతుని చూచుటకును ఆయన నోటిమాట వినుటకును నిన్ను నియమించియున్నాడు. నీవు కన్నవాటిని గూర్చియు విన్న వాటిని గూర్చియు సకల మనుష్యులయెదుట ఆయనకు సాక్షివై యుందువు.

**II. <u>జతపరచుము</u>:**

| | | | |
|---|---|---|---|
| 1. | సౌలు | - ఎనిమిదవ దినమున సున్నతి పొందినవాడు | [ఫిలిప్పీ 3:5] |
| 2. | సౌలు | - ఇశ్రాయేలు వంశపువాడు | [ఫిలిప్పీ 3:5] |
| 3. | సౌలు | - బెన్యామీను గోత్రపువాడు | [ఫిలిప్పీ 3:5] |
| 4. | సౌలు | - హెబ్రీయుడు | [ఫిలిప్పీ 3:5] |
| 5. | సౌలు | - పరిసయ్యుడు | [ఫిలిప్పీ 3:5] |
| 6. | సౌలు | - సంఘమును హింసించువాడు | [ఫిలిప్పీ 3:6] |
| 7. | సౌలు | - తార్సు పట్టణస్థుడు | [అపొ 9:11] |
| 8. | అననీయ | - శిష్యుడు | [అపొ 9:10] |

**III. <u>ఖాళీలను పూర్తిచేయుము</u>:**

1. ____________ గమలియేలు పాదముల యొద్ద పెరిగెను. [సౌలు]
2. సౌలు దినములయందు____________________ లోని సంఘమునకు గొప్ప హింసకలిగెను. [యెరుషలేము]
3. సౌలు దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు ______________________________________ అతని చుట్టు ప్రకాశించెను [ఆకశమునుండి ఒక వెలుగు]
4. దమస్కులో__________________ అను ఒక శిష్యుడుండెను. [అననీయ]

5. అననీయ సౌలు మీద చేతులుంచి ప్రార్థించినప్పుడు అతని కన్నులనుండి _______________ రాలెను [పొరలవంటి]

6. ___________ దమస్కులో కాపురమున్న యూదులను కలవరపరచెను. [సౌలు]

**IV. ఒక్కమాటతో జవాబు వ్రాయుము:**

1. సౌలు ఎవనిని చంపుటకు అనుమతించెను ?

    స్తెఫనును [అపొ 7:58; 8:2]

2. సౌలు క్రైస్తవులను బంధించి యెరుషలేమునకు తీసుకొని వచ్చుటకు ఎవరియొద్ద పత్రికలు తీసుకొనెను ?

    ప్రధానయాజకునియొద్ద [అపొ 9:2]

3. సౌలు ఎన్ని దినములు చూపులేక అన్నపానములు లేమియు పుచ్చుకొనకుండెను ?

    మూడు దినములు [అపొ 9:9]

4. వెంటనే యేసు దేవుని కుమారుడని సమాజమందిరములో ప్రసంగించినది ఎవరు ?

    సౌలు [అపొ 9:20]

**V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**

1. "సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావు ?" [అపొ 9:4]

    **ఎవరు** : ప్రభువు **ఎవరితో** : సౌలుతో

2. "ప్రభువా నీవు ఎవరు ?" [అపొ 9:5]

    **ఎవరు** : సౌలు **ఎవరితో** : ప్రభువైన యేసుతో

3. [a] "నీవు వెళ్లుము, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు"
[b] "ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదును" [అపొ 9:15]

    **ఎవరు** : ప్రభువు **ఎవరితో** : అననీయాతో

4. "నీవు దృష్టిపొంది, పరిశుద్ధత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడు" [అపొ 9:17]

    **ఎవరు** : అననీయా **ఎవరితో** - సౌలుతో

**VI. ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:**

1. సౌలు ఏ పట్టణమందు పుట్టెను ? ఎవరి పాదములయొద్ద పెరిగెను ?

సౌలు కిలికియలోని తార్సులో పుట్టెను. గమలియేలు పాదములయొద్ద పెరిగెను. [అపొ 22:3]

2. సౌలు ఎవరిని హింసించెను ? అతనియొద్ద నీవేల నన్ను హింసించుచున్నావని అడిగినది ఎవరు ?

సౌలు, ప్రభువు యొక్క సమాజమును, శిష్యులను హింసించెను. ప్రభువైన యేసు సౌలుతో నీవేల నన్ను హింసించుచున్నావని అడిగెను [అపొ 9:2,4]

3. ఆకాశమునుండి ఒక వెలుగు సౌలు చుట్టు ఎప్పుడు ప్రకాశించెను ? అప్పుడు అతనికి ఏమి సంభవించెను ?

సౌలు దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు అకస్మాత్తుగా ఆకాశమునుండి ఒక వెలుగు అతని చుట్టు ప్రకాశించెను.

అతడు నేలమీద పడెను. అప్పుడు తనతో ఒక స్వరము పలుకుట వినెను. [అపొ 9:3,4]

4. ఆకాశమునుండి ఒక వెలుగు సౌలు చుట్టు ప్రకాశించినప్పుడు అతడు వినిన శబ్దమేమి ?

ఆకాశమునుండి ఒక వెలుగు సౌలు చుట్టు ప్రకాశించినప్పుడు అతడు నేలమీద పడెను. అప్పుడు "సౌలా, సౌలా నీవేల నన్ను హింసించుచున్నావు" అని తనతో ఒక స్వరము పలుకుట వినెను. [అపొ 9:4]

5. "ప్రభువా నీవెవడవని" సౌలు అడిగినప్పుడు, ప్రభువు అతనికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

నేను నీవు హింసించుచున్న యేసును అని ప్రభువు చెప్పెను. [అపొ 9:5]

6. సౌలు వణుకుచు ప్రభువుయొద్ద ఏమని అడిగెను ? ఆయన అతనికిచ్చిన ప్రత్యుత్తరమేమి ?

ప్రభువా నీ వెవడవు అని అడిగెను. అందుకు ఆయన నీవు లేచి పట్టణములోనికి వెళ్లుము. అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను. [అపొ 9:6]

7. సౌలుతో ప్రయాణము చేసిన మనుష్యులు ఎందుకు మౌనులై నిలువబడిరి ? వారు సౌలును ఎచ్చటికి నడిపించిరి ?

సౌలుతో ప్రయాణము చేసిన మనుష్యులు ఆ స్వరము వినిరి గాని యెవనిని చూడక మౌనులై నిలివబడిరి.

చూడలేకపోయిన సౌలును వారు చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి. [అపొ 9:8,9]

8. సౌలు ఎన్ని దినములు చూపులేకుండెను ? ఏ విధముగా చూపు పొందెను ?

సౌలు మూడు దినములు చూపులేకుండెను. అననీయ సౌలు మీద చేతులుంచి ప్రార్ధించినప్పుడు అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టి కలిగెను. [అపొ 9:9,17,18]

9. దమస్కునందు ప్రభువు ఎవరికి దర్శనమాయెను ? అతనితో ఏమి చెప్పెను ?

దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. అతనికి ప్రభువు దర్శనమాయెను. నీవు లేచి తిన్ననిదనబడిన వీదుకి వెళ్లి, యోదా అను వారి ఇంట తార్సువాడైన సౌలు అనువాని కొరకు విచారించుము. ఇదిగో అతడు ప్రార్ధన చేయుచున్నాడు అని చెప్పెను, [అపొ 9: 10,11]

10.. సౌలును గురించి అననీయ ప్రభువుయొద్ద ఏమి చెప్పెను ?

అననీయ ప్రభువుతో - ప్రభువా ఈ మనుష్యుడు యెరుషలేములో నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతని గూర్చి అనేకుల వలన వింటిని. దమస్కులో నీ నామమునుబట్టి ప్రార్ధన చేయువారినందరిని బంధించుటకు అతడు ప్రధానయాజకుని వలన అధికారము పొందియున్నాడని చెప్పెను. [అపొ 9:13,14]

11. ప్రభువు అననీయాతో సౌలును ఎందుకొరకు తాను ఏర్పరచుకొనెనని చెప్పెను ?

ప్రభువు అననీయాతో, అన్యజనుల యెదుటను రాజుల యెదుటను ఇశ్రాయేలీయుల యెదుటను నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమైయున్నాడు. ఇతడు నా నామముకొరకు ఎన్ని శ్రమలను అనుభవింపవలెనో నేను ఇతనికి చూపుదునని అననీయాతో చెప్పెను. [అపొ 9:15,16]

12. అననీయ సౌలుతో, ప్రభువు దేనికొరకు తనను పంపెనని చెప్పెను ?

అననీయ సౌలుతో, నీవు దృష్టిపొంది, పరిశుద్ధత్మతో నింపబడునట్లు నన్ను పంపియున్నాడని చెప్పెను [అపొ 9:17]

13. దమస్కునందు "యేసే దేవుని కుమారుడని" సౌలు ప్రసంగమును వినినవారు ఏమని చెప్పుకొనిరి ?

సౌలుయొక్క ప్రసంగమును వినినవారందరు విభ్రాంతినొంది, యెరుషలేములో ఈ నామమునుబట్టి ప్రార్ధనచేయువారిని నాశనము చేసిన వాడితడేకాడా ? వారిని బంధించి ప్రధానయాజకులయొద్దకు కొనిపోవుటకు ఇక్కడికి కూడా వచ్చియున్నాడని చెప్పుకొనిరి. [అపొ 9:21]

14. సౌలు ఏ విదముగా దమస్కులో కాపురమున్న యూదులను కలవరపరచెను ?

ఈయనే క్రీస్తు అని రుజువు పరచుచు దమస్కులో కాపురమున్న యూదులను కలవరపరచెను [అపొ 9:22]

## VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:

1. యూదుల మార్గమునుబట్టి సౌలుకున్న శ్రేష్టత ఏమి ?

సౌలు ఎనిమిదవ దినమున సున్నతి పొందినవాడు. ఇశ్రాయేలు వంశపువాడు. బెన్యామీను గోత్రమునకు చెందిన హెబ్రీయుడు. ధర్మశాస్త్ర విషయమై అనింధ్యుడైన పరసయ్యుడు. దేవుని గురించి ఆశక్తిగవాడై సంఘమును హింసించెను. [ఫిలిప్పీ 3:5,6]

2. రక్షించబడుటకు ముందు సౌలు ప్రభువుయొక్క సంఘమును ఏ విధముగా పాడుచేసెను ?

[i]. సౌలు ఇంటింటజొచ్చి పురుషులను స్త్రీలను ఈడ్చుకొనిపోయి చెరసాలలో వేయించి పాడుచేయుచుండెను. [అపొ 8:3]

[ii]. సౌలు ఇంకను ప్రభువు యొక్క శిష్యులను బెదరించుటయు తనకు ప్రాణాధారమైనట్టు ప్రధానయాజకుని యొద్దకువెళ్లి ఈ మార్గమందున్న పురుషులనైనను స్రీలనైనను కనుగినినయెడల, వారిని బాధించి యెరుషలేముకు తీసుకొని వచ్చుటకు దమస్కులోని సమాజమువారికి పత్రికలిమ్మని అడిగెను. [అపొ 9:1,2]

## VIII. వివరించి వ్రాయుము:

1. ప్రభువు ఏ విధముగా సౌలును పౌలుగా మార్చెను ? [లేక] ప్రభువు ఏవిధముగా సౌలును అతడు పాడుచేయదలచిన విశ్వాసమును ప్రసంగించువానిగా మార్చెను ? [లేక] దమస్కు వెళ్లు మార్గమందు సౌలు చూచిన దర్శనమును గురించి వ్రాయుము ?

సౌలు ప్రయాణము చేయుచు దమస్కు దగ్గరకు వచ్చినప్పుడు అకస్మాత్తుగా ఆకాశమునుండి ఒక వెలుగు అతని చుట్టు ప్రకాశించెను. అతడు నేలమీద పడెను. అప్పుడు తనతో ఒక స్వరము పలుకుట వినెను. అందుకతడు ప్రభువా నీవెవడవని అడిగెను.

ప్రభువు, నేను నీవు హింసించుచున్న యేసును. లేచి పట్టణములోనికి వెళ్లుము. అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను. వెలుగుయొక్క మహిమ చేత చూపులేని సౌలు దమస్కు పట్టణమునకు నడిపింపబడి మూడు దినములు అన్నపానములు పుచ్చుకొనకుండెను. అననీయ అను శిష్యుడు ప్రభువుచేత పంపబడి సౌలు యొద్దకువచ్చి అతనిమీద చేతులుంచి ప్రార్థించగా చూపుపోందెను. సౌలు చూపుపొంది

లేచి బాప్తీస్మము పొందెను. ఈ విధముగా సౌలు పౌలుగా మారి, తాను పాడుచేయదలచిన విశ్వాసమును ప్రసంగించువాడుగా మారెను [అపొ 9:3-20].

**IX. <u>నీతిబోధ</u> :- మనము పరలోక దర్శనమునకు విధేయులమైన యెడల దేవుడు మనలను సంపూర్ణముగా మార్చి, ఆయన తనకు సాధనముగా [పాత్రలుగా] చేయుదురు.**

- - - - - .

Standard : 7 పాఠము - 15

# పేతురు వలన చేయబడిన అద్భుతములు

[అపొ 3:1-10; 9:32-42]

**I. <u>కంఠత వాక్యము</u>:**

**<u>మత్తయి 18:18</u> :-** భూమిమీద మీరు వేటిని బంధింతురో అవి పరలోకమందును బధింపబడును. భూమిమీద వేటిని విప్పుదురో అది పరలోకమందును విప్పబడునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.

**<u>లూకా 9:1,2</u> :-** ఆయన తన పండ్రెండుమంది శిష్యులను పిలిచి, సమస్తమైన దయ్యములమీద శక్తిని, అధికారమును, రోగములను స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి, దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థ పరచుటకును వారినంపెను.

**II. <u>జతపరచుట</u>:**

1. తబితా - శిష్యురాలు [అపొ 9:36]
2. తబితా - సత్ క్రియలను ధర్మ కార్యములను బహుగా చేసెను.[అపొ 9:36]

**III. <u>ఖాళీలను పూర్తిచేయుము</u>:**

1. పగలు మూడు గంటలకు ప్రార్థనకాలమున ____________ , _______________ దేవాలయమునకు ఎక్కి వెళ్లిరి. [పేతురు, యోహాను]
2. పేతురు, పుట్టినది మొదలుకొని కుంటివాడైన ఒక మనుష్యుని_______________________________ నామమున నడువుమని చెప్పెను. [నజరేయుడైన యేసుక్రీసు]
3. ___________ అను ఊరిలో ఎనిమిది ఏండ్లనుండి పక్షవాయువు కలిగి మంచము పట్టియుండిన ఐనయ అను ఒక డుండెను. [లుద్ద]

4. లుద్దలోను షారోనులోను కాపురమున్న వారందరును ______________ చూచి ప్రభువు తట్టు తిరిగిరి, [ఐనయను]

5. యొప్పెలో ___________ అను శిష్యురాలు సత్ క్రియలను ధర్మ కార్యములను బహుగా చేసి యుండెను. [తబితా]

6. విధవరాండ్రందరు వచ్చి యేడ్చుచు, దోర్కా తనతో కూడ ఉన్నప్పుడు కుట్టిన ___________ , ________________ చూపుచు పేతురు యెదుట నిలిచిరి. [అంగీలు, వస్త్రములు]

7. పేతురు మరణించిన దోర్కాను సజీవురాలనుగా లేపినందున ___________ పట్టణములో అనేకులు ప్రభువునందు విశ్వాసముంచిరి. [యొప్పే]

IV. <u>**ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**</u>

1. పేతురు, యోహాను ఎన్ని గంటలకు దేవాలయమునకు వెళ్లిరి ?

   పగలు మూడు గంటలకు [అపొ 3:1]

2. పేతురుయొద్ద బిక్షమడిగిన కుంటివాడు ఎచ్చట కూర్చొనియుండెను ?

   శృంగార ద్వారముయొద్ద [అపొ 3:2]

3. లుద్దలో కాపురమున్న పరిశుద్ధుల యొద్దకు వెళ్లిన అపొస్తలుడు ఎవరు ?

   పేతురు [అపొ 9:32]

4. యొప్పె పట్టణస్థులు పేతురును పిలుచుటకు ఎంతమందిని పంపిరి ?

   ఇద్దరిని [అపొ 9:38]

V. <u>**ఎవరు ? ఎవరితో చెప్పిరి ?**</u>

1. "మా తట్టు చూడుము" [అపొ 3:4]

   **ఎవరు** : పేతురు, యోహాను **ఎవరితో** : శృంగార ద్వారముయొద్దనున్న కుంటివానితో

2. [a] "వెండి బంగారము మాయొద్ద లేదు"

   [b] "నాకు కలిగినదే నీకిచ్చుచున్నాను" [అపొ 3:6]

   **ఎవరు** : పేతురు **ఎవరితో** : శృంగార ద్వారముయొద్దనున్న కుంటివానితో

3. "నీవు లేచి నీ పరుపును నీవే పరుచుకొనుము" [అపొ 9:34]

   **ఎవరు** : పేతురు **ఎవరితో** : ఐనయతో

VI. <u>**ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము**</u>:

1. శృంగార ద్వారముయొద్దనున్న కుంటివాడు ఎవరియొద్ద బిక్షమడిగెను ?

పేతురు యోహాను దేవాలయములో ప్రవేశించుచున్న పేతురును యోహానును తట్టు చూచి బిక్షమడిగెను [అపొ 3:3]

2 శృంగార ద్వారముయొద్దనున్న కుంటివాడు ఎవరిని ఎందుకు తేరిచూచెను ?

శృంగార ద్వారముయొద్దనున్న కుంటివాడు పేతురును యోహానును తట్టు చూచి వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. [అపొ 3:4, 5]

3. శృంగార ద్వారముయొద్దనున్న కుంటివాడు స్వస్థత నొందిన వెంటనే ఏమి చేసెను ?

వాడు దిగ్గునలేచి నడచెను. నడుచుచు గంతులువేయుచు, దేవుని స్తుతించుచు వారితో కూడ దేవాలయములోనికి వెళ్లెను [అపొ 3:8]

4. పేతురు స్వస్థపరచిన పక్షవాయువు కలిగిన వాని పేరేమి ? అతడు ఎంతకాలము పక్షవాయువుతో ఉండెను ?

.పేతురు స్వస్థపరచిన పక్షవాయువు గలవాడు ఐనయా. అతడు ఎనిమిది ఏండ్లు పక్షవాయువుతో ఉండెను. [అపొ 3:33]

5. ఐనయా స్వస్థత పొందినది చూచి ఎవరు ప్రభువు తట్టు తిరిగిరి ?

లుద్దలోను షారోనులోను కాపురమున్న వారందరును ఐనయాను చూచి ప్రభువు తట్టు తిరిగిరి, [అపొ 9:35]

6. యొప్పే పట్టణములోనున్న శిష్యురాలి పేరేమి ? ఆమె యొక్క సత్ క్రియలు ఏవి ?

యొప్పే పట్టణములో తబితా అను శిష్యురాలు ఉండెను. ఆమెకు బాషాంతరమున దొర్కా అని పేరు. ఆమె సత్ క్రియలను ధర్మకార్యములను బహుగా చేయుచుండెను. [అపొ 9:36]

7. దొర్కాలను పరుండబెట్టిన మేడ గదిలోనికి పేతురు వెళ్లినప్పుడు అచ్చటయున్న విధవరాండ్రందరు ఏమి చేసిరి ?

విధవరాండ్రందరు యేడ్చుచు, దొర్కా తమతో కూడ ఉన్నప్పుడు కుట్టిన అంగీలను వస్త్రములను చూపుచు అతని యెదుట నిలిచిరి. [అపొ 9:39]

8. దొర్కాను సజీవముగా లేపినది వినిన యొప్పే పట్టణపువారు ఏమి చేసిరి ?

యొప్పే పట్టణపు అనేకులు ప్రభువునందు విశ్వాసముంచిరి.. [అపొ 9:42]

9. ప్రభువు ఎప్పుడు మన మూలముగా అద్భుతకార్యములను చేయును ?

మనము కూడ ప్రభువుయొక్క శక్తిని విశ్వసించిన యెడల ప్రభువు మన మూలముగా అద్భుతకార్యములను చేయును [నీతిబోధ]

VIII. **క్లుప్తముగా జవాబులు వ్రాయుము**:

1. పేతురు శృంగార ద్వారము యొద్ద కూర్చొనియుండిన కుంటివానిని ఏ విధముగా స్వస్థపరచెను ?

   పేతురును యోహానును వానిని తేరిచూచి "మా తట్టు చూడుమనిరి". వాడు వారియొద్ద ఏమైన దొరుకునని కనిపెట్టుచు వారియందు లక్ష్యముంచెను. అంతట పేతురు, వెండి బంగారము నా యొద్ద లేదుగాని నాకు కలిగినదే నీ కిచ్చుచున్నాను. నజరేయుడైన యేసు క్రీస్తు నామమున నడువుమని చెప్పి వాని కుడి చెయ్యి పట్టుకొని లేవనెత్తెను. వెంటనే వాని పాదములును, చీలమండలును బలము నొందెను. వాడు దిగ్గున లేచి నడిచెను. [అపొ 3:4-7]

2. పేతురు ఎనిమిది యేండ్లుగా పక్షవాయువుతో యున్న ఐనయాను ఏ విధముగా స్వస్థపరచెను ?

   పేతురు ఐనయాను చూచి, ఐనయా యేసుక్రీస్తు నిన్ను స్వస్థపరచుచున్నాడు, నీవు లేచి నీ పరుపును నీవే పరుచుకొనుమని అతనితో చెప్పగా, వెంటనే అతడు లేచెను. [అపొ 9:34]

3. పేతురు తబితాను ఏవిధముగా ప్రాణముతో లేపెను ?

   పేతురు అందరిని వెలుపలికి పంపి మోకాళ్లూని ప్రార్థనచేసి, ఆకాశమువైపు తిరిగి - తబితా లెమ్మనగా ఆమె కన్నులు తెరచి పేతురు చూచి లేచి కూర్చుండెను. అప్పుడామెకు చెయ్యి ఇచ్చి లేవనెత్తి, పరిశుద్ధులను విధవరాండ్రను పిలిచి ఆమెను సజీవురాలనుగా వారికి అప్పగించెను. [అపొ 9:40.41]

VIII. **నీతిబోధ** :- మనము కూడ ప్రభువుయొక్క శక్తిని విశ్వసించిన యెడల ప్రభువు మన మూలముగా అద్భుతకార్యములను చేయును

\- - - - - -

Standard - 7 పాఠము - 16

## కొర్నేలి ఇంటివారి రక్షణ [అపొ. అధ్యా. 10.]

I. **కంఠత వాక్యము:**

**రోమా 10:12,13:-** యూదుడని గ్రీసుదేశస్థుడని బేధము లేదు. ఒక్క ప్రభువేఅందరికిప్రభువైయుండి, తనకు ప్రార్ధన చేయు వారందరి యెడల కృపచూపుటకు ఐశ్వర్య వంతుడైయున్నాడు. ఎందుకనగా, ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును.

II. **జతపరచుము**:

1. కొర్నేలీ - శతాధిపతి [అపొ 10:1]
2. కొర్నేలీ _ దేవునియందు భయభక్తులుగలవాడు [అపొ 10:2]
3. కొర్నేలీ - భక్తిపరుడు [అపొ 10:1]
4. కొర్నేలీ - నీతిమంతుడు [అపొ 10:25]
5. సీమోను - చర్మకారుడు [అపొ 10:6]

III. **ఖాళీలను పూర్తిచేయుము**:

1. కొర్నేలీ అను ఒక భక్తిపరుడు ______________ లో ఉండెను. [కైసరు]
2. _____________ యొప్పె పట్టణమందున్న పేతురు యొద్దకు మనుష్యులను పంపెను. [కొర్నేలీ]
3. కొర్నేలీ, పేతురును తన ఇంటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలను వినవలెనని___________________ వలన బోధింపబడెనని చెప్పిరి. [పరిశుద్ధ దూత]
4. కొర్నేలీ నీ ప్రార్ధన వినబడెను. నీ ధర్మ కార్యములు __________________________ జ్ఞాపకముంచబడియున్నవి. [దేవుని సముఖమందు]
5. దేవుడు నజరేయుడైన యేసును ___________________ తోను, _________ తోను అభిషేకించెను. [పరిశుద్ధాత్మ, శక్తి]
6. పేతురు ఈ మాటలు ఇంక చెప్పుచుండగా అతని బోధ ___________________________ పరిశుద్ధాత్మ దిగెను.

   [విన్నవారందరిమీదికి]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము** :

1. కొర్నేలీకి ఏ వేళయందు దేవుని దూత అతనికి దర్శనమందు తేటగా కనబడేను ?

   పగలు మూడు గంటల వేళ [అపొ 10:3]

2. పేతురు ఎన్ని గంటలకు ప్రార్థించుటకు మిద్దెమీదికెక్కెను ?

పగలు పండ్రెండు గంటలకు [అపొ 10:9]

3. పగలు పండ్రెండు గంటలకు ప్రార్థించునప్పుడు దర్శనము చూచినది ఎవరు ?

పేతురు [అపొ 10:10]

4. పేతురును పిలుచుకొని వచ్చుటకు కొర్నేలీ ఎంత మందిని పంపెను ?

ముగ్గురును [అపొ10:19]

5. నీతిమంతుడును, దేవునికి భయపడువాడును, యూద జనులందరి వలన మంచి పేరు పొందినవాడు ఎవడు ?

కొర్నేలీ [అపొ 10:22]

6. కొర్నేలీ ఇంటివారికి బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించినది ఎవరు ?

పేతురు [అపొ 10"48]

7. అన్య జనులమీద పరిశుద్ధాత్మ వరము ఎవరి ఇంటిలో కుమ్మరింపబడెను ?

కొర్నేలీ ఇంటిలో [అపొ10:44]

V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>

1. "పేతురూ, నీవు లేచి చంపుకొని తినుము" [అపొ10:13]

**ఎవరు** : దేవుడు **ఎవరితో** : పేతురుతో

2. [a] "నీ ప్రార్థనలును నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరియున్నవి"

[b] "పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము"

[c] "అతడు సముద్రపు దరినున్న సీమోనను ఒక చర్మకారుని ఇంట దిగియున్నాడు" [అపొ 10:4,5]

**ఎవరు** : దేవదూత **ఎవరితో** : కొర్నేలీతో

3. [a] "ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకుచున్నారు"

[b] "నీవు లేచి సందేహింపక క్రిందికి దిగి వారితో కూడ వెళ్లుము"

[c] "నేను వారిని పంపియున్నాను" [అపొ 10:19,20]

**ఎవరు** : ఆత్మ **ఎవరితో** : పేతురుతో

4. "ఇదిగో మీరు వెదకువాడను నేనే. మీరు వచ్చిన కారణమేమి ?" [అపొ 10:21]

**ఎవరు** : పేతురు **ఎవరితో** : కొర్నేలీ ద్వారా పంపబడిన మనుష్యులతో

5. "నీవు లేచి నిలువుము. నేను కూడా నరుడనే" [అపొ 10:26}

**ఎవరు** : పేతురు **ఎవరితో** : కొర్నేలీతో

6. [a] "నన్ను పిలిచినప్పుడు అడ్డమేమియు చెప్పక వచ్చితిని"

[b] "ఎందు నిమిత్తము నన్ను పిలువనంపితిరో దానిని గూర్చి అడుగుచున్నాను." [అపో 10:29]

**ఎవరు** : పేతురు **ఎవరితో** : కొర్నేలీ ఇంటిలో కూడియున్నవారితో

7. [a] "నీవు వచ్చినది మంచిది"

[b] "ప్రభువు నీకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై ఇప్పుడు మేమందరము ద్వని యెదుట ఇక్కడ కూడియున్నాము" [అపో 10:33]

**ఎవరు** :కొర్నేలీ **ఎవరితో** : పేతురుతో

**VI. <u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము:</u>**

1. కొర్నేలీ ఎవరు ? అటడు ఎచ్చట నివసించుచుండెను ?

కొర్నేలీ ఇటలీ పటాలములో శతాధిపతియై యుండెను. అతడు కైసరులో నివసించుచుండెను. [అపో 10:1]

2. కొర్నేలీ చేసిన ఏఏ కార్యములు దేవుని సన్నిధికి జ్ఞాపకార్ధముగా చేరినవి ?

కొర్నేలీ చేసిన ప్రార్ధనలును ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్ధముగా చేరెను. [అపో 10:4]

3. పేతురు యొక్క మారు పేరేమి ? పేతురును పిలిపించుటకు కొర్నేలీతో చెప్పినది ఎవరు ?

పేతురుయొక్క మారు పేరు సీమోను. అతనిని పిలిపింపుమని దేవదూత కొర్నేలీతో చెప్పెను. [అపో 10:5]

4. పేతురు ఎచ్చట దిగియున్నాడని దేవదూత కొర్నేలీతో చెప్పెను ?

పేతురు యొప్పే పట్టణమందు సీమోను అను ఒక చర్మకారుని ఇంట దిగి యున్నాడని కొర్నేలీతో చెప్పెను [అపో 10:6]

5. తనతో మాటలాడిన దేవదూత వెళ్లిన పిమ్మట కొర్నేలీ ఏమి చేసెను ?

తనతో మాటలాడిన దేవదూత వెళ్లిన పిమ్మట కొర్నేలీ తన ఇంటి పనివారిలో ఇద్దరిని, తన యొద్ద ఎల్లప్పుడు కనిపెట్టుకొనియుండు వారిలో భక్తి పరుడగు ఒక సైనికుని పిలిచి, వారికి ఈ సంగతులన్నియు వివరించి వారిని యొప్పేకు పంపెను. [అపో 10:7,8]

6. సీమోను ఇంటిలో దిగియున్న పేతురు ఎప్పుడు పరవశుడై దర్శనమును చూచెను ?

పగలు పండ్రెండు గంటలకు పేతురు ప్రార్థన చేయుటకు మిద్దెమీదికెక్కెను. అతడు మిక్కిలి ఆకలిగొని బోజనము చేయగోరెను.. ఇంటివారు సిద్ధము చేయుచుండగా అతడు పరవశుడై దర్శనము చూచెను. [అపొ 10:9,10]

7. దేవుడు పవిత్రము చేసిన వాటిని నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని దేవుడు ఎవరితో ఎని మారులు పలికెను ?

దేవుడు పవిత్రము చేసిన వాటిని నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని దేవుడు పేతురుతో ముమ్మారు పలికెను. [అపొ 10:15,16]

8. పేతురు దర్శనములో చూచిన పాత్ర ఎచ్చటికి ఎత్తబడెను ? పేతురు ఆ దర్శనమును గూర్చి యోచించుచుండగా అతనితో మాటలాడినది ఎవరు ?

పేతురు దర్శనములో చూచిన పాత్ర ఆకాశమునకు ఎత్తబడెను. పేతురు ఆ దర్శనమును గూర్చి యోచించుచుండగా ఆత్మ అతనితో మాటలాడెను.[అపొ 10:16,19]

9. కొర్నేలీ ద్వారా పంపబడిన మనుష్యులు సీమోనుయొక్క వాకిట నిలిచి యున్నప్పుడు, ఆత్మ పేతురుకు ఇచ్చిన ఆలోచన ఏమి ?

కొర్నేలీ ద్వారా పంపబడిన మనుష్యులు సీమోనుయొక్క వాకిట నిలిచి యున్నప్పుడు, ఆత్మ, ఇదిగో ముగ్గురు మనుష్యులు నిన్ను వెదకుచున్నారు. నీవు లేచి క్రిందికి దిగి, సందేహింపక
వారితో కూడ వెళ్లుము. నేను వారిని పంపియున్నానని చెప్పెను. [అపొ 10:19]

10. పేతురుతోకూడ కొర్నేలీ ఇంటికి వెళ్లినవారు ఎవరు ? కొర్నేలీ ఎవరిని పిలిపించి పేతురు కొరకు కనిపెట్టుకొని యుండెను ?

పేతురు యొప్పే వారైన కొందరు సహోదరులును కొర్నేలి ఇంటికి వెళ్లిరి. కొర్నేలీ తన బందువులను, ముఖ్య స్నేహితులను పిలిపించి పేతురు కొరకు కనిపెట్టుకొని యుండిరి. [అపొ 10:23,24]

11. పేతురున చూచిన వెంటనే కొర్నేలీ ఏమి చేసెను ? పేతురు అతనితో ఏమి చెప్పెను ?

పేతురు లోపలికి రాగానే కొర్నేలీ అతనిని ఎదుర్కొని అతని పాదములమీద పడి నమస్కారము చేసెను. అందుకు పేతురు, "నీవు లేచి నిలువుము" నేనుకూడా నరుడనే అని చెప్పి అతనిని లేపెను. [అపొ 10:25,26]

12. యూదునికి ఏది ధర్మము కాదని పేతురు కొర్నేలీ ఇంటివారికి చెప్పెను ?

అన్యజాతివారితో సహవాసము చేయుటయైనను అట్టివారిని ముట్టుకొనుటయైనను యూదునకు ధర్మము కాదని పేతురు కొర్నేలీ ఇంటివారితో చెప్పెను .[అపొ 10:28]

13. యొప్పే పట్టణమందు పేతురు చూచిన దర్శనము ద్వారా దేవుడు అతనికి చూపిన సత్యమేమి ?

ఏ మనుష్యుడు నిషేధింప తగినవాడనియైనను అపవిత్రుడనియైనను చెప్పకూడదను సత్యమును దేవుడు పేతురు చూచిన దర్శనము ద్వారా అతనికి చూపించెను. [అపొ 10:28]

14. కొర్నేలీ అతని ఇంటివారు ఎందుకు దేవుని యెదుట కూడి యుండిరి ?

దేవుని ద్వారా పేతురుకు ఆజ్ఞాపించినవన్నియు వినుటకై కొర్నేలీయు అతని ఇంటి వారందరును దేవుని యెదుట కూడి యుండిరి [అపొ 10:32]

15. దేవుడు ఎవరిని అంఈకరించునని పేతురు కొర్నేలీ ఇంటివారితో చెప్పెను ?

ప్రతి జనులలోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువారిని దేవుడు అంగీకరించునని పేతురు కొర్నేలీ ఇంటి వారితో చెప్పెను [అపొ 10:35]

16. దేవుడు ఎవరిని పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెను ? ఆయన ఎటువంటివాడుగా భూమిమీద సంచరించెను ?

దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెను. దేవుడు ఆయనకు తోడైయుండెను. గనుక మేలుచేయుచు అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెను. [అపొ 10:38]

17. కొర్నేలీ ఇంటిలో పేతురు మాటలాడుచున్నప్పుడు ఏమి సంభవించెను ?

కొర్నేలీ ఇంటిలో పేతురు మాటలాడుచుండగా అతని బోధ విన్నవారందరిమీదికి పరిశుద్ధాత్మ దిగెను.[అపొ 10:44]

18. పేతురుతో కూడ యొప్పే పట్టణమునకు వచ్చిన సున్నతి పొందిన విశ్వాసులు ఎందుకు విభ్రాంతినొందిరి ?

కొర్నేలీయు అతని ఇంటియందు కూడియున్న వారు భాషలతో మాటలాడుచు దేవుని ఘనపరచుచుండగా
పేతురుతో కూడ వచ్చిన సున్నతి పొందిన విశ్వాసులందరు పరిశుద్ధాత్మ వరము అన్యజనులమీద సయితము కుమ్మరింపబడుట చూచి విభ్రాంతినొందిరి. [అపొ 10:45,46]

19. కొర్నేలికిని అతని ఇంటివారికిని బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించినది ఎవరు ? అప్పుడతడు చెప్పినది ఏమి?

మనవలె పరిశుద్ధాత్మను పొందిన వీరు బాప్తిస్మము పొందకుండ ఎవడైనను నీళ్లను ఆటంకము చేయగలడా అని చెప్పి, యేసుక్రీస్తు నామమందు వారు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపించెను. [అపొ 10:47,48]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. కొర్నేలీయొక్క గుణశీలములు వ్రాయుము ?

   1. కొర్నేలీ నీతిమంతుడు.
   2. భక్తిపరుడు
   3. తన ఇంటివారందరితోకూడ దేవునియందు భయభక్తులు కలవాడు
   4. ప్రజలకు బహు ధర్మము చేయువాడు
   5. ఎల్లప్పుడు దేవునికి ప్రార్థన చేయువాడు
   6. యూద జనులందరివలన మంచి పేరు పొందినవాడు

2. కొర్నేలీ చూచిన దర్శనమేమి ? దేవదూత ద్వార అతనికివ్వబడిన ఆలోచన ఏమి ?

పగలు ఇంచుమించు మూడు గంటల వేల దేవదూత అతనియొద్దకు వచ్చి - కొర్నేలీ అని పిలుచుట దర్శనమందు తేటగా అతనికి కనబడెను. దేవుని దూత అతనితో నీ ప్రార్థనలను నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరియున్నవి. ఇప్పుడు నీవు యొప్పేకు మనుష్యులను పంపి, పేతురు అను మారు పేరుగల సీమోనును పిలిపింపుము. అతడు సముద్రము దరినున్న సీమోనను చర్మకార్ని ఇంట దిగియున్నాడని అతనితో చెప్పెను. [అపొ 10:3,5,6]

3. కొర్నేలీ పంపిన మనుష్యులు పేతురుతో ఏమి చెప్పిరి ?

కొర్నేలీ పంపిన మనుష్యులు పేతురుతో, నీతిమంతుడును, దేవునికి భయపడు వాడును, యూద జనులందరివలన మంచి పేరు పొందినవాడునైన శతాధిపతియైన కొర్నేలియను మనుష్యుడున్నాడు. అతడు నిన్ను తన ఇంటికి పిలువనంపించి నీవు చెప్పు మాటలను వినవలెనని పరిశుద్ధదూత వలన బోధింపబడెనని చెప్పిరి. [అపొ 10:22]

**VIII. వివరించి వ్రాయుము:**

1. పేతురు యొప్పే పట్టణములో నున్నప్పుడు చూచిన దర్శనమేమి ? ఆ దర్శనము ద్వారా దేవుడు పేతురుకు గ్రహింపజేయబడిన సత్యమేమి ?

పేతురు యొప్పే పట్టణములో నున్నప్పుడు, ఆకాశము తెరువబడుటయు, నాలుగు చెంగులు పట్టి దింపబడిన పెద్ద దుప్పటివంటి యొక విధమైన పాత్ర భూమికి దిగి వచ్చుటయు చూచెను. అందులో భూమియందుండు సకల విధములైన చతుష్పాద జంతువులును, ప్రాకు పురుగులును, ఆకాశ పక్షులును ఉండెను. అప్పుడు పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దము అతనికి వినబడెను.

అయితే పేతురు - వద్దు ప్రభువా, నిషిద్ధమైనది అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును తినలేదని చెప్పగా, దేవుడు పవిత్రము చేసిన వాటిని నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని మరల రెండవమారు ఆ శబ్దము అతనికి వినబడెను. ఆలాగు ముమ్మారు జరిగెను.. వెంటనే ఆ పాత్ర ఆకాశమునకు ఎత్తబడెను.

ఏ మనుష్యునినైనను నిషిద్ధమైనవాడు అపవిత్రుడని చెప్పకూడదను సత్యమును ఈ దర్శనము ద్వారా దేవుడు పేతురుకు గ్రహింప జేసెను. [అపొ 10:11-16]

2. కొర్నేలీయొక్క ఇంటిలో పేతురు చేసిన ప్రసంగముయొక్క సారాంశము వ్రాయుము

కొర్నేలీ ఇంటిలో పేతురు :-

1. దేవుడు పక్షపాతి కాడనియు
2. యేసుక్రీస్తు అందరికి ప్రభువు. ఆయన ద్వారా దేవుడు సమాదానకరమైన సువార్తను ప్రకటించెననియు
3. దేవుడు నజరేయుడైన యేసును పరిశుద్ధాత్మతోను శక్తితోను అభిషేకించెననియు, దేవుడు ఆయనకు తోడైయుండెను గనుక ఆయన మేలుచేయుచు అపవాదిచేత పీడింపబడిన వారినందరిని స్వస్థపరచుచు సంచరించుచుండెననియు
4. ప్రభువైన యేసుక్రీసు సజీవులకును మృతులకును దేవునిద్వారా నియమింపబడిన న్యాయాధిపతియనియు
5. ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాప క్షమాపణ పొందుననియు ప్రసంగించెను. [అపొ 10:34-43]

3. కొర్నేలీ ఇంటివారి రక్షణ కొరకు దేవుడు ఎటువంటి క్రియచేసెనో వివరించుము ?

శతాధిపతియైన కొర్నేలీయొక్క ప్రార్ధనలు ధర్మకార్యములు దేవుని సన్నిధికి జ్ఞాపకార్ధముగా చేరినందున, కృపగల దేవుడు కొర్నేలీయు అతని యింటివారును రక్షింపబడు ఉద్దేశముతో తన దూతను కొర్నేలీయొద్దకు పంపెను. దూత కొర్నేలికి దర్శనమై నీవు యొప్పే పట్టణమునకు మనుష్యులను పంపి పేతురు అను మారుపేరుగల సీమోనును పిలిపించుము. నీవు చేయవలసినది అతడు నీకు తెలుపునని చెప్పెను.

ఇదే వేళలో  యొప్పే పట్టణములోనున్న పేతురునకు దేవుడు ఒక దర్శనమును చూపెను. ఆ దర్శనమందు ఆకాశము తెరువబడుటయు నాలుగు చెంగులు పట్టిదింపబడిన పెద్ద దుప్పటివంటి ఒఅక విధమైన పాత్ర భూమిమీదికి దిగి వచ్చుటయు చూచెను.అందులో భూమియందుండు సకల విధములైన చతుష్పాద జంతువులును, ప్రాకు పురుగులును, ఆకాశ పక్షులును ఉండెను. అప్పుడు పేతురూ, నీవు లేచి చంపుకొని తినుమని ఒక శబ్దము అతనికి వినబడెను.

అయితే పేతురు - వద్దు ప్రభువా, నిషిద్దమైనది అపవిత్రమైనది ఏదైనను నేనెన్నడును తినలేదని చెప్పగా, దేవుడు పవిత్రము చేసిన వాటిని నిషిద్ధమైన వాటినిగా ఎంచవద్దని మరల రెండవమారు ఆ శబ్దము అతనికి వినబడెను. ఆలాగు ముమ్మారు జరిగెను.. వెంటనే ఆ పాత్ర ఆకాశమునకు ఎత్తబడెను. ఏ మనుష్యునినైనను నిషిద్ధమైనవాడు అపవిత్రుడని చెప్పకూడదను సత్యమును ఈ దర్శనము ద్వారా దేవుడు పేతురుకు గ్రహింప జేసెను. ఈ విధముగా కొర్నేలీద్వారా పంపబడిన మనుష్యులు పేతురును చూచుటకు

ముందుగానే అతని హృదయమును దేవుడు సిద్దపరచెను. అందువలననే కొర్నేలీద్వారా పంపబడిన మనుష్యులు పేతురును వెదకి వచ్చినప్పుడు, అతడు వారిని అంగీకరించి ఆత్మ నడిపింపును బట్టి వారితో కూడ కైసరయ పట్టణమునకు వెళ్లెను. కొర్నేలీ తన బంధువులను ముఖ్య స్నేహితులను పిలిపించి వారి కొరకు కనిపెట్టుకొనియుండెను.

పేతురు దేవుని యొక్క మాటలు చెప్పుచుండగా అతని బోధ విన్నవారందరి మీదికి పరిశుద్ధాత్మ దిగెను. అప్పుడు పేతురు వారికి బాప్తీస్మము ఇవ్వవలెనని ఆజ్ఞాపించెను. ఈ విధముగా కొర్నేలీ యింటివారి రక్షణ కొరకు దేవుడు క్రియచేసెను. [అపొ. అధ్యా. 10]

**IX.** <u>నీతిబోధ</u>::- **తన్ను గూర్చి మొర్రపెట్టువారందరిని, ఎటువంటి బేధము లేకుండ, దేవుడు రక్షించుదురు.**

**ఉత్తమమును, యధార్థమైన హృదయముతో ఆయనను వెదకువారినందరిని ఆయన అంగీక రించుదురు..**

- - - - -

Standard - 7 పాఠము - 17

## పేతురు చెరసాలలోనుండి విడుదల చేయుట [అపొ 12:1-23]

**I.** **<u>కంఠత వాక్యము</u>:**

**<u>I కొరింథీ. 12: 25,26</u>:-** అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒక దాని నొకటి ఏకముగా విమర్శించులాగున దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి, శరీరమును అమర్చియున్నాడు .కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడును ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడ సంతోషించును.

**II.** **<u>జతపరచుము</u>:**

| | | | |
|---|---|---|---|
| 1. | హేరోదు రాజు | - యాకోబును చంపెను | [అపొ 12:2] |
| 2. | హేరోదు రాజు | - పురుగులు పడి ప్రాణము విడిచినవాడు | [అపొ 12:23] |
| 3. | యోహాను సహోదరుడు | - యాకోబు | [అపొ 12:2] |
| 4. | యోహాను తల్లి | - మరియ | [అపొ 12:12] |
| 5. | రోదె | - ఆలకించుట | [అపొ 12:13] |

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u>:**

1. పేతురు చెరసాలలో ఉంచబడెను.____________ అతని కొరకు _____________దేవునికి ప్రార్థన చేయుచుండెను. [సంఘము, ఆసక్తితో]
2. పేతురు ____________ సంకెళ్లతో బంధింపబడి ఇద్దరు _______________ మధ్య నిద్రించుచుండెను. [రెండు, సైనికుల]
3. పేతురును దేవదూత పట్టణమునకు పోవు__________________ యుద్దకు వచ్చినప్పుడు_______________ అదే వారికి తెరుచుకొనెను. [ఇనుప గవిని, దానంతట]
4. __________ తలవాకిట తలుపు తట్టుచుండగా, రోదే అను ఒక చిన్నది ఆలకించుటకు వచ్చెను. [పేతురు]

5. మరియ యింట ప్రార్థించువారు తలుపు తీసి_____________ చూచి విభ్రాంతి నొందిరి. [పేతురును]

6. హేరోదు పేతురును వెదకినప్పుడు అతడు కనబడనందున ____________________ విమర్శించి వారిని చంప నాజ్ఞాపించెను. [కావలివారిని]

7. ____________ రాజ వస్త్రములు ధరించుకొని న్యాయపీఠముమీద కూర్చుండి వారి యెదుట __________________ చేసెను. [హేరోదు, ఉపన్యాసము}

**IV. <u>ఒక్క మాటతో జవాబు వ్రాయుము</u>:**

1. హేరోదు పేతురును పట్టుకొనబోవునప్పుడు, అప్పుడు ఏపండుగల దినములుగా యుండెను ?

   పులియని రొట్టెల పండుగలు [అపొ 12:3]

2. పేతురును చెరసాలనుండి బయటికి తెచ్చినది ఎవరు ?

   ప్రభువు దూత [అపొ 12:7]

3. రోదే పేతురు స్వరము విని తలుపు తీయక ఎందుకు పరుగెత్తెను ?

   సంతోషము చేత [అపొ 12:14]

4. హేరోదుయొక్క ఉపన్యాసము వినిన జనులు ఏమని చెప్పి కేకలు వేసిరి ?

   దేవుని స్వరమని చెప్పి కేకలువేసిరి. [అపొ 12:22]

5. దేవదూత మొత్తినందున పురుగులు పడి ప్రాణము విడిచినవాడు ఎవడు ?

   హేరోదురాజు [అపొ 12:23]

**V. <u>ఎవరు ? ఎవరితో చెప్పిరి ?</u>**

1. "త్వరగా లెమ్ము. నీవు నడుము కట్టుకొని చెప్పులు తొడుగుకొనుము. నీ వస్త్రమును పైన వేసుకొని నా వెంబడి రమ్ము" [అపొ 12:7,8]

   **ఎవరు** : ప్రభువు దూత **ఎవరితో** : పేతురుతో

2. "పేతురు తలుపు దగ్గర నిలుచున్నాడు" [అపొ 12:14]

   **ఎవరు** : రోదే **ఎవరితో** : మరియయొక్క యింటిలో ప్రార్థించుచున్నవారితో

3. "నీవు పిచ్చిదానివి " [అపొ 12:15]

   **ఎవరు** : మరియ యింటిలో ప్రార్థించువారు **ఎవరితో** : రోదేతో

4. "ఇది దైవ స్వరమేకాని మానవ స్వరము కాదు" [అపొ 12:22]

**ఎవరు** : తూరీయులు సీదోనీయులు **ఎవరితో** : హేరోదు రాజు యెదుట.

VI. **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము</u>**:

1. హేరోదు రాజుయొక్క ఏ కార్యములు యూదులకు ఇష్టముగా యుండెను ?

    సంఘపువారిలో కొందరిని బాధపెట్టుటయు బలత్కారముగా పట్టుకొనుటయు యోహాను సహోదరుడైన యాకోబును చంపుటయు యూదులకు ఇష్టమైన కార్యములుగా యుండెను. [అపొ 12:1]

2. హేరోదు పేతురును ఏ పండుగల దినములయందు పట్టుకొని చెరసాలలో వేసెను ? ఏ పండుగల దినములయందు అతనిని ప్రజలయొద్దకు తేవలెనని ఉద్దేశించెను ?

    పులియని రొట్టెల పండుగ దినములయందు పట్టుకొని చెరలో వేసెను. పస్కా పండుగైన పిమ్మట ప్రజలయొద్దకు తేవలెనని ఉద్దేశించెను [అపొ 12:2.3]

3. పేతురు చెరసాలలో ఉంచబడినప్పుడు సంఘపువారు ఏమి చేయుచుండిరి ?

    పేతురు చెరసాలలో ఉంచబడినప్పుడు సంఘపువారు అతని కొరకు ఆసక్తితో దేవునికి ప్రార్థించుచుండిరి [అపొ 12:5]

4. హేరోదుద్వారా చెరసాలలో ఉంచబడిన పేతురు ఎప్పుడు ఎవరిద్వారా చరసాలలో నుండి విడుదల చేయబడెను ?

    హేరోదు రాజు పేతురును వెలుపలికి తీసుకొని రావలెనని యుండగా, ఆ రాత్రియే ప్రభువు దూతద్వారా విడుదల చేయబడెను. [అపొ 12:6.7]

5. పేతురును చెరసాలలో పెట్టినది ఎవరు ? ఎవరి ద్వారా విడుదల చేయబడెను ?

    హేరోదురాజు పేతురును చెరసాలలో ఉంఛెను. ప్రభువు దూత ద్వారా విడుదల చేయబడెను. [అపొ12:4,7,10]

6. తాను దర్శనమును చూచుచున్నానని తలంచిన పేతురుకు, తెలివి వచ్చినప్పుడు అతడు ఏమి చెప్పెను ?

    ప్రభువు తన దూతను పంపి హేరోదు చేతిలోనుండియు, యూద ప్రజలు నాకు చేయ నుద్దేశించిన వాటన్నిటి నుండియు నన్ను తప్పించియున్నాడని ఇప్పుడు నాకు నిజముగా తెలియునని చెప్పెను [అపొ 12:11]

7. చెరసాలలోనుండి బయటికి వచ్చిన పేతురు ఎవరి యింటికి వెళ్లెను ? ఆ యింటిలోనున్నవారు అప్పుడు ఏమి చేయుచుండిరి ?

చెరసాలలోనుండి బయటికి వచ్చిన పేతురు మార్కు అను మారు పేరుగల యోహాను తల్లియైన మరియ యింటికి వచ్చెను. అక్కడ అనేకులు కూడి ప్రార్థన చేయుచుండిరి. [అపొ12:12]

8. పేతురు స్వరమును గుర్తుపట్టిన రోదే అను చిన్నది సంతోషముతో ఏమి చేసెను ?

పేతురు స్వరమును గుర్తుపట్టిన రోదే సంతోషముతో తలుపు తీయక లోపలికి పరుగెత్తుకొనిపోయి, పేతురు తలుపు దగ్గర నిలుచున్నాడని తెలిపెను, [అపొ 12:14]

9. రోదే చప్పినది వినప్పుడు, ప్రార్థించుచున్నవారు దానికి బదులు ఏమి చెప్పిరి ?

రోదే చప్పినది వినప్పుడు, ప్రార్థించుచున్నవారు, నీవు పిచ్చిదానివనిరి. తట్టినది పేతురు దూత అనిరి. [అపొ 12:15]

10. మరియ యింటిలో ప్రార్థించుచున్నవారు విబ్రాంతి నొందుటకు కారణమేమి ? వారితో పేతురు ఏమి చెప్పెను ?

మరియ యింటిలో ప్రార్థించుచున్నవారు పేతురును చూచినందున విబ్రాతి నొందిరి. పేతురు - ఊరకుండుడని వారికి సైగచేసి, ప్రభువు తన్ను చెరసాలలోనుండి ఏలాగు తీసుకవచ్చెనో వారికి వివరించి, యాకోబుకును సహోదరులకును ఈ సంగతి తెలియజేయుడని చెప్పి బయలుదేరి వేరొకచోటికి వెళ్లెను. [అపొ 12:16,17]

11. హేరోదు ఎవరిమీద అత్యాగ్రహముతో యుండెను ? వారు ఎవరిని తమ పక్షముగా చేసుకొని సమాదాన పడవలెనని వేడుకొనిరి ?

తూరీయులమీదను సీదోనీయులమీదను హేరోదుకు అత్యాగ్రహము కలిగినందున, హేరోదు అంత:పురమునకు పై విచారణ కర్తయగు బ్లాస్తును తమ పక్షముగా చేసుకొని సమాదానపడవలెనని వేడుకొనిరి. [అపొ 12:20]

12. ప్రభువు దూత హేరోదును ఎందుకు మొత్తెను ? హేరోదు ఏవిధముగా ప్రాణము విడచెను ?

హేరోదు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను. గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను. [అపొ 12:23]

## VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u> :

1. ప్రభువు దూత ద్వారా చెరసాలనుండి పేతురు విడుదల చేయబడి ,అరియ యింటి తలుపు తట్టుచున్నప్పుడు ఏమి సంభవించెను ?

పేతురు మరియ యింటి తలవాసిటి తలుపు తట్టుచుండగా, రోదే అను ఒక చిన్నది ఆలకించుటకు వచ్చెను.

ఆమె పేతురు స్వరమును గుర్తుపట్టి, సంతోషము చేత తలుపు తీయక లోపలికి పరుగెత్తు కొని పోయి, పేతురు తలుపు దగ్గర నిలుచున్నాడని తెలిపెను. అందుకు వారు నీవు పిచ్చి దానివనిరి. అయితే తాను చెప్పినదే నిజమని ఆమె దృఢముగా చెప్పినప్పుడు వారు - అతని దూత అనిరి. పేతురు ఇంకను తట్టుచున్నందున వారు తలుపు తీసి అతనిని చూచి విభ్రాంతి నొందిరి. [అపొ 12:13-16]

2. హేరోదు ప్రభువు దూత చేత ఎందుకు మొత్తబడెను ? వివరించుము ?

నియమింపబడిన దినమందు హేరోదు రాజు వస్త్రములు ధరించుకొని న్యాయపీఠముమీద కూర్చుండి వారియొద్ద ఉపన్యాసము చేయగా, జనులు ఇదిదైవ స్వరమే గాని మనుష్య స్వరముకాదని కేకలు వేసిరి. అతడూ దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను. గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను.[అపొ12:21-23]

**VIII. <u>వివరించి వ్రాయుము</u>:**

1. హేరోదు ద్వారా చెరసాలలో ఉంచబడిన పేతురు ఏ విధముగా దానిలోనుండి విడుదల పొందెనో వివరించి వ్రాయుము ?

హేరోదు పేతురును వెలుపలికి తీసుకొని రావలెనని యుండగా, ఆ రాత్రియే పేతురు రెండు సంకెళ్లతో బంధింపబడి యిద్దరు సైనికుల మధ్య నిద్రించుచుండెను. మరియు కావలి వారు తలుపు ఎదుట చెరచాల కాచుకొనియుండిరి. అప్పుడు ప్రభువు దూత అతని దగ్గర నిలిచెను. అతడుండిన గదిలో వెలుగు ప్రకాశించెను. దూత పేతురు ప్రక్కన తట్టి - త్వరగా లెమ్మని చెప్పి అతని లేపగా అతని సంకెళ్లు అతని చేతులనుండి ఊడిపడెను.

అప్పుడు దూత పేతురుతో, నీవు నడుము కట్టుకొని చెప్పులు తొడుగుకొనుము. నీ వస్త్రమును పైన వేసుకొని నా వెంబడి రమ్మని పేతురుతో చెప్పెను. అతడ వెలుపలికి వచ్చి దూత వెంబడి వెళ్లి దూత వలన జరిగినది నిజముగా జరిగెనని గ్రహింపక, తనకు దర్శనము కలిగెనని తలంచెను.

మొదటి కావలి రెండవ కావలిని దాటి పట్టణమునకు పోవు ఇనుప గవినియొద్దకు వచ్చినప్పుడు తానంతట అదే వారికి తెరుచుకొనెను. వారు బయలుదేరి ఒక వీది దాటిన

వెంటనే దూత అతనిని విడిచిపోయెను. పేతురుకు తెలివివచ్చి, ప్రభువు తన దూతను పంపి హేరోదు చేతిలోనుండియు, యూద ప్రజలు నాకు చేయ నుద్దేశించిన వాటినన్నిటి నుండియు నన్ను తప్పించియున్నాడని ఇప్పుడు నాకు నిజముగా తెలియునని అనుకొనెను. ఈ

విధముగా పేతురు చెరసాలలోనుండి విడుదల చేయబడెను. [అపొ 12:6-11]

**IX.** **<u>నీతిబోధ</u> :- పలు విధములుగా బంధింపబడియున్న దేవుని జనుల కొరకు మనము ఆసక్తితో ప్రార్థన చేయవలెను.**

- - - - - -

Standard - 7 పాఠము - 18

## పరిశుద్ధ పౌలుయొక్క మొదటి సువార్త ప్రయాణము [భాగము - I]

[అపొ. 13:1-14; 42-50]

**I.** **<u>కంఠత వాక్యము</u>:**

**<u>రోమా. 8:18</u>** :- మనయెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటి కాలపు శ్రమలు ఎన్నదగినవి కావని

యెంచుచున్నాను

**II.** **<u>జతపరచుము</u>:.**

| | | | |
|---|---|---|---|
| 1. | నీగెర | - సుమెయోను | [అపొ 13:1] |
| 2. | బర్ యేసు | - గారడీవాడు | [అపొ 13:6] |
| 3. | బర్ యేసు | - అబద్ధ ప్రవక్త | [అపొ 13:6] |
| 4. | బర్ యేసు | - యూదుడు | [అపొ 13:6] |
| 5. | బర్ యేసు | - ఎలుమ | [అపొ 13:8] |
| 6. | బర్ యేసు | - నీతికి విరోధి | [అపొ 13:10] |
| 7. | సెర్గి పౌలు | - వివేకము గలవాడు | [అపొ 13:7] |
| 8. | ప్రభువైన యేసు | - అన్యజనులకు వెలుగు | [అపొ 13:47] |

**III.** **<u>ఖాళీలను పూర్తిచేయుము</u>:**

1. నేను _____________ను _________ను పిలిచిన పని కొరకు వారిని నాకు ప్రత్యేకపరచుడని పరిశుద్ధాత్మ వారితో చెప్పెను. [బర్నబా, పౌలు]
2. సలమీ పట్టణములో పౌలుకు బర్నబాకు_____________ ఉపచారము చేయువాడై యుండెను, [యోహాను]
3. పౌలు బర్నబా _________ అను ఊరులో _______________ అను గారడీ వానిని చూచిరి. [పాపు, బర్ యేసు]
4. ఎలుమ అనువాడు_______________ అను అధిపతిని విశ్వాసమునుండి తొలగింపవలెనని
యత్నము చేసెను .[సెర్గిపౌలు]
5. పౌలు బర్నబాయు _________ పట్టణమునకు వచ్చినప్పుడు ___________ వారిని విడిచిపెట్టి యెరుషలేమునకు తిరిగి వెళ్లెను [పెర్గె, యోహాను]
6. విశ్రాంతి దినమందు_____________________ పట్టణపు వారందరుము దేవుని వాక్యము వినుటకు కూడి వచ్చిరి. [అంతియొకయ]. .
7. యూదులు జనసమూహమును చూచి_________________ నిండుకొని దూషించుచు, పౌలు చెప్పినవాటికి __________=_చెప్పిరి. [మత్సరము, అడ్డము]
8. దేవుని వాక్యము వినిన వారు _________________నకు నిర్ణయింపబడిన వారందరు విశ్వసించిరి. [నిత్యజీవము]

IV <u>**ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**</u>

1. పౌలును బర్నబాను పిలిచిన పనికొరకు [సేవ కొరకు] ప్రత్యేక పరచుమని చెప్పినది ఎవరు

?

 పరిశుద్ధాత్మ [అపొ 13:2]
2. బర్ యేసు ఎవరు ?
 గారడీవాడు [అపొ 13:6]
3. సెర్గె పౌలు ఎవరు ?
 అధిపతి [అపొ 13:7]
4. దేవుని మాటలు విని సంతోషించి దేవుని వాక్యమును మహిమపరచినది ఎవరు ?
 అన్యజనులు [అపొ 13:10,11]

**V.** **<u>ఎవరు ? ఎవరితో చెప్పిరి</u>** ?

1. [a] "సమస్త కపటముతోను సమస్త దుర్మార్గముతోను నిండినవాడా, అపవాది కుమారుడా, సమస్త నీతికి విరోధి, నీవు ప్రభువుయొక్క తిన్నని మార్గములు చెడగొట్టుట మానవా?"
   [b] "ఇదిగో ప్రభువు చెయ్యి నీమీద ఎత్తియున్నాడు. నీవు కొంతకాలము గ్రుడ్డిగాడవై సూర్యుని చూడకుందువు" [అపొ 13:10,11]
   **ఎవరు** : పౌలు **ఎవరితో** : బర్ యేసు అను ఎలుమతో
2. [a] "దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే"
   [b] "ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము" [అపొ 13:46]
   **ఎవరు** పౌలు, బర్నబా **ఎవరితో** : యూదులతో

**VI.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>**:

1. పౌలు బర్నబా సలమీ పట్టణములో ఏమి చేసిరి ? వారికి ఉపచారము చేసినది ఎవరు ?
   పౌలు బర్నబా సలమీ పట్టణములో యూదుల సమాజ మందిరములలో దేవుని
వాక్యము ప్రచురించు చుండిరి. యోహాను వారికి ఉపచారము చేయుచుండెను. [అపొ 13:5]
2. పౌలును బర్నబాను దర్శించి దేవిని వాక్యమును వినగోరిన అధిపతి ఎవరు ? ఆ అధిపతిని విశ్వాసమునుండి తొలగింపవలెనని యత్నము చేసిన వాడు ఎవడు ?
   పాఫు పట్టణముయొక్క అధిపతియైన సెర్గి పౌలు, పౌలును బర్నబాను దర్శించి దేవిని వాక్యమును వినగోరెను. గారడీవాడైన బర్ యేసు [ఎలుమ] అధిపతిని విశ్వాసము నుండి తొలగింపవలెనని యత్నము చేసెను. [అపొ 13:6.7]
3. అంతియొకయ పట్టణములో తమ్మును వెంబడించిన వారికి పౌలు బర్నబా ఇచ్చిన హెచ్చరిక ఏమి ?
   అంతియొకయ పట్టణములో తమ్మును వెంబడించిన వారికి దేవుని కృపయందు నిలకడగా యుండవలెనని వారిని హెచ్చరించెను. [అపొ 13:43]
4. అంతియొకయ పట్టణమందు దేవుని వాక్యము వినిన జనసమూహములను చూచిన యూదులు ఏమి చేసిరి ?
   యూదులు జన సమూహములను చూచి మత్సరముతో నిండుకొని దూషించుచు పౌలు చెప్పిన వాటికి అడ్డము చెప్పిరి. [అపొ 13:45]

5. "ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము" అని పౌలు బర్నబా ఎవరియొద్ద చెప్పిరి ? ఎందుకు చెప్పిరి ?

పౌలు బర్నబా అంతియొకయలోనున్న యూదులతో దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే; అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్య జీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు గనుక ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము అని చెప్పిరి. [అపొ 13:46]

6. అంతియొకయలోని యూదులు ఎవరిని రేపి పౌలును బర్నబాను హింసించి తమ ప్రాంతములోనుండి వెళ్లగొట్టిరి ?

అంతియొకయలోని యూదులు భక్తి మర్యాదలగల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకు హింసకలుగజేసి, వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి. [అపొ13:42-50]

**VII. <u>క్లుప్తముగా జవాబులు వ్రాయుము</u>:**

1. అంతియొకయలోనున్న సంఘములో ప్రవక్తలుగాను బోధకులుగాను ఉన్నది ఎవరు ? వారు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ ఏమి చేసెను ?

అంతియొకయలో నున్న సంఘములో బర్నబా, నీగెరననబడిన సిమెయోను, కురేనీయుడైన లూకీయ చతుర్ధాధిపతియైన హేరోదుతో కూడ పెంచబడిన మనయేను, సౌలు అను ప్రవక్తలును బోధకులును ఉండిరి [అపొ 13:1]. వారు పర్భువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా, పరిశుద్ధాత్మ - నేను బర్నబాను పౌలును పిలిచిన పని కొరకు [సేవకొరకు] వారిని నాకు ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను. [అపొ 13:2]

2. పాపు పట్టణముయొక్క అధిపతియైమ సెర్గెపౌలును విశ్వాసమునుండి తొలగింపవలెనని యత్నము చేసిన గారడీ వాడైన బర్ యేసును పౌలు ఏ విధముగా గద్దించెను ?

పౌలు పరిశుద్ధాత్మతో నిండినవాడై వానిని తేరిచూచి, సమస్త కపటముతోను సమస్త దుర్మార్గముతోను నిండినవాడా, అపవాది కుమారుడా, సమస్త నీతికి విరోధి, నీవు ప్రభువు యొక్క తిన్నని మార్గములు చెడగొట్టుట మానవా ?  ఇదిగో ప్రభువు చెయ్యి నీమీద ఎత్తి యున్నాడు. నీవు కొంతకాలము గ్రుడ్డిగాడవై సూర్యుని చూడకుందువని చెప్పెను.వెంటనే మబ్బుయు చీకటియు అతని కమ్మెను. గనుక అతడు తిరుగుచు ఎవరైన చెయ్యి పట్టికొని నడిపింతురా అని వెదకుచుండెను. [అపొ 13:9-11]

3. అంతియొకయలో యూదులు మత్సరముతో పౌలును బర్నబాను దూషించినప్పుడు పౌలు బర్నబా ఏమి చేసిరి ? దానిని వినిన అన్యజనులు ఏమి చేసిరి ?

యూదులు మత్సరముతో నిండుకొని దూషించుచు, పౌలు చెప్పిన మాటకు అడ్డము చెప్పిరి. అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి - దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే;అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్య జీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు గనుక _ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము.

నీవు భూదిగంతములవరకు రక్షణార్థముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నానని ప్రభువు మాకాజ్ఞాపించిరనిరి. అన్యజనులు ఆమాట విని సంతోషించి దేవుని వాక్యమును మహిమపరచిరి. మరియు నిత్యజీవమునకు నిర్ణయింప బడిన వారందరు విశ్వసించిరి [అపొ 13:46-49]. ప్రభువు వాక్యము దేశమంతట వ్యాపించెను.

**VIII. <u>వివరించి వ్రాయుము</u>;**

1. పాపు పట్టణమందు పౌలు బర్నబాయు చేసిన సేవను వివరించుము. [లేక] పాపు పట్టణము యొక్క అధిపతియైన సెర్గెపౌలు ప్రభువుయొక్క ఉపదేశమును విశ్వసించుటకు హేతువుగాయున్న సంభవమును వివరించుము.

పౌలు బర్నబాయు పాపు పట్టణమునకు వచ్చినప్పుడు గారడీవాడును అబద్ధ ప్రవక్తయునైన బర్ యేసు అను ఒక యూదుని చూచిరి. ఇతడు వివేకముగలవాడైన సెర్గెపౌలు అను అధిపతియొద్ద యుండెను. అతడు బర్నబాను పౌలును పిలిపించి దేవుని వాక్యము వినగోరెను. అయితే గారడీవాడైన ఎలుమ సెర్గెపౌలును విశ్వాసమునుండి తొల గింపవలెనని యత్నము చేసి వారిని ఎదిరించెను. అప్పుడు .పౌలు పరిశుద్ధాత్మతో నిండిన వాడై వానిని తేరిచూచి, సమస్త కపటముతోను సమస్త దుర్మార్గముతోను నిండినవాడా, అపవాది కుమారుడా, సమస్త నీతికి విరోధి, నీవు ప్రభువుయొక్క తిన్నని మార్గములు చెడగొట్టుట మానవా ?  ఇదిగో ప్రభువు చెయ్యి నీమీద ఎత్తియున్నాడు. నీవు కొంతకాలము గ్రుడ్డివాడవై సూర్యుని చూడకుందువని చెప్పెను. వెంటనే మబ్బుయు చీకటియు అతని కమ్మెను. గనుక అతడు తిరుగుచు ఎవరైన చెయ్యి పట్టికొని నడిపింతురా అని వెదకు

చుండెను. అంతట ఆ అధిపతి జరిగిన దానిని చూచి ప్రభువు బోధకు ఆశ్చర్యపడి విశ్వసించెను. [అపొ 13:6-12]

2. పిసిదియలోనున్న అంతియొకయలో పౌలు బర్నబా చేసిన సేవను వివరించి వ్రాయుము.

అంతియొకయలో సమాజమందిరములోనుండి వెళ్లుచుండగా ఈ మాటలను [ప్రభువు మాటలు] మరుసటి విశ్రాంతి దినమున తమతో చెప్పుమని జనులు వేడుకొనిరి. సమాజమందిరములోనివారు లేచిన తరువాత అనేకులు యూదులును భక్తిపరులైన యూద మత ప్రవిష్టులును పౌలును బర్నబాను వెంబడించిరి. వీరు వారితో మాటలాడుచు దేవుని కృపయందు నిలకడగానుండవలెనని వారిని హెచ్చరించిరి.

యూదులు మత్సరముతో నిండుకొని దూషించుచు, పౌలు చెప్పిన మాటకు అడ్డము చెప్పిరి. అప్పుడు పౌలును బర్నబాయు ధైర్యముగా ఇట్లనిరి - దేవుని వాక్యము మొదట మీకు చెప్పుట ఆవశ్యకమే;అయినను మీరు దానిని త్రోసివేసి, మిమ్మును మీరే నిత్య జీవమునకు అపాత్రులుగా ఎంచుకొనుచున్నారు గనుక _ఇదిగో మేము అన్యజనుల యొద్దకు వెళ్లుచున్నాము.

నీవు భూదిగంతములవరకు రక్షణార్ధముగా ఉండునట్లు నిన్ను అన్యజనులకు వెలుగుగా ఉంచియున్నానని ప్రభువు మాకాజ్ఞాపించిరనిరి. అన్యజనులు ఆమాట విని సంతోషించి దేవుని వాక్యమును మహిమపరచిరి. మరియు నిత్యజీవమునకు నిర్ణయింప బడిన వారందరు విశ్వసించిరి [అపొ 13:46-49]. ప్రభువు వాక్యము దేశమంతట వ్యాపించెను.

యూదులు భక్తి మర్యాదలగల స్త్రీలను ఆ పట్టణపు ప్రముఖులను రేపి పౌలునకు బర్నబాకు హింసకలుగజేసి, వారిని తమ ప్రాంతములనుండి వెళ్లగొట్టిరి. [అపొ13:42-50]

- - - - - -

Standard - 7 పాఠము - 19

## పరి. పౌలుయొక్క మొదటి సువార్త ప్రయాణము [భాగము - II]

[అపొ. 13 : 51, 52 ; అధ్యా. 14 ]

**I.** **కంఠత వాక్యము**:

**II కొరింథీ 4 : 16,17** :- కావున మేము అధైర్యపడము. మా బాహ్య పురుషుడు కృషించుచున్నను, అంతర్యపురుషుడు దిన దినము నూతన పరచబడుచున్నాడు. మేము దృశ్యమైన వాటిని చూడక అదృశ్యమైన వాటినే నిదానించి చూచుచున్నాము గనుక

II. **జతపరచుము:**

| | | | |
|---|---|---|---|
| 1. | లుస్త్ర | - కుంటివాడు | [అపొ 14:8] |
| 2. | బర్నబా | - ద్వపతి | [అపొ 14:12] |
| 3. | పౌలు | - హెర్మే | [అపొ 14:12] |

III. **ఖాళీలను పూర్తిచేయుము:**

1. ఈకొనియలో పౌలు బర్నబా ప్రసంగించినప్పుడు అనేకులు __________ , ________ దేశస్థులును విశ్వసించిరి, [యూదులు, గ్రీసు]
2. ప్రభువు పౌలు బర్నబా చేత సూచక క్రియలను అద్భుతములను చేయించి, తన__________ వాక్యమునకు __________ మిప్పించుచుండెను. [కృపా, సాక్ష్య]
3. పౌలు బర్నబా లుకయలోని పట్టణములగు __________కును __________ కును చుట్టుపట్లనున్న ప్రదేశమునకు పోయి అక్కడ సువార్త ప్రకటించుచుండెను. [లుస్త్ర, దెర్బె]
4. పౌలు కుంటివానిని స్వస్థపరచినది జనసమూహము చూచి ______________ మనుష్య రూపము దాల్చిదిగి వచ్చియున్నారని కేకలు వేసిరి. [దేవతలు]
5. పౌలు బర్నబాయు మనము అనేక _______________ అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెనని శిష్యులకు చెప్పిరి. [శ్రమలను]

IV. **ఒక్క మాటతో జవాబు వ్రాయుము:**

1. ఏ పట్టణమందు పుట్టినది మొదలుకొని కుంటివానిగా ఉన్నవానిని పౌలు స్వస్థపరచెను ?
   లుస్త్ర [అపొ 14:8]
2. లుస్త్రలో స్వస్థత పొందుటకుగల విశ్వాసము ఎవరికి ఉండెనని పౌలు గ్రహించెను ?
   కుంటివానికి [అపొ 14:10]
3. పౌలు కుంటివానిని స్వస్థపరచినది జనసమూహము చూచి, దేవతలి మనుష్య రూపము దాల్చి మన యొద్దకు దిగివచ్చియున్నారని ఏ భాషలో కేకలు వేసిరి ?
   లుకయోనియ భాషలో [అపొ 14:12]

4. యూదులయొక్క గిడి పూజారి యెద్లను పూలదండలను తీసుకొనివచ్చి జనసమూహముతో కలిసి ఎవరికి బలి అర్పింపవలెనని యుండిరి ?

పౌలు, బర్నబా [అపొ 14:13]

5. లుస్త్ర, ఈకొనియ, అంతియొకియలోయున్న శిష్యుల మనస్సులను పౌలు దృఢపరచి ఎందులో నిలకడగా యుండవలెననివారిని హెచ్చరించెను ?

విశ్వాసమందు [అపొ14:22]

## V. ఎవరు ? ఎవరితో చెప్పిరి ?

1. "నీవు నీ పాదములు మోపి సరిగా నిలువుము" [అపొ 14:10]

**ఎవరు** : పౌలు **ఎవరితో** : పుట్టినది మొదలుకి కుంటివానిగాయున్న వానితో.

2. "దేవతలు మనుష్య రూపము దాల్చి మనయొద్దకు దిగి వచ్చియున్నారు" [అపొ 14:12]

**ఎవరు** : లుస్త్రలోని జనులు **ఎవరితో** : తమలో

3. "అయ్యలారా మీరెందుకీలాగు చేయుచున్నారు ? మేము కూడ మీ స్వభావము వంటి స్వభావముగల నరులమే" [అపొ 14:15]

**ఎవరు** : పౌలు బర్నబా **ఎవరితో** : యూదుల గుడి పూజారి మరియు జనులతో

## VI. ఒకటి రెండు వాక్యములతో జవాబు వ్రాయుము:

1. అంతియొకయలో యూదులు పౌలును బర్నబాను వెళ్లగొట్టినప్పుడు వారు ఏ పట్టణమునకు వెళ్లిరి ?

వారిని చూచిన శిష్యులు ఏమి చేసిరి ?

యూదులచేత వెళ్లగొట్టబడిన పౌలు బర్నబా ఈకొనియ పట్టణమునకు వెళ్లిరి. వారిని చూచిన శిష్యులు ఆనంద భరితులై పరిశుద్ధాత్మతో నిండినవారైరి. [అపొ 13: 51:52]

2. ఈకొనియ ఫట్టణములోని సమాజమదిరములో పౌలు బర్నబాయు ఎవరు విశ్వసించునట్లుగా భోదించిరి ?

యూదులు గ్రీసు దేశస్థులనేకులు విశ్వసించునట్లుగా పౌలు బర్నబా బోదించిరి. [అపొ 14:1]

3. ఈకొనియలో పౌలు బర్నబాయు ప్రసంగించిన మాటలను విశ్వసించని [అవిధేయులైన] యూదులు ఏమి చేసిరి ?

..ఈకొనియలో పౌలు బర్నబాయు ప్రసంగించిన మాటలను విశ్వసించని [అవిధేయులైన] యూదులు అన్యజనులను పురికొలిపి వారి మనస్సులను సహోదరు మీద పగ పుట్టించిరి. [అపొ 14:2]

4. పౌలు బర్నబా ఏ పట్టణమందు బహు కాలము గడిపిరి ? అచ్చట ప్రభువు వారికి ఏమి అనుగ్రహించెను ?

   పౌలు బర్నబా ఈకొనియ పట్టణమందు బహు కాలము గడిపిరి. అచ్చట ప్రభువు వారిచేత సూచక క్రియలను అద్భుతములను చేయించి, తన కృపావాక్యమునకు సాక్ష్యమిప్పించుచుండెను. [అపొ 14:3]

5. లుకయోనియలోని ఏ రెండు పట్టణములకు పౌలు బర్నబాయు పారిపోయిరి ? ఎందుకు పారిపోయిరి ?

   పౌలు బర్నబాయు లుకయొనియలోని లుస్త్రకును దెర్బేకును పారిపోయిరి. పౌలును బర్నబాను అవమానపరచి రాళ్లు రువ్వి చంపవలెనని అన్యజనులను యూదులను అధికారులు కలిసియున్నారను సంగతి తెలిసికొని వారు పారిపోయిరి. [అపొ 14:5,6]

6. లుస్త్రలో పుట్టినది మొదలుకొని కుంటివాడైయున్న వానినియందు దేనిని చూచి పౌలు వానిని స్వస్థపరచెను ?

   లుస్త్రలో కుంటివానిని పౌలు తేరిచూచి స్వస్థతపొందుటకు అతనికి విశ్వాసముండెనని గ్రహించి స్వస్థపరచెను. [అపొ 14:10]

7. లుస్త్రలో జనసమూహము పౌలుకు పెట్టిన పేరేమి ? ఎందుకు పెట్టిరి ?

   పౌలు ముఖ్య ప్రసంగియైనందున అతనికి హెర్మే అని పేరుపెట్టిరి. [అపొ 14:12]

8. లుస్త్రలో బలి అర్పించుటకై వచ్చిన ద్యుపతియొక్క పూజారి మరియు జనులను ఎవరివైపు తిరుగవలెనని పౌలు బర్నబా ప్రసంగించిరి ?

   మీరు వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి, ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోయుండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని పూజారికి జనులకు ప్రసంగించిరి. [అపొ 14:15]

9. అంతియొకయనుండియు ఈకొనియనుండియు లుస్త్రకు వచ్చిన యూదులు ఏమి చేసిరి ?

అంతియొకయనుండియు ఈకొనియయనుండియు యూదులు వచ్చి, జనసమూహములను తమ పక్షముగా చేసుకొని, పౌలుమీద రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టము వెలుపలికి అతనిని ఈడ్చిరి. [అపొ 14:19]

10. లుస్త్రలో రాళ్లు రువ్వి అతడు చనిపోయెనని అనుకొని పట్టము వెలుపలికి ఈడ్చుకొనిపోయిన పౌలుకు ఏమి సంభవించెను?

    చనిపోయెనని అనుకొని పట్టము వెలుపలికి ఈడ్చుకొనిపోయిన పౌలు చుట్టు శిష్యులు నిలిచియుండగా పౌలు లేచి పట్టణములో ప్రవేశించి, మరునాడు బర్నబాతో కూడ దెర్బేకు బయలుదేరిపోయెను. [అపొ 14:20]

11. దేవుని కృపకు అప్పగింపబడినవారై అంతియొకయకు తిరిగివచ్చిన పౌలు బర్నబా ఎందుకు సంఘమును సమకూర్చిరి ?

    పౌలు బర్నబాయు అంతియొకయలో సంఘమును సమకూర్చి, దేవుడు తమకు తోడైయుండి చేసిన కార్యములన్నియు అన్యజనులు విశ్వసించుటకు ఆయన ద్వారము తెరచిన సంగతియు వివరించిరి. [అపొ 14:27]

**VII. క్లుప్తముగా జవాబులు వ్రాయుము:**

1. పౌలు లుస్త్రలో కుంటివానిని ఏ విధముగా స్వస్థపరచెను ?

    లుస్త్రలో బలహీన పాదములుగల యొకడుండెను. అతడు పుట్టినది మొదలుకొని కుంటివాడై ఎన్నడును నడువలేక కూర్చుండియుండువాడు. అతడు పౌలు మాటలాడుట వినెను. పౌలు అతనివైపు తేరిచూచి, స్వస్థత పొందుటకు అతనికి విశ్వాసముండుట గ్రహించి, నీ పాదములు మోపి సరిగా నిలువుమని .బిగ్గరగా చెప్పినప్పుడు అతడు గంతులు వేసి నడువ సాగెను. ఈ విధముగా పౌలు కుంటివానిని స్వస్థపరచెను. [అపొ 14:7-11].

2. లుస్త్రలో కుంటివానిని పౌలు స్వస్థపరచినది చూచిన జనులును ద్యుపతియొక్క పూజారియు ఏమి చేసిరి ?

    కుంటివానిని పౌలు స్వస్థపరచినది చూచిన జనులును దేవతలు మనుష్య రూపము దాల్చి మనయొద్దకు దిగి వచ్చియున్నారని లుకయొనియ భాషలో కేకలు వేసి, బర్నబాకు **ద్యుపతి** అనియు పౌలుకు **హెర్మే** అనియు పేరుపెట్టిరి. పట్టణమునకు ఎదురుగా యున్న ద్యుపతియొక్క పూజారి యెద్లను పూలదండములను ద్వారము యొద్దకు తీసుకొనివచ్చి సమూహముతో కలిసి బలి అర్పింపవలెనని యుండెను. [అపొ 14:11-13]

3. "జీవముగల దేవుడు తన్ను గూర్చిన సాక్ష్యము" ఏ విధముగా గ్రహింపజేయునని పౌలు బర్నబాయు లుస్త్రలో జనులకు చెప్పిరి ?

ఆయన ఆకాశమునుండి మీకు వర్షము, ఫలవంతములైన ఋతువులను దయచేయుచు, ఆహారమునను గ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయములను నింపుచు, మేలుచేయుటచేత ప్రభువు తన్ను గూర్చి సాక్ష్యము గ్రహింప జేయునని పౌలు బర్నబాయు లుస్త్ర జనులకు చెప్పిరి. [అపొ 14:17]

4. పౌలు బర్నబాయు లుస్త్ర, ఈకొనియ, అంతియొకయలోనున్న శిష్యులకు ఏమని హెచ్చరించిరి ? సంఘములో ఏమి చేసిరి ?

పౌలు బర్నబాయు లుస్త్ర, ఈకొనియ, అంతియొకయలోనున్న శిష్యుల మనస్సులను దృఢపరచి, విశ్వాసమందు నిలకడగా ఉండవలెననియు, అనేక శ్రమలను అనుభవించి మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు హెచ్చరించిరి. ప్రతి సంఘములో వారికి పెద్దలను ఏర్పరచి ఉపవాసముండి, ప్రార్ధన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించెను. [అపొ 14:21-23]

**VIII. <u>వివరించి వ్రాయుము</u>:**

1. తమ్ములను దేవతలనుకొని బలి అర్పించుటకై యుండిన ద్యుపతియొక్క పూజారిని జనులును, అపొస్తలులైన పౌలు బర్నబాయు ఏ విధముగా బలి అర్పింపకుండ ఆపుటకు ప్రయాసపడిరి ?

అపొస్తలులైన పౌలు బర్నబాయు తమ వస్త్రములను చింపుకొని సమూహములోనికి చొరబడి, అయ్యలారా. మీరెందుకీలాగు చేయుచున్నారు ? మేము కూడ మీ స్వభావము వంటి స్వభావముగల నరులమే. మీదు వ్యర్ధమైన వాటిని విడిచిపెట్టి, ఆకాశమును, భూముని, సముద్రమును వాటిలోయుండు సమస్తమున సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని పూజారికి జనులకు ప్రసంగించిరి.

ఆయన గతకాలములలో సమస్త జనులను తమ తమ మార్గములయందు నడువనిచ్చెను. అయినను ఆయన ఆకాశమునుండి మీకు వర్షము, ఫలవంతములైన ఋతువులను దయచేయుచు, ఆహారమునునుగ్రహించుచు, ఉల్లాసముతో మీ హృదయ ములను నింపుచు, మేలుచేయుటచేత ప్రభువు తన్ను గూర్చి సాక్ష్యము లేకుండ చేయ లేదని బిగ్గరగా చెప్పెను. [అపొ 14:14-18].

**IX.** **<u>నీతిబబోధ</u>** :- **మనము ప్రభువు నిమిత్తము హింసింపబడినప్పుడు, మన ప్రాణమును ప్రియమైనదిగా ఎంచక, దానిని సంతోషముతో స్వీకరించవలెను.**

\- - - - - -

Standard - 7 పాఠము - 20

# అకుల మరియు ప్రిస్కిల్ల

[అపొ 18:1-3; 18,19, 24-26; రోమా 16:3,4; I కొరింథీ 16:19]

**I.** **<u>కంఠత వాక్యము</u>**:

**<u>I దెస్సలోనీకయులు 2:8</u> :-** మీరు మాకు బహు ప్రియులైయుంటిరి గనుక మీయందు విశేషాపేక్ష గలవారమై దేవుని సువార్తను మాత్రము గాక మా ప్రాణములను కూడ మీకిచ్చుటకు సిద్ధపడి యుంటిమి.

**<u>రోమీయులకు 15:4</u> :-** ఏలయనగా ఓర్పువలనను, లేఖనములవలని ఆదరణవలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి.

**<u>కీర్తనలు 119 : 105</u> :-** నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది.

**II.** **<u>జతపరచుము</u>:**

| | | | |
|---|---|---|---|
| 1. | అకుల | - పొంతు వంశీయుడు | [అపొ 18:1] |
| 2. | అకుల | - యూదుడు | [అపొ 18:1] |
| 3. | అకుల | - డేరాలు కుట్టువాడు | [అపొ 18:3] |
| 4. | ప్రిస్కిల్ల | - అకుల భార్య | [అపొ 18:1] |
| 5. | అపొల్లో | - అలెక్సంద్రియవాడు | [అపొ 18:24] |
| 6. | అపొల్లో | - లేఖనములయందు ప్రవీనుడు | [అపొ 18:24] |
| 7. | అపొల్లో | - విద్వాంసుడు | [అపొ 18:24] |
| 8. | అపొల్లో | - యూదుడు | [అపొ 18:24] |
| 9. | అపొల్లో | - ఆత్మయందు తీవ్రతగలవాడు | [అపొ 18:25] |
| 10. | ఎపైనెటు | - పౌలుకు ప్రియమైనవాడు | [అపొ 16:5] |

**III.** **<u>ఖాళీలను పూర్తుచేయుము</u>**:

1. యూదులందరు రోమా విడచి పోవలెనని ______________ చక్రవర్తి ఆజ్ఞాపించెను. [క్లౌదియ]

2. అకుల ప్రిస్కిల్ల ఇటలీనుండి _______________ పట్టణమునకు వచ్చిరి. [కొరింథు]

3. అకుల ప్రిస్కిల్ల ______________ కుట్టువారైయుండిరి [డేరాలు]

4. _____________ ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది, యోహాను బాప్తీస్మము మాత్రమే తెలిసికొనిన వాడైయుండెను. [అపొల్లో]

5. అకుల ప్రిస్కిల్ల క్రీస్తుయేసునందు నా ________________________ పిలిచెను. [జత పనివారని]

6. ________ , ________ , నా ప్రాణము కొరకు తమ ప్రాణములైన ఇచ్చుటకు తెగించిరి. [అకుల, ప్రిస్కిల్ల]

7. అపొల్లో _______________________ పట్టణస్థుడు. [అలెక్సంద్రియ]

**IV.** **<u>ఒక్క మాటతో జవాబువ్రాయుము</u>:**

1. అకుల ప్రిస్కిల్ల పౌలుతో కూడ ఏ పట్టణమునకు వెళ్లిరి ?

   ఎఫేసు [అపొ 18:19]

2. ఎఫేసు పట్టణమందు ఆత్మయందు తీవ్రతగలవాడును యేసును గూర్చి వివరముగా బోధించినవాడు ఎవడు ?

   అపొల్లో [అపొ 18:25]

3, అపొల్లోకు దేవుని మార్గము పూర్తిగా విశదపరచినది ఎవరు ?

   అకుల ప్రిస్కిల్ల [అపొ 18:20]

4. ఆసియాలో క్రీస్తుకు ప్రధమ ఫలమైయున్నదెవరు ?

   ఎఫెనెటు [రోమా 16:5]

5. పరిశుద్ధుల సమావేశమగుటకు తమ ఇంటిని ఇచ్చిన దెవరు ?

   అకుల ప్రిస్కిల్ల [I కొరిధీ 16:19; రోమా 16:4]

**V.** **<u>ఒకటి రెండు వాక్యములతో జవాబులు వ్రాయుము</u>:**

1. అకుల ప్రిస్కిల్ల ఇటలీనుండి ఎందుకు కొరింధు పట్టణమునకు వచ్చిరి ?

   యూదులందరు రోమా విడిచి పోవలెనని క్లౌదియ చక్రవర్తి ఆజ్ఞాపించినందున అకుల ప్రిస్కిల్ల ఇటలీనుండి ఎందుకు కొరింధు పట్టణమునకు వచ్చిరి [అపొ 18:2]

2. అకుల ప్రిస్కిల్లతో కలసి పౌలు పనిచేయుటకు కారణమేమి ?

అకుల ప్రిస్కిల్ల వృత్తి డేరాలు కుట్టువారు. పౌలు అదే వృత్తిగలవాడు గనుక వారితో కాపురముండి, వారితో కలసి పనిచేయుచుండెను. [అపొ18:3]

3. అకుల ప్రిస్కిల్ల, అపొల్లోను ఎందుకు తమతో చేర్చుకొనిరి ?

అపొల్లో సమాజమందిరములో ధైర్యముగా మాటలాడుట విని అకుల ప్రిస్కిల్ల అతనిని తమతో చేర్చుకొనిరి. [అపొ 18:26]

4. అకుల ప్రిస్కిల్ల లేఖనములయందును, అపొస్తలులయొక్క ఉపదేశములయందును ప్రవీణులైయుండిరని ఏ విధముగా చెప్పవచ్చును ?

అపొల్లో సమాజమందిరములో ధైర్యముగా మాటలాడుట విని అకుల ప్రిస్కిల్ల అతనిని తమతో చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశద పరచిరి. దీనిని బట్టి వారు లేఖనములయందును, అపొస్తలులయొక్క ఉపదేశములయందును ప్రవీణులైయుండిరి యనుటను చూపుచున్నది. [అపొ 18:25,26]

5. పౌలు రోమీయులకు వ్రాసిన పత్రికలో అకుల ప్రిస్కిల్లను గురించి ఏ విధముగా చెప్పుచున్నాడు ?

పౌలు వారిని క్రీస్తుయేసునందు తన జతపనివారని పిలుచుచున్నాడు. వారు నా ప్రాణము కొరకు తమ ప్రాణములు ఇచ్చుటకైనను తెగించిరని చెప్పుచున్నాడు.[రోమా 16:4]

6. అకుల ప్రిస్కిల్లకు కృతజ్ఞులుగా యుండిన వారు ఎవరు ?

పౌలును అన్యజనులలోని సంఘములవారందరును వారికి కృతజ్ఞులైయుండిరి [రోమా 16:4]

7. అకుల ప్రిస్కిల్ల అపొస్తలుల సేవకు ఏ విధముగా సహాయముగా యుండిరి ?

అకుల ప్రిస్కిల్ల పరిశుద్ధులు సమావేశమగుటకొరకు తమ ఇంటిని ఉపయోగించు కొనుటకు యిచ్చి సేవకు సహాయము చేసిరి. [I కొరింధీ 16:19; రోమా 16:4]

**VI. క్లుప్తముగా వ్రాయుము:**

1. 'అపొల్లోను" గురించి వ్రాయుము.

అపొల్లో అలెక్సెంద్రియ పట్టణములో పుట్టిన ఒక యూదుడు. అతడు విద్వాంసుడును లేఖమునములయందు ప్రవీణుడై యొండెను. అతడు ప్రభువు మార్గము విషయమై ఉపదేశము పొంది తన ఆత్మయందు తీవ్రపడి, యోహాను బాప్తీస్మమే తెలుసుకొనిన వాడైనను, యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచు, సమాజమందిరములో ధైర్యముగా మాటలాడువాడైయుండెను.[అపొ 24-26]

**VII.** **విపరించి వ్రాయుము**:

1. అకుల ప్రిస్కిల్ల దేవుని ప్రేమతోను, ఆశక్తితోను జీవించిరని ఎందుకు చెప్పబడెను ? [లేక] అకుల ప్రిస్కిల్ల ప్రభువు సేవకొరకు పడిన ప్రయాసములు వ్రాయుము.

[i] ప్రభువు సేవకుడైన పౌలును తమతో చేర్చుకొనిరి [అపొ 18:3]

[ii] వారు పౌలుతో కూడ సేవ నిమిత్తము ఎఫేసునకు వెళ్లిరి. [అపొ 18:18]

[iii] ఆత్మయందు తీవ్రతగలవాడై, యేసును గూర్చిన సంగతులు వివరముగా చెప్పి బోధించుచున్న అపొల్లోను చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి. [అపొ 18:26]

iv] క్రిస్తుయేసునందు తన జతపనివారుగా ఉండిరి [రోమా 16:4]

[v] పౌలు ప్రాణముకొరకు తమ ప్రాణములను ఇచ్చుటకైనను తెగించిరి [రోమా 16:4]

[vi] పరిశుద్ధులు సమావేశమగుటకొరకు తమ ఇంటిని ఉపయోగించుటకు ఇచ్చిరి. [రోమా 16:4]

**VIII.** **నీతిబోధ :- మనముకూడ దేవుని ప్రేమించి దైవప్రేమతోను, ఆశక్తితోను ఆయన సేవాభివృద్ధి కొరకు ప్రయాసపడవలెను. మనము అపోస్తలుల ఉపదేశములలో ప్రవీణులమైయుండి యితరులకును వాటిని బోధించవలెను.**

- - - - -